



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు






సంపుటి : 11 సంచిక :26 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ ఆదివారం 29 సెప్టెంబర్ 2024 వెల : 5/-రూ॥


VOLUME : 11 ISSUE :26 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA SUN 29 SEPTEMBER 2024 PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada,Visakhapatnam, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


# స్వర్ణాంధ్రప్రదేశ్@2047 కోసం సూచనలు ఆహ్వానిస్తున్నాం

- ఉజ్వల భవిష్యత్తు కోసం అందరూ కలిసి రావాలన్న చంద్రబాబు
- ప్రతి అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకుంటామని వెల్లడి
- తలసరి ఆదాయం రూ.36 లక్షలకు పెంచడమే ధ్యేయమని స్పష్టీకరణ

పెన్ పవర్ డెస్క్: స్వర్ణాంధ్రప్రదేశ్ సాకారం చేసుకోవడంలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ కు ఉజ్వల భవిష్యత్తు కల్పించే దిశగా మీ వద్ద ఏమైనా ఆలోచనలు ఉన్నాయా... ఉంటే స్వర్ణాంధ్రప్రదేశ్ఏ2047 కోసం మీ సూచనలు మాకు పంపించండి అని కోరారు.
సూచనలను ప్రజలు swarnandhra.ap.gov.in/Suggestions వెబ్ పోర్టలకు పంపించాలని చంద్రబాబు తన ట్వీట్ లో పేర్కొన్నారు. ప్రజలు అందించే సహకారానికి అభినందనగా ఈ-సర్టిఫికెట్ ఇస్తామని తెలిపారు. స్వర్ణాంధ్రప్రదేశ్ఏ2047 దిశగా ప్రయాణం ప్రారంభించామని, 2047 నాటికి మెరుగైన వృద్ధిరేటు సాధనే లక్ష్యమని వెల్లడించారు. ప్రతి అభిప్రాయానికి విలువనిస్తామని, ప్రజల నుంచి వచ్చే ప్రతి సూచనను పరిగణనలోకి తీసుకుంటామని, తద్వారా సమష్టిగా స్వర్ణాంధ్రను నిర్మిస్తామని వివరించారు. 2047 నాటికి



భారత్ జీఎస్డీపీ 2.4 ట్రిలియన్ డాలర్లకు చేరుకునేలా రాష్ట్రం నుంచి తోడ్పాటు అందించడం, తలసరి ఆదాయం రూ.36 లక్షలకు పెంచడమే తమ ధ్యేయం అని చంద్రబాబు పేర్కొన్నారు.

## పవన్ కల్యాణ్ ను డిక్లరేషన్ అడుగుతారా.. టీటీడీకి వైసీపీ నేత ప్రశ్న



- తన కుటుంబం బాప్టిజం తీసుకుందని పవన్ గతంలో చెప్పారన్న నారాయణ స్వామి
- ఐదేళ్లు సీఎం హెూదాలో శ్రీవారికి జగన్ పట్టువస్త్రాలు సమర్పించారన్న వైసీపీ నేత
- అప్పుడు ఎలాంటి డిక్లరేషన్ అడగలేదని గుర్తుచేసిన మాజీ డిప్యూటీ సీఎం
- ఇప్పుడే ఎందుకు అడుగుతున్నారని నిలదీసిన వైసీపీ నేత

పెన్ పవర్ డెస్క్: శ్రీవారి ప్రసాదం లడ్డూ అపవిత్రమైందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన విషయం తెలిసిందే. దీక్ష ముగింపునకు ఆయన తిరుమల వెళ్లి శ్రీవారిని దర్శించుకోనున్నారు. ఈ క్రమంలోనే ఏపీ మాజీ డిప్యూటీ సీఎం, వైసీపీ నేత నారాయణస్వామి సంచలన ఆరోపణలు చేశారు. పవన్ కల్యాణ్ ను కూడా డిక్లరేషన్ అడగాలని డిమాండ్ చేశారు. రష్యన్ ను పెళ్లి చేసుకున్నానని, తన కుటుంబం బాప్టిజం తీసుకుందని గతంలో పవన్ కల్యాణ్ స్వయంగా చెప్పారని గుర్తుచేశారు. ఈ క్రమంలో ఆయనను కూడా డిక్లరేషన్ అడుగుతారా అని టీటీడీని ప్రశ్నించారు. ఈ విషయంలో టీడీపీ, బీజేపీ పార్టీల నేతలు పవన్ ను ప్రశ్నిస్తారా అని నిలదీశారు.


వివరాలు 2లో..



## నేపాల్ దేశంలో వరదలు.. కొట్టుకుపోయాయి వేలాది ఇళ్లు.. 50 మంది మృతి

పెన్ పవర్ డెస్క్:నేపాల్ దేశం అల్లకల్లోలంగా మారింది. 48 గంటల ఆగకుండా పడిన కుండపో వత వర్షంతో ఆ దేశాన్ని వరదలు ముంచెత్తాయి. ఎంతలా అంటే.. వేల సంఖ్యలో ఇల్లు కొట్టుకుపోయాయి. పర్వతాలు, లోయల మధ్యలో ఉండే నేపాల్ దేశంలోని చాలా ప్రాంతాలు ఇప్పుడు బురదలో కూరుకుపోయాయి. 50 మంది చనిపోయినట్లు అధికారికంగా

వివరాలు 2లో..



## ముగిసిన జానీ మాస్టర్ పోలీస్ కస్టడీ

అత్యాచార ఆరోపణలు, పోక్సో కేసులో జానీ మాస్టర్ అరెస్ట్

కోర్టు అనుమతితో నాలుగు రోజుల పాటు విచారించిన పోలీసులు

అక్టోబర్ 3 వరకు జానీ మాస్టర్కు రిమాండ్ విధించిన కోర్టు

పెన్ పవర్ డెస్క్: లైంగిక వేధింపుల ఆరోపణలతో అరెస్టైన ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ పోలీస్ కస్టడీ శనివారం

వివరాలు 2లో..

## హెజ్బొల్లా చీఫ్ హసన్ నస్రల్లాను చంపేశాం.. ఇజ్రాయెల్ ప్రకటన

- మధ్య ప్రాచ్యంలో ఉగ్రవాద సంస్థలపై ఇజ్రాయెల్ పంజా
- కీలక నేతలను మట్టుబెడుతున్న ఇజ్రాయెల్ దళాలు
- నస్రల్లా బీరూట్ శివార్లలో ఉన్నాడని కచ్చితమైన సమాచారం అందించిన నిఘా వర్గాలు
- దూసుకెళ్లిన ఇజ్రాయెల్ వాయుసేన జెట్ ఫైటర్లు

వివరాలు 2లో..



## జమ్ము కశ్మీర్ ప్రజలు బీజేపీ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు

- అక్టోబర్ 1న తుది విడత పోలింగ్
- బీజేపీ మొదటిసారి పూర్తి మెజార్టీతో అధికారంలోకి రానుందని ధీమా
- ప్రతిపక్షాల కుటుంబ పాలనతో ప్రజలు విసిగిపోయారని విమర్శ

పెన్ పవర్ డెస్క్:జమ్ము కశ్మీర్ ప్రజలు బీజేపీ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఇక్కడ అక్టోబర్ 1న తుది విడత పోలింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలో జమ్ములో జరిగిన ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ... మొదటి రెండు విడతల

వివరాలు 2లో..



## వెంకటరెడ్డి వెనుక వేల కోట్లు కొల్లగొట్టిన ఆ ఘనుడు ఎవరో అందరికీ తెలుసు

- గనుల శాఖ మాజీ ఎండీ వెంకటరెడ్డిని అరెస్ట్ చేసిన ఏసీబీ
- వెంకటరెడ్డి వంటి తీగలే కాకుండా పెద్ద డొంకలు కదలాలన్న షర్మిల
- అడ్డగోలుగా సహజ సంపదను దోచుకుతిన్నారంటూ ధ్వజం



పెన్ పవర్ డెస్క్:గత ప్రభుత్వ హయాంలో అక్రమాలకు పాల్పడి నట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న గనులశాఖ (ఏపీఎండీసీ) మాజీ ఎండీ వెంకటరెడ్డిని ఏసీబీ అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. దీనిపై రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్పందించారు. వైసీపీ

వివరాలు 2లో..

## జగన్ నిజమైన భక్తుడు... ఆయన ఎప్పుడైనా తిరుమల వెళ్లగలడు



- మొన్న తిరుమల పర్యటన రద్దు చేసుకున్న జగన్
- ప్రభుత్వం నోటీసులు ఇచ్చిందని వ్యాఖ్యలు
- జగన్ కు దమ్ముంటే నోటీసులు చూపించాలన్న సీఎం చంద్రబాబు
- జగన్ దమ్ము, ధైర్యం ఏంటో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసన్న రోజా

పెన్ పవర్ డెస్క్:మొన్న తిరుమల పర్యటన రద్దు చేసుకున్న జగన్... తనకు ప్రభుత్వం నోటీసులు ఇచ్చిందని చెప్పారు. అందుకు సీఎం చంద్రబాబు స్పందిస్తూ... దమ్ముంటే ఆ నోటీసులు చూపించాలని జగన్ కు సవాల్ విసిరారు. దీనిపై వైసీపీ మహిళా నేత, మాజీ మంత్రి రోజా స్పందించారు. జగన్ నిజమైన భక్తుడు... ఆయన మళ్లీ ఎప్పుడైనా వెళ్లి వెంకటేశ్వరస్వామిని దర్శించుకోగలరని స్పష్టం చేశారు. జగన్ దమ్ము, ధైర్యం ఏంటో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని అన్నారు. తప్పు చేసి దబాయిస్తే అది నిజమవుతుందని చంద్రబాబు భావిస్తే, అది ఆయన భ్రమేనని విమర్శించారు. ప్రజలను మాయ

వివరాలు 2లో..

## డిక్లరేషన్ ఇవ్వడానికి జగన్ కు వచ్చిన ఇబ్బంది ఏంటో తెలియడంలేదు

- మంగళగిరిలో మీడియాతో మాట్లాడిన ఏపీ హెూంమంత్రి
- మాజీ సీఎం వైఎస్ జగన్పై ధ్వజం
- ఆయన్ను తిరుమలకు రాకుండా ఆపే ప్రయత్నం చేయలేదని స్పష్టీకరణ
- తిరుమలకు రావద్దని నోటీసులు ఇవ్వలేదన్న మంత్రి అనిత
- తిరుమల వెళ్లే ఇష్టంలేకే పర్యటన రద్దు చేసుకున్నారని వ్యాఖ్య

పెన్ పవర్ డెస్క్:ఏపీ హెూం మంత్రి వంగలపూడి అనిత మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై ధ్వజమెత్తారు. ఆయన్ను తిరుపతికి రాకుండా ఆపే ప్రయత్నం చేయలేదని, తిరుమలకు రావద్దని నోటీసులు కూడా ఇవ్వలేదని ఆమె స్పష్టం చేశారు. మాజీ సీఎం జగన్ ఇటీవల చాలా జిల్లాల్లో పర్యటించారని గుర్తు చేసిన మంత్రి... ఎక్కడా ఆయన్ను అడ్డుకోలేదని చెప్పారు. శ్రీవారి లడ్డూలో కల్తీ వివాదాన్ని విచారించేందుకు సిట్ ఏర్పాటు చేయడాన్ని

వివరాలు 2లో..



## నేనడుగుతున్నా.. బొట్టు పెట్టుకుని టోపీ లేకుండా నమాజ్ చేయనిస్తారా..?

తిరుమల డిక్లరేషన్పై జగన్ వ్యాఖ్యలు... తీవ్రంగా స్పందించిన బండి సంజయ్

- మక్కా, వాటికన్ నిబంధనలపై మాట్లాడే దమ్ముందా? అని నిలదీత
- ఎవరి మత సాంప్రదాయనికి సంబంధించి వారికి నిబంధనలు ఉంటాయన్న సంజయ్
- జగన్ తన తండ్రి బాటలో నడుస్తున్నాడని విమర్శలు
- హైడ్రా కూలుస్తున్న ఇళ్ళన్నీ హిందువులవేనని విమర్శ



హైదరాబాద్ పెన్ పవర్ : దేశవ్యాప్తంగా దుమారం రేపుతోన్న తిరుమల లడ్డూ కల్తీ ఇష్యూపై బీజేపీ కీలక నేత, కేంద్ర మంత్రి బండి సంజయ్ మరోసారి హాట్ కామెంట్స్ చేశారు. (సెప్టెంబర్ 28) హైదరాబాద్ బండ్ల గూడ జాగీర్లోని శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయ నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో బండి సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏపీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తిరుమల డిక్లరేషన్పై రాద్ధాంతం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్యమతస్తులు హిందూ ఆలయాల్లోకి

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# భద్రతా మండలిలో శాశ్వత భారత్.. ఇక లాంఛనమే

ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కావాలని భారత్ ఎప్పటి నుంచో కోరుతోంది. ఈమేరకు అనేక ప్రయత్నాలు చేస్తోంది. ఈ ప్రయత్నాలు ఫలిస్తున్నట్లే కనిపిస్తోంది. ప్రపంచంలోని అగ్ర దేశాలతో భారత్ జరుపుతున్న సంప్రదింపులు.. గడిచిన పదేళ్లలో భారత్ సాధించిన ఆర్థిక ప్రగతి చూసి.. అనేక దేశాలు భద్రతా మండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం ఇవ్వాలని కోరుతున్నాయి. ఇటీవలే అమెరికా కూడా భారత్‌కు శాశ్వత సభ్యత్వానికి మద్దతు తెలిపింది. తర్వాత ఫ్రాన్స్, తాజాగా యూకే కూడా భారత్ శాశ్వత సభ్యత్వానికి మద్దతు ప్రకటించాయి. న్యూయార్క్‌లో జరిగిన ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ 79వ సాధారణ చర్చను ఉద్దేశించి మాట్లాడిన బ్రిటన్ ప్రధాని కైర్ స్టార్మర్ యూఎన్‌సీసీ మరింత ప్రాతినిధ్య సంస్థగా మారాలన్నారు. ఇందులో భాగంగానే యూకే పలు దేశాలకు శాశ్వత సభ్యత్వం ఇవ్వాలని కోరుతోందని తెలిపారు. భారత్, బ్రెజిల్, జపాన్, జర్మనీ భద్రతా మండలిలో శాశ్వత సభ్య దేశాలుగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపింది. ఆఫ్రికన్ దేశాల ప్రాతినిధ్యం కూడా చూడాలని అనుకుంటున్నట్లు చెప్పారు. ఈ క్రమంలోనే భారత్ శాశ్వత సభ్యత్వానికి మద్దతు ఇస్తామని ప్రకటించారుఇక అంతకు ముంద ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం గురించి ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయెల్ మాక్రన్ కూడా మాట్లాడారు. ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో మాట్లాడుతూ భద్రతా మండలిలో భారత్ శాశ్వత సభ్యదేశంగా ఉండేందుకు తాము మద్దతు ఇస్తామని తెలిపారు. భద్రతా మండలిని విస్తరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఇందుకు ఫ్రాన్స్ అనుకూలంగా ఉందని తెలిపారు. ఆఫ్రికాలోని రెండు దేశాలతోపాటు జపాన్, జర్మనీ, ఇండియా, బ్రెజిల్‌కు భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కల్పించాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు. ఇక గతవారం ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వానికి అమెరికా కూడా మద్దతు ప్రకటించింది. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఈమేరకు భారత ప్రధాని నరేంద్రమోదీకి స్వయంగా హామీ ఇచ్చారు. మూడు రోజుల పర్యటనకు అమెరికా వెళ్లిన మోదీ.. బైడెన్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా స్పష్టమైన హామీ ఇచ్చారు. ఇదిలా ఉంటే.. భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం ఉన్న మూడు కీలక దేశాలు అమెరికా, యూకే, ఫ్రాన్స్.. భారత్‌కు శాశ్వత సభ్యత్వం విషయంలో మద్దతు ఇవ్వడం శుభ పరిణామంగా చెప్పవచ్చు. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కోసం భారత్ చేస్తున్న ప్రయత్నాలకు ప్రపంచవ్యాప్తంగా మద్దతు పెరుగుతోంది. భద్రతా మండలి ఐక్యరాజ్య సమితికి అనుబంధంగా ఏర్పడి దాదాపు 75 ఏళ్లు అవుతోంది. ప్రస్తుతం అమెరికా, రష్యా, చైనా, బ్రిటన్, ఫ్రాన్స్ మాత్రమే శాశ్వత సభ్యదేశాలుగా ఉన్నారు. మిగతా దేశాలు తాత్కాలిక సభ్యులుగా రొటేషన్ పద్ధతిలో మారుతుంటాయి. భారత్ అనేక సంవత్సరాలుగా శాశ్వత సభ్యత్వం కోసం పోరాడుతుండగా, ఐదు శాశ్వత దేశాల్లో నాలుగు దేశాలు మాత్రం భారత్‌కు మద్దతు ఇస్తున్నాయి. గతంలో ఫ్రాన్స్ ఒక్కటే మద్దతు ఇచ్చింది. అమెరికా, బ్రిటన్, చైనా వ్యతిరేకించాయి. ప్రస్తుతం భద్రతామండలిలో ఐదు శాశ్వత సభ్యదేశాలు, పది తాత్కాలిక సభ్య దేశాలు ఉన్నాయి. ఇవి రెండేళ్లకోసం ఎన్నుకోబడతాయి. శాశ్వత సభ్య దేశాలుగా రష్యా, అమెరికా, ఫ్రాన్స్, యూకే, చైనా ఉన్నాయి. ఐదు దేశాల్లో నాలుగు దేశాలు భారత్‌కు మద్దతుగా నిలిచాయి. ఇక శాశ్వత సభ్య దేశాలకు ఏదైనా ముఖ్యమైన తీర్మానాన్ని వీటో చేసే అధికారం ఉంది. ఐరాస భద్రతా మండలిలో ఇండియాకు శాశ్వత సభ్యత్వం కోసం చాలా సంవత్సరాలుగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. కానీ ఆ ప్రతిపాదన వచ్చిన ప్రతీసారి చైనా వీటో చేస్తుంది. దీంతో ఇండియాకు శాశ్వత సభ్యత్వం లభించడం లేదు. అయితే ఈ సంవత్సరం శాశ్వత సభ్యులుగా ఉన్న 5 దేశాలలో మూడు దేశాలు.. అమెరికా, ఫ్రాన్స్, యుకె ఇండియాకు శాశ్వత సభ్యత్వం కోసం మద్దుతు తెలిపాయి. యుకె ప్రధాని కంటే ముందు అమెరికా, ఫ్రాన్స్ దేశాల ప్రెసిడెంట్లు జో బైడెన్, ఎమానుయెల్ మాక్రాన్ కూడా ఇండియాకు శాశ్వత సభ్యత్వం ఇవ్వాలని అన్నారు. యుకె ప్రధాని కంటే ఒక్కరోజు ముందు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమానెయెల్ మాక్రాన్ ఐరాస భద్రతా మండలిలో భారత్ కు సభ్యత్వం కల్పించాలని గట్టిగా వాదించారు. ఆయన బుధవారం సమావేశాల్లో మాట్లాడుతూ.. "భద్రతా మండలిలో అడ్డంకులు ఉన్నంత కాలం మనం ముందుకు సాగలేం. ఐకరాజ్య సమితిని సమర్థవంతంగా చేయాలంటే ముందు భద్రతా మండలి మరిన్ని దేశాలకు ప్రాతినిధ్యం కల్పించాలి. ఫ్రాన్స్ ఇదే చెబుతోంది. జర్మనీ, జపాన్, ఇండియా, బ్రెజిల్ దేశాలు, ఆఫ్రికా ఖండం నుంచి రెండు దేశాలకు భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కల్పించాలి." అని మాక్రాన్ అన్నారు. అంతకుముందు భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అమెరికాలో క్వాడ్ దేశాల సమావేశాలకు వెళ్లినప్పుడు ప్రెసిడెంట్ జో బైడెన్ కూడా ఇదే మాట అన్నారు. ప్రపంచవ్యాప్తంగా సమస్యలు వస్తే.. వాటిని పరిష్కరించేందుకు ఇండియా ఎప్పుడూ ముందు ఉంటుంది. కరోనా సమయంలో ఇతర దేశాలకు భారత్ అందించిన సాయాన్ని ఆయన గుర్తుచేస్తూ.. భారతదేశానికి ఐరాస భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కల్పించే అవసరం ఉందన్నారు. భారత్‌కు ఎల్లప్పుడూ అమెరికా అండగా ఉంటుందని తెలిపారు.

# నేపాల్ దేశంలో వరదలు.. కొట్టుకుపోయాయి వేలాది ఇళ్లు.. 50 మంది మృతి

- మొదటి పేజీ తరువాయి

ప్రకటించినా.. ఆ సంఖ్య ఇంకా చాలా ఉండొచ్చని భావిస్తున్నారు. 5 వేల మంది సిబ్బందితో పాటు హెలికాప్టర్లతో రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతుంది. నేపాల్ దేశంలోని ఖాట్మాండ్, లతిత్ పూర్, భక్తపూర్, కవ్రే, సింధుపాల్ చౌక్, పంచతార్, ధనకూట, సింధులి, జూపా, ధాడింగ్ వంటి ప్రాంతాలను వరదలు ముంచెత్తాయి. మొత్తం 44 జిల్లాల్లో వరదలు వచ్చాయి. కొండ చరియలు విరిగిపడ్డాయి. 39 జిల్లాల మధ్య రోడ్లు తెగిపోయాయి. రాకపోకలు బంద్ అయ్యాయి. ఇప్పటికే 13 వందల కాంక్రీట్ ఇళ్లు కొట్టుకుపోయినట్లు అధికారికంగా ప్రకటించగా.. మరికొన్ని వేల సంఖ్యలో ఇల్లు నేలమట్టం అయినట్లు వార్తలు వస్తున్నాయి.

నేపాల్ దేశంలోని మొత్తం 77 జిల్లాల్లో.. 56 జిల్లాలు భారీ వర్షాలు, వరదలకు ఎఫెక్ట్ అయ్యాయి. దేశవ్యాప్తంగా విమాన సర్వీసులు రద్దు చేశారు. రైళ్లు, బస్సు రాకపోకలతోపాటు రవాణా వ్యవస్థ స్తంభించింది. లక్షల మందిని పునరావాస కేంద్రాలకు తరలించారు అధికారులు. కమ్యునికేషన్ వ్యవస్థ దెబ్బతిన్నది. సెప్టెంబర్ 26వ తేదీన మొదలైన వర్షాలు.. రెండు రోజులు కుండపోతగా పడ్డాయి. దీంతో నదులు అన్నీ పొంగిపొర్లుతున్నాయి. కొండ ప్రాంతాల్లోని ఇల్లు బురదలో కూరుకుపోయాయి. అక్కడి వారిని రక్షించేందుకు హెలికాప్టర్లను ఉపయోగిస్తున్నారు అధికారులు.

# నేనడుగుతున్నా.. బొట్టు పెట్టుకుని టోపీ లేకుండా నమాజ్ చేయనిస్తారా..?

- మొదటి పేజీ తరువాయి

ప్రవేశిస్తే డిక్లరేషన్ ఇచ్చిన ఉదంతాలెన్నో ఉన్నాయ్.. తిరుమల వెళ్లేందుకు జగన్ కూడా డిక్లరేషన్ ఇస్తే తప్పేముందని ప్రశ్నించారు. డిక్లరేషన్‌పై జగన్ మాట్లాడిన తీరు హిందుత్వంపై దాడి చేసినట్లుగా ఉందని మండిపడ్డారు. దళితులను తిరుమలలో అన్యాయం జరుగుతోందని చెప్పడం సిగ్గు చేటని.. దళితులే అసలైన హిందూ ధర్మ రక్షకులని బండి సంజయ్ అన్నారు. దళితులపై లేనిపోని ప్రేమ ఒలకబోస్తూ క్రిస్టియన్లుగా మార్చే కుట్ర జరుగుతోందని సంచలన ఆరోపణలు చేశారు. జగన్ పాలనలో ఎంత మంది దళితులకు తిరుమలలో అన్యాయం జరిగిందో చెప్పాలని డిమాండ్ చేశారు. తిరుమల డిక్లరేషన్ పైన బండి హాట్ కామెంట్స్ చేశారు. "నేనడుగుతున్నా అన్యమతస్తులు తిరుమల వస్తే డిక్లరేషన్ ఇవ్వాలనే నిబంధనలు ఎప్పటి నుండో ఉందని.. ఇది కొత్తగా పెట్టిన నిబంధన కాదని గుర్తు చేశారు. అలాంటప్పుడు క్రిస్టియన్ అయిన జగన్ తిరుమలకు వెళుతున్నప్పుడు డిక్లరేషన్ ఇస్తే వచ్చే ఇబ్బంది ఏమిటని ప్రశ్నించారు. గతంలో పూరి ఆలయానికి వెళితే ఇందిరాగాంధీ పార్శి మతస్తుడిని పెళ్లి చేసుకుందని రానివ్వలేదు. నేపాల్ పశుపతినాథ్ ఆలయానికి వెళ్ళిన సోనియాగాంధీ క్రిస్టియన్ కాబట్టి రానివ్వలేదని అంత మాత్రాన దాడి జరిగినట్లా అని నిలదీశారు.

"నేనడుగుతున్నా.. బొట్టు పెట్టుకుని టోపీ లేకుండా నమాజ్ చేయబోమని మక్కా మసీదుకు హిందువులు వెళితే అనుమతిస్తారా..? ప్రార్థనలు చేయకుండా వాటికన్ సిటీ, జెరూసలెంకు హిందువులు వెళతానంటే ఒప్పుకుంటారా..? మరీ తిరుమల విషయంలోనే ఎందుకింత రాద్ధాంతం చేస్తున్నారు" అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ తీరును చూస్తుంటే టీటీడీ లడ్డూ ప్రసాదంలోనూ కల్తీ చేసినట్లు అనిపిస్తోందని.. ఇది ముమ్మాటికీ హిందుత్వంపై జరుగుతున్న దాడిలో భాగమేనని.. దీనిని అడ్డుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్క హిందువుపై ఉందని కీలక వ్యాఖ్యలు చేశారు.

# జమ్ము కశ్మీర్ ప్రజలు బీజేపీ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు

- మొదటి పేజీ తరువాయి

అనంతరం పోలింగ్ సరళిని పరిశీలిస్తే మొదటిసారి బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయంగా కనిపిస్తోందన్నారు. కాంగ్రెస్, దాని భాగస్వామ్య పార్టీ నేషనల్ కాన్ఫరెన్స్, మెహబూబా ముఫ్తీ సారథ్యంలోని పీడీపీ అవినీతిని, ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్నాయని ఆరోపించారు. రెండు విడతల్లో ప్రజలు భారీగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. బీజేపీ గెలుపు తథ్యంగా కనిపిస్తోందన్నారు. ప్రజల అభిమతంతో తొలిసారి జమ్ముకశ్మీర్‌లో ప్రభుత్వం ఏర్పడనుందన్నారు. బీజేపీని అధికారంలోకి తీసుకువచ్చే మంచి అవకాశాన్ని వదులుకోవద్దని సూచించారు. జమ్ములో ఎన్నో ప్రసిద్ధ ఆలయాలు ఉన్నాయన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడానికి బీజేపీ కృషి చేస్తుందన్నారు. జమ్ముకశ్మీర్‌లోని కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్, పీడీపీ పార్టీల కుటుంబ పాలనతో ప్రజలు విసిగిపోయారన్నారు. ఇప్పుడు ప్రజలు శాంతిని కోరుకుంటున్నారన్నారు. అవినీతి, ఉద్యోగాల్లో వివక్ష తిరిగి చోటుచేసుకోరాదని, వేర్పాటువాదం, రక్తపాతానికి ఇంకెంతమాత్రం చోటులేదని ప్రజలు భావిస్తున్నారన్నారు. సరిహద్దు ఉగ్రవాదంపై సర్జికల్ దాడులతో ప్రపంచానికి తాము స్పష్టమైన సందేశం ఇచ్చామన్నారు. ఇది సరికొత్త ఇండియా అని, ఉగ్రవాదాన్ని సహించేది లేదన్నారు. ఉగ్రవాదులు తెగబడితే వారెక్కడున్నా మోదీ వెతికి పట్టుకుంటారనే విషయం వారికి బాగా తెలుసునన్నారు. కాంగ్రెస్ పార్టీ మాత్రం సర్జికల్ దాడులకు ఆధారాలు చూపించాలని ఆర్మీని నిలదీస్తోందన్నారు.

# జగన్ నిజమైన భక్తుడు... ఆయన ఎప్పుడైనా తిరుమల వెళ్లగలడు

- మొదటి పేజీ తరువాయి

చేసినట్టు శ్రీవారిని మోసం చేయడం కుదరదని చంద్రబాబు తెలుసుకోవాలని పేర్కొన్నారు. "జగన్ తన తిరుమల పర్యటనపై నిన్న ప్రెస్ మీట్ పెట్టి స్పష్టంగా చెప్పారు. జగన్ చెప్పిన విషయాలను ఒప్పుకోకుండా చంద్రబాబు తప్పుల మీద తప్పులు చేస్తున్నారు. జగన్ తిరుమల రావడానికి భయపడుతున్నాడని, డిక్లరేషన్ ఇవ్వాల్సి వస్తుంది కాబట్టి రాకుండా తప్పించుకున్నాడని చంద్రబాబు మాట్లాడుతున్నారు. జగన్ భయపడేవాడే అయితే నిన్న ధైర్యంగా ఎలా ప్రెస్ మీట్ పెట్టారు? తన మతం మానవత్వం అని జగన్ స్పష్టంగా చెప్పారు. జగన్ బైబిల్ చదువుతారు... బయటికొచ్చి హిందువుల మనోభావాలను గౌరవిస్తారు, పూజలు చేస్తారు. మసీదులకు వెళ్లి ప్రార్థనలు చేస్తారు, సిక్కులను కూడా అదే విధంగా గౌరవిస్తారు. ఈ విషయాలను జగన్ స్పష్టంగా చెప్పారు. దేవుడంటే మీకు భయం, భక్తి లేదు. ఎవరైనా సరే దేవుడి దగ్గరకు వెళ్లేటప్పుడు ప్రశాంతమైన వాతావరణం ఉండాలని కోరుకుంటారు. ప్రశాంతమైన వాతావరణంలో దేవుడ్ని పూజించాలని భావిస్తారు. కానీ తిరుమల వస్తానని జగన్ ప్రకటించినప్పటి నుంచి బీజేపీలో కొందరు, జనసేన, టీడీపీ నేతలు ఎలా అలజడి సృష్టిస్తున్నారో ప్రజలు గమనిస్తున్నారు. అలిపిరి వద్ద అటాక్ చేస్తాం, అడ్డుకుంటాం అని చెప్పడం... వైసీపీ నేతలకు, కార్యకర్తలకు నోటీసులు ఇవ్వడం... జగన్ పర్యటనకు అనుమతి లేదు కాబట్టి ఎవరొచ్చినా అరెస్ట్ చేస్తాం అని భయభ్రాంతులకు గురిచేయడం అందరూ చూశారు. కుల రాజకీయాలు చేసి రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించడమే కాకుండా, మత రాజకీయాలు కూడా చేస్తున్నారు. ఇలాంటి వాతావరణంలో ప్రశాంతంగా స్వామివారి దర్శనం చేసుకోలేం కాబట్టే జగన్ తన పర్యటన రద్దు చేసుకుని తన అభిప్రాయాలను మీడియా ద్వారా ప్రజలకు తెలియజేశారు. జగన్ తన పాలనలో ఐదేళ్లపాటు శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. కానీ, డిక్లరేషన్ పేరుతో కూటమి నేతలు నీచమైన రాజకీయాలు చేస్తున్నారు. జగన్ ను తిరుమల రాకుండా ఎవరు అడ్డుకున్నారంటూ మళ్లీ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారు. భగవంతుడితో పెట్టుకున్న చంద్రబాబూ... నీకు, నీతో పాటు ఆడిస్తే ఆడేవాళ్లకు భగవంతుడు గట్టిగా సమాధానం చెబుతాడు" అని రోజా పేర్కొన్నారు.

# హెజ్బొల్లా చీఫ్ హసన్ నస్రల్లాను చంపేశాం.. ఇజ్రాయెల్ ప్రకటన

**పెన్ పవర్ డెస్క్:** హెజ్బొల్లా మిలిటెంట్స్ గ్రూప్ చీఫ్ హసన్ నస్రల్లాను (64) బీరట్‌లో అంతమొందించినట్లు ఇజ్రాయెల్ సైన్యం శనివారం (సెప్టెంబర్ 28, 2024) ప్రకటించింది. శుక్రవారం రాత్రి నుంచి నస్రల్లాతో కమ్యూనికేషన్ నిలిచిపోయినట్లు హెజ్బొల్లా గ్రూప్‌తో సన్నిహితంగా ఉన్న విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. "హసన్ నస్రల్లా చనిపోయాడు" అని మిలిటరీ లెఫ్టినెంట్ కల్నల్ నదవ్ శోషాని తన 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేశారు. అంతేకాదు.. ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ 'ఎక్స్' ఖాతాలో కూడా నస్రల్లా చనిపోయినట్లు ఇజ్రాయెల్ అధికారికంగా ప్రకటన చేసింది. "హసన్ నస్రల్లా ఇకపై ఈ ప్రపంచాన్ని భయోత్పాతం సృష్టించలేడు" అని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేయడం గమనార్హం. ఉత్తర, దక్షిణ లెబనాన్‌లోని హెజ్బొల్లా మిలిటెంట్ గ్రూప్ స్థావరాలపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు చేసిన సంగతి తెలిసిందే. దక్షిణ బీరట్‌లోని హెజ్బొల్లా స్థావరాలను రాత్రికి రాత్రే ఇజ్రాయెల్ జెట్స్ నేలమట్టం చేశాయి. ఇంతటితో అయిపోయిందనుకోకండి. ఈ సందేశం సాధారణంగానే అనిపించొచ్చు. కానీ.. ఇజ్రాయెల్ పౌరులను ఎవరైనా భయపెట్టాలని చూస్తే వాళ్లను చేరుకుని తుదముట్టించడం ఎలానో మాకు తెలుసు" అని ఇజ్రాయెల్ లెఫ్టినెంట్ జనరల్ హెర్జీ హాలేవి ఒక ప్రకటనలో ఉగ్రవాదులను హెచ్చరించారు. ఇదిలా ఉండగా.. నస్రల్లా కూతురు జైనాబ్ నస్రల్లా కూడా దక్షిణ బీరట్‌పై ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో చనిపోయినట్టుగా ప్రచారం జరుగుతోంది. ఆమె చనిపోయినట్లుగా హెజ్బొల్లా గ్రూప్ కానీ లెబనీస్ మీడియా గానీ ధ్రువీకరించలేదు. 2006లో లెబనాన్‌పై ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో హసన్ నస్రల్లా చనిపోయినట్లుగా పుకార్లొచ్చాయి. కానీ.. ఇజ్రాయెల్ దాడుల నుంచి తప్పించుకుని నస్రల్లా అప్పట్లో సురక్షితంగా బయటపడ్డాడు. హెజ్బొల్లా గ్రూప్‌కు హసన్ నస్రల్లా సెక్రటరీ జనరల్‌గా ఉన్న 32 ఏళ్లలో ఎంతో మంది ఇజ్రాయెల్ సైనికులు, పౌరులను పొట్టనపెట్టుకున్నాడని ఇజ్రాయెల్ ఒక ప్రకటనలో పేర్కొంది. వేల కొద్దీ ఉగ్రవాద చర్యలకు ప్లాన్ చేసి నాయకత్వం వహించాడని తెలిపింది. ఇదిలా ఉండగా.. హెజ్బొల్లా గ్రూప్‌ను అంతమొందించడమే లక్ష్యంగా పెట్టుకుని లెబనాన్‌పై ఇజ్రాయెల్ చేస్తున్న దాడుల్లో 700 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. 1, 18,000 మందికి పైగా నిరాశ్రయులుగా మిగిలిపోయారు.

ఇజ్రాయెల్, హెజ్బొల్లా మధ్య సంధి కుదిర్చేందుకు అమెరికా, ఫ్రాన్స్ తీవ్రంగా ప్రయత్నించాయి. దాడులకు విరామం ఇవ్వాలని కోరాయి. ఈ మేరకు మొత్తం 12 దేశాలు కాల్పుల విరమణకు

అంగీకరించాలని తీర్మానించాయి. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, ఫ్రాన్స్ ప్రెసిడెంట్ మాక్రన్ సంయుక్తంగా ప్రకటన విడుదల చేశారు. "సాధారణ పౌరుల భద్రత గురించి ఇజ్రాయెల్, లెబనాన్ ఆలోచించాలి. ఏడాది కాలంగా ఒకరిపై ఒకరు దాడులు చేసుకుంటున్నారు. వారం నుంచి దాడులు ముమ్మరం చేశారు. 21 రోజుల పాటు కాల్పుల విరమణ ఒప్పందాన్ని అమలు చేయండి. సాధారణ పౌరులంతా సురక్షిత ప్రాంతాలకు వెళ్లేందుకు టైమ్ ఇవ్వండి. దాడుల వల్ల పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి"అని బైడెన్, మాక్రన్ కోరినా నెతన్యాహు పెడచెవిన పెట్టారు.

## ముగిసిన జానీ మాస్టర్ పోలీస్ కస్టడీ

- మొదటి పేజీ తరువాయి

ముగిసింది. అత్యాచార ఆరోపణలు, పోక్సో కేసులో జానీ మాస్టర్‌ను నార్సింగి పోలీసులు అరెస్ట్ చేశారు. జానీ మాస్టర్ కస్టడీకి రంగారెడ్డి జిల్లా కోర్టులో పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. కోర్టు నాలుగు రోజుల కస్టడీకి అనుమతించింది. జానీ మాస్టర్‌ను బుధవారం నుంచి శనివారం వరకు నార్సింగి పోలీసులు విచారించారు. ఈరోజు విచారణ ముగిసిన అనంతరం అతనిని పోలీస్ స్టేషన్ నుంచి ఉప్పరపల్లి కోర్టుకు తరలించారు. విచారణ అనంతరం కోర్టు అతనికి అక్టోబర్ 3వ తేదీ వరకు రిమాండ్ విధించింది. అనంతరం పోలీసులు అతనిని చంచల్‌గూడ జైలుకు తరలించారు. జానీ మాస్టర్ తనపై అత్యాచారానికి పాల్పడ్డాడంటూ ఓ అసిస్టెంట్ మహిళా కొరియోగ్రాఫర్ ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి, అరెస్ట్ చేశారు.

## డిక్లరేషన్ ఇవ్వడానికి జగన్ కు వచ్చిన ఇబ్బంది ఏంటో తెలియడంలేదు

- మొదటి పేజీ తరువాయి

జగన్ తప్పుబట్టడం పట్ల అనిత మండిపడ్డారు. గతంలో ఆయన దగ్గర పనిచేసిన పోలీసులే సిట్‌లో ఉన్నారని గుర్తుచేశారు. తప్పు చేయకపోతే విజిలెన్స్ రిపోర్టుపై కోర్టుకు ఎందుకు వెళ్లారని ఆమె నిలదీశారు. వైసీపీ అధినేతకు తిరుమల వెళ్లే ఇష్టంలేకే ఇలా అర్థాంతరంగా పర్యటన రద్దు చేసుకున్నారని మంత్రి ఆరోపించారు. టాపిక్ డైవర్షన్ కోసమే నోటీసుల గురించి మాట్లాడారని అన్నారు. జగన్ ఎప్పుడైనా తిరుమల లడ్డూ తిన్నారా? అని మంత్రి అనిత ప్రశ్నించారు. దేవుడి అక్షింతలు వేసిన వెంటనే దులుపుకున్న వ్యక్తి జగన్ అని, వాళ్లు ప్రసాదాన్ని కూడా టిష్యూ పేపర్‌లో పెట్టి పక్కన పడేసే వ్యక్తులు అని విమర్శించారు. డిక్లరేషన్ ఇచ్చి ఆయంలోకి వెళ్లడానికి జగన్‌కు వచ్చిన ఇబ్బంది ఏంటో తెలియడం లేదని మంత్రి అనిత అన్నారు. హైందవ సాంప్రదాయాలను ఆయన ఎందుకు గౌరవించడం లేదని మండిపడ్డారు. ఇక జగన్ ఇంతకుముందు ఏర్పాటు చేసిన పాలక మండలిలో ఒక్క దళితుడికి కూడా అవకాశం ఇవ్వలేదన్నారు. అలాంటి ఆయన ఇప్పుడు ఆలయంలో దళితుల ప్రవేశంపై మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. నేను హిందువును... నీ మతమేంటో ధైర్యంగా చెప్పగలవా? జగన్ అంటూ మంత్రి అనిత ప్రశ్నించారు.

## పవన్ కల్యాణ్ ను డిక్లరేషన్ అడుగుతారా.. టీటీడీకి వైసీపీ నేత ప్రశ్న

- మొదటి పేజీ తరువాయి

సోనియా గాంధీ డిక్లరేషన్ ఇచ్చే తిరుమలకు వచ్చారా..? అని అడిగారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి హోదాలో ఐదేళ్ల పాటు ప్రభుత్వం తరపున శ్రీవారికి జగన్ పట్టువస్త్రాలు సమర్పించారని నారాయణస్వామి గుర్తుచేశారు. అప్పుడు జగన్ నుంచి టీటీడీ ఎలాంటి డిక్లరేషన్ అడగలేదన్నారు. ప్రధాని నరేంద్ర మోదీతో కలిసి శ్రీవారిని దర్శించుకున్నప్పుడూ జగన్ ను డిక్లరేషన్ అడగలేదన్నారు. అప్పుడు అడగని డిక్లరేషన్ ఇప్పుడు ఎందుకు అడుగుతున్నారని టీటీడీ అధికారులను నిలదీశారు. దీంతో తిరుమల లడ్డూ కల్తీ వివాదం మరో మలుపు తిరిగింది. తిరుమలకు వచ్చే హిందూయేతరులు తప్పనిసరిగా సమర్పించాల్సిన డిక్లరేషన్ చుట్టూ చర్చ జరుగుతోంది.

**పవన్ పై తీవ్ర ఆరోపణలు..**

పవన్ పై తాము నిందలు వేయడంలేదని నారాయణస్వామి వివరించారు. గతంలో పవన్ స్వయంగా చెప్పిన విషయాలనే తాము గుర్తుచేస్తున్నామని తెలిపారు. దేవుడు లేడని తన తండ్రి అనేవారంటూ పవన్ చాలాసార్లు చెప్పారన్నారు. తనకు కులం, మతం, పార్టీలు లేవని పవన్ చెప్పారన్నారు. హిందువులే రెచ్చగొట్టి గొడవలు చేస్తున్నారని కూడా పవన్ అన్నారని తెలిపారు. ప్రజాసేవ అంటే సినిమా కాదని, ఉదయం పూజలు చేసి సాయంత్రం షూటింగ్ కు వెళ్లడం సేవ కాదని నారాయణస్వామి అన్నారు.

## వెంకటరెడ్డి వెనుక వేల కోట్లు కొల్లగొట్టిన ఆ ఘనుడు ఎవరో అందరికీ తెలుసు

- మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వ హయాంలో జరిగిన గనుల దోపిడీకి సంబంధించి వెంకటరెడ్డి వంటి తీగలే కాకుండా, పెద్ద డొంకలు కూడా కదలాలని పేర్కొన్నారు. ఆ పెద్ద డొంక ఏ ప్యాలెస్ లో ఉన్నా విచారణ జరపాలని స్పష్టంచేశారు. రూ.2,566 కోట్ల దోపిడీకి పాల్పడిన ఘనుడు వెంకటరెడ్డి అయితే, తెరవెనుక ఉండి అన్నీ తానై వేల కోట్లు కొల్లగొట్టిన ఆ ఘనాపాఠి ఎవరో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని షర్మిల వివరించారు. "ఐదేళ్లుగా రాష్ట్రంలో అడ్డగోలుగా సహజ సంపదను దోచుకుతిన్నారు. అస్మదీయ కంపెనీలకు మైనింగ్ కాంట్రాక్టులు ఇచ్చారు... నిబంధనలను బేఖాతరు చేసి వారు అనుకున్న కంపెనీకి టెండర్లు కట్టబెట్టారు. ఎన్జీటీ నిబంధనలను సైతం తుంగలో తొక్కారు. రాష్ట్ర ఖజానాకు రావాల్సిన నిధులను సొంత ఖజానాకు తరలించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన మైనింగ్ స్కాంపై ఏసీబీతో విచారణతో పాటు, సమగ్ర దర్యాప్తు జరిపించాలి. చిన్న చేపలను ఆడించి సొమ్ము చేసుకున్న పెద్ద తిమింగలాన్ని పట్టుకొనేలా దర్యాప్తు జరగాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. సహజ వనరులపై దోపిడీపై సీబీఐ విచారణ కోరండి" అంటూ షర్మిల ట్వీట్ చేశారు.

## స్వర్ణాంధ్ర-2047 విజన్ ప్లాన్ లో అందరూ భాగస్వామ్యం కావాలి


### కలెక్టర్ షణ్మోహన్ సగిలి



**కాకినాడ. పెన్ పవర్ సెప్టెంబర్ 28 :** భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 2047 నాటికి వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భాంగా వికసిత్ భారత్ఏ2047లో భాగంగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్వర్ణ ఆంధ్రాఏ2047 విజన్ కు శ్రీకారం చుట్టిందని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కాకినాడ జిల్లా సామాజికాభివృద్ధి, ఆర్థిక, పర్యావరణ సుస్థిరతలపై దృష్టి సారిస్తూ 2047 నాటికి భారతదేశానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రధాన వృద్ధి కేంద్రంగా మార్చడానికి కావలసిన కార్యాచరణ ప్రణాళిక నిర్దేశించిందన్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర-2047 విజన్ ప్లాన్ రూపకల్పనలో భాగస్వామ్యం కావాలని జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగులు స్వర్ణ ఆంధ్రాఏ2047 విజన్ సభలలో పాల్గొని, క్యూర్ఆర్ కోడ్ స్కేన్ చేసి తమ సూచనలు, అభిప్రాయాలను నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఈ సందర్భంగా కోరారు.

10 YEAR ANNIVERSARY 2014 - 2024
# పెన్ పవర్
## ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

# ఇసుక కార్యకలాపాలపై పారదర్శకత ఉండాలి



### -కలెక్టరు పి. ప్రశాంతి

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 28:** ఇసుక కార్యకలాపాలపై పారదర్శకత మరియు దృశ్యమానత ఉండాలనీ, అదే విధంగా పర్యవేక్షణ ద్వారా అక్రమ తవ్వకాలు నిరోధించడం, ఇసుక రవాణా , అనుబంధ లావాదేవీల విషయంలో ఖచ్చితత్వం కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరు క్యాంపు కార్యాలయం నుంచి ఎపిఇసుక నిర్వహణ వ్యవస్థ (ఏపీ ఎస్ఎంఎస్), టెక్నికల్ స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్ ఓ పి) ప్రక్రియ పై ఆన్లైన్ ద్వారా నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టరు, జాయింట్ కలెక్టర్ లు దిశా నిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ జిల్లాలో 9 ఇసుక రీచ్ ల ద్వారా ఇసుకను ప్రజలకు వినియోగదారులకు అందుబాటులోకి తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 24న మార్గదర్శకాలను క్యారీ చేయడం జరిగిందన్నారు. సాంకేతికపరమైన అంశాలు , రవాణా వ్యవస్థ తదితర అంశాలపై సూచనలను జారీ చేయడంతో పాటు, ఆన్లైన్ ప్రక్రియపై సమగ్ర సమాచారాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే సాంకేతి సిబ్బంది, ఇసుక రీచ్ లకు ఇన్చార్జిగా నియమించిన సిబ్బంది అధికారులు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆన్లైన్లో ఇసుక కోసం పేర్లు నమోదు చేసుకున్న సందర్భం నుంచి వినియోగదారునికి సక్రమంగా ఇసుక చేరే వరకూ ప్రతి పాయింట్ వద్ద పర్యవేక్షణా, అనుసరించడం (ఫాలో అప్) ఉండాలన్నారు. వ్యక్తిగత అవసరాల కోసం వినియోగదారుడు కి రెండు ఆప్షన్ ఉన్నాయని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన రవాణా వ్యవస్థ లేదా స్వంత వాహనం ఏర్పాటు చేసుకునే సౌలభ్యం వుందన్నారు. ప్రతి వాహనానికి తప్పనిసరిగా జియో ట్యాగ్ వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఇసుక సరఫరా చేసే క్రమంలో రీచ్ ల వారీగా కేటాయింపులు, వాహనం వివరాలు, కేటాయించిన తేది, సమయం, ఎప్పుడు వొచ్చింది, ఎక్కడికి చేరింది అన్న విషయాన్ని రీచ్ లకు నియమించిన ఇన్చార్జి మానిటరింగ్ తప్పనిసరి అని స్పష్టం చేశారు. విధుల్లో భాగంగా రెండు షిఫ్టుల్లో 9 రీచ్ లకి 18 మందిని నియమించినట్లు తెలిపారు. మొదటి షిఫ్ట్ ఉదయం 8.00 నుంచి సా.4.00 వరకూ, రెండో షిఫ్ట్ సా.4.00 నుంచి అర్ధరాత్రి 12 వరకు డ్యూటీలు కేటాయిస్తూ జాయింట్ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. డ్యూటీ మారే సమయంలో రికార్డులు అప్పగించే సమయంలొ అప్పటి వరకు జరిపిన లావాదేవీలు, ఓపెన్ స్టాక్, ముగింపు నిల్వ, ఏలాట్ చేసినా వరకూ సరుకు రవాణా వివరాలు నమోదు చేయాలన్నారు. ఎన్ని వాహనాలకు అనుమతి ఇవ్వడం జరిగింది, వాటిలో ఎన్ని డెలివరీ అయ్యాయో తో, ఎవరైనా తీసుకోకుండా ఉంటే అందుకు కారణాలు తెలుసుకోవడం ముఖ్యం అన్నారు. జిల్లాలో 9 రీచ్ లలో ఇసుక రవాణా కు అనుమతులు జారీ చేశామని, మిగిలిన వాటికి మార్గదర్శకాలకు అనుగుణంగా అనుమతులు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆలోగా ఆయా కేంద్రాలకు అవసరమైన లాజిస్టిక్స్ సమకూర్చుకోవాలని కోరారు. ప్రతి ఇసుక రీచ్ వద్ద సి సి కెమెరాలు ఏర్పాటు చేసి, వాటిని కలక్టరేట్ కమాండ్ కంట్రోల్ రూమ్ కు అనుసంధానం చెయ్యాలని పేర్కొన్నారు. అదే విధంగా ఆర్డీవో కార్యాలయాల్లో కమాండ్ కంట్రోల్ రూమ్ కూడా అనుసంధానం చెయ్యాలని పేర్కొన్నారు. కలెక్టరేట్ లో ఒక డిప్యూటి తహసీల్దార్ ను నియమించి పర్యవేక్షణ చేస్తున్నట్లు, అదే విధంగా ఆర్డీవో వ్యవస్థ ని సమకుర్చు కోవాలన్నారు. త్వరలో అందుబాటులోకి రానున్న మిగిలిన రీచ్ లలో కార్యకలాపాలు నిర్వాహణకు సంబంధించిన మానవ వనరులు,సాంకేతిక పరికరాల తో సన్నద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు. సందేహాలు నివృత్తి కోసం మైన్స్ అధికారి తరపున సాంకేతిక అధికారులు అందుబాటులో ఉంటారని, అవసరమైతే ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, ఇంచార్జ్ ఆర్డీవోలు కేవెల్ శివ జ్యోతి, ఆర్ కృష్ణ నాయక్, జిల్లా మైన్స్ అధికారి ది ఫణీ భూషణ్ రెడ్డి, మైన్స్ అధికారి విఘ్నేష్, ఎన్ ఐ సి అధికారి సతీష్, రీచ్ పాయింట్ల ఇన్చార్జి లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు తదితరులు ప్రత్యక్షం గా, వర్చువల్ ద్వారా హాజరైనారు.

### రహదారి విస్తరణకు ఇండ్లు భూములు కోల్పోయిన వారు

## సామాజిక బాధ్యతతో సహకరించాలి.





### -కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్.

**అమలాపురం పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 28** వివిధ ప్రాంతాల మధ్య ఆర్థిక ప్రగతి బహుముఖంగా విస్తరించడానికి జాతీయ రహదారులు కీలక పాత్ర పోషిస్తాయని ఆ దిశగా రహదారి విస్తరణ అభివృద్ధికి సంబంధించి ఇండ్లు భూములు కోల్పోయిన నిర్వాసితులు సామాజిక బాధ్యతతో తమ వంతు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కు మార్ కోరారు. శనివారం స్థానిక కలెక్టరేట్ సమావేశపు హాలు నందు జాతీయ రహదారులకు సంబంధించిన ఇంజనీర్లు రెవెన్యూ సిబ్బందితో జిల్లాలో పాశర్లపూడి-దిండి వరకు నిర్వహిస్తున్న రహదారి విస్తరణ అభివృద్ధి పనులకు సంబంధించి అభ్యంతరాలు, పెండింగ్ అంశాలపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు సంవత్సరాల క్రితం అవార్డు పాసై ఇండ్లు భూములు కోల్పోయిన నిర్వాసితుల ప్రస్తుతం నష్టపరిహారం పెంచాలని అభ్యంతరాలు లేవనెత్తుతున్న నేపథ్యంలో భూ నష్ట పరిహారాలపై మరొకసారి ఉన్నతాధికారులతో సంప్రదింపులు జరిపి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారుల నిర్మాణం, విస్తరణ ద్వారా సమగ్రాభివృద్ధికి అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. జిల్లా మరియు వివిధ ప్రాంతాల అభివృద్ధిలో జాతీయ రహదారులు కీలకపాత్ర పోషిస్తాయని, దీనివల్ల ఆయా ప్రాంతాల ఆర్థిక ప్రగతి బహుముఖంగా విస్తరించడం తోపాటుగా ప్రాంతాల మధ్య అనుసంధానం పెరిగి, ఆ ప్రాంతాలు ఆర్థికంగా పురోగమించగలవని తెలిపారు. ఆర్థిక వ్యవస్థకు ఉత్తేజ%శీ% దిశగా ఈ జాతీయ రహదారులు దోహదపడతాయన్నారు. కోనసీమ జిల్లాలో ఉన్న వివిధ జాతీయ రహదారుల విస్తరణకై ప్రతిపాదిత పెండింగ్ భూసేకరణ పనులు వేగవంతం చేసి ఆయా రవాణా సౌకర్యాలు ప్రజలకు అందుబాటులో తెచ్చేందుకు అన్ని చర్యలు పటిష్టంగావించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో జాతీయ రహదారి పాసర్లపూడి- దిండి రోడ్డు విస్తరణ, జాతీయ రహదారులు రోడ్డు రవాణా రహదారుల మంత్రిత్వపు శాఖ ఆధ్వర్యంలో మొదటీ ప్యాకేజ్ విస్తరణ పనులు 2022 నవంబర్ మాసంలో పూర్తయ్యాయని రెండో ప్యాకేజీ దిండి నుండి ఆరంభమైందని పాసర్లపూడి వద్ద భూసేకరణకు సంబంధించి భూస్వాముల నుండి కొన్ని ఇబ్బందులు వచ్చాయని ఆ దిశగా పరిష్కార చర్యలు చేపట్టామన్నారు. గతంలో ఈ రోడ్డు కేవలం ఏడు మీటర్లు వెడల్పుతో ఉండేదని ప్రస్తుతం దీన్ని పది మీటర్ల క్యారేజీ రోడ్డుగా డివైడర్తో సహా ఇరువైపులా కాలువలతో విస్తరించి నిర్మించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషా%శీ%తి, జాతీయ రహదారులు రోడ్డు అథారిటీ మంత్రిత్వపు శాఖ పిడి సాయి శ్రీనివా సులు , రహదారుల భవనాల శాఖ ఎస్ ఇ బి రాము, కాంట్రాక్టర్ పీఎం రామకృష్ణ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ సిహెచ్ ఎన్వి కృష్ణారెడ్డి ట్రాన్స్కో, ఈఈ రవికుమార్, జల వనరుల శాఖ ఈఈ డి శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల మౌలిక వసతుల కల్పనే లక్ష్యం





### పీఎం శ్రీ యోజన పథకంపై అధికారుల సమీక్ష నిర్వహించిన కలెక్టర్

**పోడూరు, పెన్ పవర్, సెప్టెంబర్ -28:** సర్కార్ పాఠశాలల మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎనలేని కృషి చేస్తున్నాయని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. శనివారం స్థానిక కలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరంలో ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా - పీఎం శ్రీ యోజన పథకం లక్ష్యాలు, ప్రయోజనాలపై సంబంధిత అధికారుల శాఖల అధికారులుతో కన్వర్జెన్సీ సమావేశాన్ని నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సీఎం శ్రీ యోజన పథకం క్రింద మొదటి విడత - 24, రెండవ విడతలో - 1 మొత్తం 25 పాఠశాలలను పీఎం శ్రీ యోజన పథకం క్రింద ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ స్కీమ్ కింద జిల్లాలో ఎంపిక చేసిన 25 పాఠశాలలను పీఎం శ్రీ స్కూల్స్‌గా అప్‌గ్రేడ్ చేయడం జరుగుతుందన్నారు. ఆయా పాఠశాలలో మౌలిక వసతుల అభివృద్ధికి ఒక్కొక్క పాఠశాలకు రూ.6 లక్షల నిధులను మంజూరు చేయటం జరిగిందని, పాఠశాలలను అభివృద్ధి చేసి, అప్‌గ్రేడ్ చేస్తామని, ల్యాబ్‌లు, స్మార్ట్ క్లాస్‌రూమ్‌లు, లైబ్రరీలు, అత్యాధునిక సాంకేతికత, స్మార్ట్ క్లాసులు, స్పోర్ట్స్ పరికరాలు, ఆర్ట్ రూమ్, క్రీడలకు అవసరమైన ఆధునిక మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని, సంబందిత పనులను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. దేశ విద్యావ్యవస్థలో అవసరమైన మార్పులు తీసుకొచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం న్యూ ఎడ్యుకేషన్ పాలసీని తీసుకొచ్చిందని, ఈ పాలసీ లక్ష్యాలను సాధించే దిశగా కేంద్ర ప్రభుత్వం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 2022లో పీఎం శ్రీ యోజన అనే కొత్త పథకాన్ని ప్రకటించడం జరిగిందన్నారు. 2022 -23 నుండి 2026-27 వరకు ఐదు సంవత్సరాలు పాటు ఈ పథకం కొనసాగుతుందన్నారు. ఈ పథకంతో లక్షలాది మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరనున్నదన్నారు. పీఎం శ్రీ పాఠశాలలు విద్యను అందించడానికి ఆధునిక, పరివర్తన, సంపూర్ణ విధానాన్ని కలిగి ఉంటాయన్నారు. అలాగే డిస్కవరీ - ఓరియంటెడ్, లెర్నింగ్ - సెంట్రిక్ బోధనా విధానంపై దృష్టి పెట్టడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ పాఠశాలల లక్ష్యం మేరకు మెరుగైన బోధన, అభ్యాసం, అన్ని విధాల అభివృద్ధి మాత్రమే కాకుండా, 21వ శతాబ్దపు కీలక నైపుణ్యాలతో కూడిన సంపూర్ణ, సుసంపన్నమైన వ్యక్తులను తయారుచేయాల్సి ఉంటుందన్నారు. ఈ పాఠశాలల్లో అవలంబించే బోధనా విధానం మరింత అనుభవపూర్వకంగా, సంపూర్ణంగా, సమగ్రంగా, ఆట బొమ్మలు, బొమ్మలు ఆధారంగా, విచారణ, ఆవిష్కరణ ఆధారితంగా ఉంటుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం ప్రయోజనాల లక్ష్యాలను నూరు శాతం సాధనకు కృషి చేయాలని సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్ఎస్ఏ ఏపీసి పి. శ్యాంసుందర్, డీఈవో కార్యాలయం ఏడి వెంకటేశ్వరరావు, డిఎంహెచ్వో డాక్టర్ డి.మహేశ్వరరావు, బీసీ వెల్ఫేర్ అధికారి గణపతి రావు, ఏఎంఓ రామ కోటేశ్వరరావు, ఎంపిక చేసిన 25 పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకానికి బియ్యం ఏర్పాటుచేసిన తహసిల్దార్



**వై రామవరం, పెన్ పవర్,సెప్టెంబర్ 28 :** మండల కేంద్రంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి అధికారుల ఆదేశాల మేరకు బియ్యం ఏర్పాటు చేయడం జరిగిందని మండల తాసిల్దార్ కె.అనసూయ తెలిపారు. మధ్యాహ్నం భోజనం లేదు కోడిగుడ్డే పెట్టారంటున్న విద్యార్థులు అనే శీర్షిక న పెన్ పవర్ దినపత్రికలో శుక్రవారం వెలువడిన కథనంపై అధికారులు స్పందించారు. రంపచోడవరం ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం ఆదేశాల మేరకు సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని పిలిపించి వివరణ తీసుకున్నామని తెలిపారు. క్లోజింగ్ బ్యాలెన్స్ ఉందని, జిసిసి నుండి బియ్యం తక్కువ వస్తున్నాయని ఉపాధ్యాయుడు తెలిపారు అన్నారు. బియ్యం లేని కారణంగానే మధ్యాహ్న భోజన పథకం అమలు చేయలేదని ఉపాధ్యాయుడు అంటున్నారని తెలిపారు. ప్రతి నెల ఇదే పరిస్థితి జరుగుతుందని, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన నేటికీ సమస్య పరిష్కారం కాలేదని ఉపాధ్యాయుడు అంటున్నారని తాసిల్దార్ తెలిపారు. మండలంలోని యార్లగడ్డ, వాన మామిడి గొంది ప్రాథమిక పాఠశాలల కూడా బియ్యం సరఫరా చేయడం జరిగిందని తాసిల్దార్ తెలిపారు. మండలంలో ప్రతి పాఠశాలలోఇదే పరిస్థితిలు ఉన్నాయని ఆమె తెలిపారు. సకాలంలో ఈపాస్ యంత్రాల ద్వారా ఓపెనింగ్ క్లోజింగ్, బ్యాలెన్సు లను నమోదు చేయకపోవడమే ఇందు కు కారణమని ఆమె తెలిపారు. ఈ సంఘటనపై జరిపిన విచారణ నివేదికను పై అధికారులకు పంపించడం జరిగిందని ఆమె తెలిపారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయకపోవడం విచారకరమని, సమస్యను పరిష్కరించుటకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె కోరుచున్నట్లు తెలిపారు.

పెన్ పవర్ EXCLUSIVE ఎఫెక్ట్

## వరద బాధితులకు ఆర్థిక సహాయం..దూదేకుల సంక్షేమ సంఘం



**కామవరపుకోట, టీ నరసాపురం, పెన్ పవర్, సెప్టెంబర్ 28:** వరద బాధితుల సహాయార్థం 2,63,316 రూపాయలను ఐటీ మరియు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కు అందజేసినట్లు దూదేకుల మరియు నూర్ భాషా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పీర్ మహమ్మద్, ఏలూరు జిల్లా అధ్యక్షులు షేక్ ఇబ్రహీం తెలిపారు. రాష్ట్ర ప్రజలు కష్ట సమయంలో ఉన్నప్పుడు ప్రభుత్వం తరపునుంచి చేయూత అందించే విధంగా ఆర్థిక సహాయం అందజేసిన దూదేకుల మరియు నూర్ భాషా సంఘం వారికి నారా లోకేష్ అభినందనలు తెలిపినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా పీర్ మహమ్మద్ మాట్లాడుతూ వరదల సమయంలో ప్రత్యక్షంగా కూడా మా సంఘం తరపున పలు సహాయ కార్యక్రమాలు చేపట్టడంతో పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోని మా కులస్తులు అందించిన నగదును మంత్రివర్యులు నారా లోకేష్ కి అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నలుమూలల నుంచి విచ్చేసిన రాష్ట్ర మరియు పలు జిల్లాల నాయకులు డాక్టర్ బాబన్, దస్తగిరి, మస్తాన్, లాల్ వజీర్, ఖాజావలి, ఆదామ్, షఫీ, ఐరన్, నాగూర్, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## 60మందికి గర్భిణులకు సీమంతం





**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, సెప్టెంబర్ 28:**పట్టణంలో శనివారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ సంక్షేమ కార్యక్రమాల్లో 60 మంది గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. మిషన్ వాత్సల్య పథకం కింద నిధులు విడుదలయ్యాయి. ఈ పథకంలో ఒక్కొక్కరికి నాలుగు వేల రూపాయలు చొప్పున ప్రతి నెల లబ్ధిదారునికి అందజేస్తారు. అంతే కాకుండా చిన్న పిల్లలకు అన్నప్రాస కార్యక్రమాలను కూడా ఎమ్మెల్యే శ్రీనివాస్, టిడిపి ఇంచార్జ్ బాబ్జి, బిజెపి ఇంచార్జ్ తాతాజీ కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలను నిర్వహించారు. అంగన్వాడి సిబ్బంది ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్స్ లో పెట్టిన ఆహార పదార్థాలను సమావేశం హాజరైన నాయకులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ అధికారులు ఆశా అంగనవాడి వర్కర్లు పాల్గొన్నారు.

## తిరుమల అపచారానికి పరిహారంగా కడియం శివాలయంలో ప్రత్యేక పూజలు.



**కడియం, పెన్ పవర్, సెప్టెంబర్ 28 :**తిరుమలలో శ్రీవారి లడ్డు ప్రసాదంలో జరిగిన అపచారానికి పరిహారంగా చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షలో భాగంగా, కడియం మండలం టిడిపి జనసేన బిజెపి కూటమి నాయకులు, హిందూ పరిషత్ పరిరక్షణ సమితి సభ్యులు మరియు ఆర్ఎస్ఎస్ సభ్యులు కడియం శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభిషేకాలు నిర్వహించిన అనంతరం శివాలయం నుండి శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధికి పాదయాత్రగా వెళ్లి అక్కడ కూడా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి ప్రసాదాన్ని భక్తులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వెలుగుబంటి నాని, ఆకుల శ్రీధర్, ముద్రగడ జమ్మి, నాగులపల్లి వీరబాబు, బొరుసు సుబ్రహ్మణ్యం, చిరుకూరి నాగేశ్వరరావు, గారపాటి తాతబ్బాయి, దామిశెట్టి నాగరాజు, చిక్కాల శ్రీను, దంగేటి ప్రసాద్, చల్లా పెద్దకాపు, శెట్టి సత్యనారాయణ, చిలుకూరి వెంకటేశ్వర్లు, తామెళ్ల అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా ఉండాలి



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, సెప్టెంబర్ 28:**నిరుపేదలకు ప్రతి ఒక్కరూ అండగా ఉండాలని వల్లి మోహన్ సేవా సంస్థ అధ్యక్షుడు పటాన్ వల్లి అన్నారు. తాడేపల్లిగూడెం మండలం ఎల్ అగ్రహారం ఇందిరమ్మ గృహాల వద్ద వల్లి మోహన్ సేవా సంస్థ కార్యాలయం వద్ద శనివారం పేదలకు నిత్యావసర సరుకులు 20 కేజీల బియ్యం పంపిణీ చేశారు. ప్రతివారం ఈ కార్యక్రమం చేపడుతున్నట్టు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు భాస్కరరావు, కార్యదర్శి గొల్లేరు మోహన్, కోశాధికారి మెంటే రాంబాబు, దాసరి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# వాగ్దానాలు అమలు చేస్తాం

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, సెప్టెంబర్ 28:**ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తామని స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాస్ అన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఐసిడిఎస్ సూపర్వైజర్ భవాని స్వాగతం ఉపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 60 మందికి సీమంతాలు చేస్తున్నామని వివరించారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తనవంతు సహాయంగా 30 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ప్రభుత్వం ఇచ్చే విధులు సరిపోని పరిస్థితి ఉందని దాతలు సహాయం చేయాలని కోరారు. పాత ప్రభుత్వంలో జరిగిన తప్పులు జరగకూడదని హెచ్చరించారు. 72 సంవత్సరాల వయసులో కూడా చంద్రబాబు వరదల్లో పర్యటించారని తెలిపారు గత సీఎం పర్యటన సమయములో పరదాలు కట్టేవారని చెట్లు నరికే వారిని వివరించారు. గతంలో తాను మున్సిపల్ చైర్మన్ గా ఉన్న సమయంలో ఇటువంటి సీమంతాలు నిర్వహించే వారమని తెలిపారు. తాము ఇచ్చిన వాగ్దానాలు క్రమేపి అమలు చేస్తామని చెప్పారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ తిరుపతి పర్యటనపై ఆయన మాట్లాడుతూ డిక్లరేషన్ అడిగితే విమర్శలు చేస్తున్నారని తెలిపారు. మక్కా వెళ్లాలంటే ముస్లింలు మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో గాని మున్సిపాలిటీలో గాని నిధులు లేవని స్పష్టం చేశారు గత ప్రభుత్వంలో రైతులకు ఇవ్వాల్సిన దాన్యం సొమ్ము 1650 కోట్ల రూపాయలు ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులు ఖాతాలో జమ చేసామని తెలిపారు. టిడిపి



నియోజకవర్గ ఇన్చార్జ్ బాబ్జి మాట్లాడుతూ మిషన్ వాత్సల్య పథకం కింద లబ్ధిదారులకు నాలుగు వేల రూపాయలు ఈ ప్రభుత్వం పంపిణీ చేస్తుందని తెలిపారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వం ఇచ్చే నిధులు సరిపోక ఎమ్మెల్యే 30 వేల రూపాయలు ఇచ్చారని ఇటువంటి మంచి ప్రభుత్వానికి మంచి ఎమ్మెల్యే దొరకడం ఈ నియోజకవర్గ ప్రజల చేసుకున్న అదృష్టమని తెలిపారు. బిజెపి ఇన్చార్జి తాతాజీ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అన్ని వస్తువుల పైన పన్నులు విధించారని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వంలో ఎవరికి ఎటువంటి డబ్బులు ఇవ్వవలసిన పనిలేదని స్పష్టం చేశారు. మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు మాట్లాడుతూ ఎమ్మెల్యే సలహాలు సూచనలు మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ విశ్వనాథ్, ఐసిడిఎస్ అధికారులు,కూటమి నాయకులు పాల్గొన్నారు.

# వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**- నేడు ఉచిత మాస్టర్ హార్ట్ చెకప్**

**నేడు ప్రపంచ గుండె దినోత్సవం**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 27 :**గుండెపై ప్రతి ఒక్కరూ సమగ్రమైన అవగాహన కలిగి ఉండడం మంచిదని పల్స్ హాస్పిటల్స్ యాజమాన్యం వైద్య నిపుణులు డాక్టర్ వంశీకృష్ణరాజు, డాక్టర్ లక్ష్మణ్ కొల్లూరి తెలిపారు. ఈనెల 29న ప్రపంచ గుండె దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక తిలక్ రోడ్ లోని డాక్టర్ గూడూరి శ్రీనివాస్ పాత హాస్పటల్లోని పల్స్ హాస్పిటల్స్ హార్ట్ ఇన్స్టిట్యూట్ అండ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా కార్డియాక్ క్యాంప్ తో పాటు పలు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఒక ప్రకటనలో తెలిపారు. పల్స్ హాస్పిటల్ హార్ట్ ఇన్స్టిట్యూట్ అండ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో పల్స్ హాస్పిటల్స్ వద్ద ఉచిత మెగా కార్డియాక్ క్యాంప్, ఉచిత మాస్టర్ హార్ట్ చెకప్ శిబిరం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు వైద్య పరీక్షలు ఉచితంగా పొందవచ్చని తెలిపారు. 2%ఎ% ఎకో, ఈసీజీ, ఆర్ బి ఎస్, బి పి, కార్డియాలజిస్ట్ కన్సల్టెంట్ ద్వారా నిర్వహించడం జరుగుతుందన్నారు. బీపీ, షుగర్, చాతి నొప్పి, గుండె దడ, ఆయాసం, కాళ్ల వాపులు ఉంటే 40 సంవత్సరాలు దాటిన దూమపానం, మద్యపానం అలవాటు కలిగిన గుండె సంబంధిత స్టంట్ గాని బైపాస్ సర్జరీ గాని చేయించుకున్న వారు, పుట్టుకతో వచ్చిన గుండె జబ్బులు ఉన్నవారు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోగవచ్చని కోరారు.

ప్రపంచ గుండె దినోత్సవాన్ని పరిష్కరించుకొని అవగాహన కోసం రోటరీ క్లబ్ ఆఫ్ రాజమహేంద్రవరం ఐకాన్ వారి సహకారంతో వాక్ ఫర్ హార్ట్ పేరిట స్థానిక తిలక్ రోడ్ లోని పల్స్ హాస్పిటల్ నుంచి ఐఎంఏ హాల్ వరకు గుండె కోసం నడక కార్యక్రమాన్ని ఉదయం 7 గంటల నుంచి 8 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, పల్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# వర్తకుల శ్రేయస్సు కోసమే చాంబర్ ఎన్నికలు ఏకగ్రీవం

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 28 :**వర్తకులు శ్రేయస్సు కోసం ప్రతిష్టాత్మక రాజమండ్రి చాంబర్ ఆఫ్ కామర్స్ పాలకవర్గం ఏకగ్రీవం అయ్యేందుకు కూటమి తరుపున తమ వంతు కృషి చేశామని, దీనికి మాజీ అధ్యక్షులు కూడా పెద్దమనసుతో సహకరించారని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) చెప్పారు. ఏకగ్రీవంగా ఎన్నికైన చాంబర్ పాలకవర్గం, కూటమి నాయకులతో కలిసి తిలక్ రోడ్డులోని తన కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మీడియాతో మాట్లాడారు. వర్తకుల ఎన్నికల్లో రాజకీయ జోక్యం అవసరంలేదని, అయితే రాజమండ్రిలో గత ఐదేళ్ళ కాలంలో దౌర్భాగ్యకర రాజకీయాలు నడిచాయని విమర్శించారు. వర్తకుల శ్రేయస్సు కోసం ఎన్డీయే కూటమి ఆలోచనచేస్తే చాంబర్ మాజీ అధ్యక్షులు పెద్ద మనసుతో ముందుకు వచ్చి పోటీ లేకుండా, చాంబర్ కు అనవసర ఎన్నికల ఖర్చు లేకుండా చూసేందుకు ఏకగ్రీవం అయ్యేలా సహకరించారని తెలిపారు. తవ్వా రాజా ప్యానెల్ ఏకగ్రీవంగా ఎన్నికవ్వడానికి అందరూ సహకరించారని సంతోషం వ్యక్తం చేశారు. ఉపాధ్యక్ష పదవికి ఎన్నిక తప్పదనిపించిందని, పోటీలో ఉన్న వ్యక్తితో మాట్లాడితే నామాట మీద గౌరవంతో పోటి నుంచి తప్పుకున్నారన్నారు. కూటమిపాత్ర పూర్తయిందని, ఇక తవ్వా రాజా ప్యానెల్ రాజకీయాలకు అతీతంగా, వర్తకుల అభివృద్ధి, శ్రేయస్సు కోసం చాంబర్ ను నడిపించి అందరి మన్ననలు పొందాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు సూచించారు. వర్తకులకు ఏ సమస్యవచ్చినా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళతానని హామీ ఇచ్చారు.జనసేన సిటీ ఇన్చార్జి అనుశ్రీ సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో పేరుగాంచిన రాజమండ్రి చాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికలు ఏకగ్రీవం కావడం ఆషామాషీ కాదని అయితే ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు దానిని సాధించారని అభినందనలు తెలిపారు. జనసేన, బీజేపీ కూడా సంతృప్తిగా ఉన్నాయన్నారు. రానున్న గోదావరి పుష్కరాల్లో వర్తకుల సేవలు రాజమండ్రికి చాల అవసరమని ఆయన అన్నారు. ఇకపై



రాజకీయాలకు సంబంధం లేకుండా ఏ సమస్య వచ్చినా వర్తకులే పరిష్కారించుకోవాలని అనుశ్రీ సత్యనారాయణ చెప్పారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొమ్ముల దత్తు మాట్లాడుతూ రాజమండ్రిలో ఇది నూతన ఒరవడి అని, ఏక గ్రీవానికి కృషి చేసిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసుకు, ఏకగ్రీవంగా ఎన్నికైన తవ్వా రాజా ప్యానెల్ కు అభినందనలు చెబుతున్నామన్నారు. జాంపేట కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు, రాజమండ్రి ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికలు ఏకగ్రీవం కావడం శుభ పరిణామమని, ఇకముందు కూడా అన్ని విషయాల్లో ఇలాగే ముందుకు వెళ్ళాలని దత్తు కోరారు. చాంబర్ నూతన అధ్యక్షుడు తవ్వా రాజా మాట్లాడుతూ సామరస్యంగా వ్యవహరించి ప్యానెల్ ఏకగ్రీవం కావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసుకు ధన్యవాదాలు తెలిపారు. మీడియా సమావేశంలో ఒంటెద్దు సూరిబాబు, ఇయ్యపు మురళీధర్, ఆకుల శ్రీనివాస్, తోట లక్ష్మినారాయణ (కన్నా), అల్లంకి నాగేశ్వరరావు (బి10), భేరూలాల్ జైన్, దొండపాటి జయసింహ, యెక్కల వీర నాగేశ్వరరావు, మండవల్లి సత్యనారాయణమూర్తి, కొండ్రెడ్డి సత్యనారాయణ మూర్తి, మునగ రమేష్, సలాది సుబ్రహ్మణ్యం, తాడి సత్యనారాయణ, ఇన్నమూరి ప్రదీప్, ఉప్పులూరి బ్రహ్మాజీ, పామర్ల వీర వెంకట సత్యనారాయణ మూర్తి, పులవర్తి వీర వెంకటేశ్వరరావు (వెంకటేష్), కుంచే దుర్గాప్రసాద్, కొల్లేపల్లి సుభాష్, గునిశెట్టి విజయ్ కిరణ్, పచ్చి గోళ్ళ సురేష్,కొయ్యాన కుమారి, గ్రంధి బ్రహ్మానందం(రాజా) పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ

**- ప్రతి సమస్య తెలుసుకుంటున్నాం.. పరిష్కరిస్తాం**

**- ప్రభుత్వాసుపత్రి సందర్శనలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 28 :**ప్రజల ఆరోగ్యం పట్ల తమ కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని, దానిలో భాగంగానే జిల్లా ప్రభుత్వాసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు తాము కృషి చేస్తున్నామని, అందు కోసమే ప్రతి 15 రోజులకు ఒకసారి ఆసుపత్రిని పరిశీలిస్తున్నామని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి ని శనివారం ఆయన సందర్శించారు. అనంతరం అక్కడికి వచ్చిన రోగులను కలుసుకుని వారి సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కరించారు. వివిధ ఆనారోగ్యాలతో వచ్చిన వారిని పలుకరించి వారి సమస్యలు తెలుసుకుని సంబంధిత వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఇక్కడ కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందుతుందని ప్రజలు విశ్వసిస్తారని అన్నారు. దాని అనుగుణంగానే రాజమండ్రి చుట్టు పక్కల ప్రాంతాల నుంచి నిత్యం వేల సంఖ్యలో వైద్యం కోసం ఈ ఆసుపత్రికి వస్తుంటారన్నారు. ఓపీ విషయంలో సర్వర్ లోపం కారణంగా కొద్దిగా జాప్యం జరుగుతోందని దానిని కూడా సరి చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. సర్వర్ పని చేయని పక్షంలో మాన్యువల్గా ఓపీ ఇస్తున్నారన్నారు. వైద్యం కోసం వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసే బాధ్యతను తాము ఎన్నికల నేపథ్యంలో ప్రకటించిన ఆరోగ్యకరమైన రాజమండ్రికి కోసం



తాము నిరంతరం కృషి చేస్తామన్నారు. ఆసుపత్రి ఆవరణలో జరుగుతున్న నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసి వాటిని అందుబాటులోకి తీసుకువచ్చేలా చూస్తామన్నారు. ఆరోగ్యకర రాజమండ్రిలో భాగంగా మొదటి అడుగుగా నగరంలోని డ్రైనేజీ వ్యవస్థను ప్రక్షాళన చేశామన్నారు. తరువాత ప్రజలకు అత్యవసరమైన వైద్యంపై దృష్టి పెట్టామన్నారు. ఆసుపత్రి స్కానింగ్ మెషిన్లను కూడా అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. తమ ఎన్డీయే కూటమి సంకల్పం కూడా ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమేనని అన్నారు. ఏది ఏమైనా ఈ ప్రభుత్వం ప్రజల విశ్వాసం, నమ్మకంతో ఏర్పడిరదని, వారి నమ్మకాన్ని, విశ్వాసాన్ని వమ్ము చేయకుండా మంచి పాలన అందిస్తుందన్నారు. ఆరోగ్యకరమైన రాజమహేంద్రవరం కోసం తాము కృషి చేస్తున్నామన్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు ఆయన వెంట ఉన్నారు.

# 187 కేజీల గంజాయి స్వాధీనం

## ముగ్గురు మహిళలతో సహా నలుగురు అరెస్టు

**గంగవరం ,పెన్ పవర్, సెప్టెంబర్ 28:**గంగవరం గ్రామ శివారులో వాహనాలు తనిఖీ చేపట్టగా గంజాయి తరలిస్తున్న వాహనాన్ని నలుగురు వ్యక్తులను అదుపులో కి తీసుకున్నట్లు గంగవరం ఎస్ఐ డిభూషణం తెలిపారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. గంజాయి తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో శనివారం ఉదయం గంగవరం గ్రామ శివారులోని నెమలి చెట్టు వద్ద వాహనాలు తనిఖీ చేపట్టగా టాటా ఏసీ వాహనం ఏపీ 03టి సి4865 వాహనంలో గంజాయి ఉన్నట్లు గుర్తించారు. గంగవరం తాహసిల్దార్ శ్రీనివాసరావు సమక్షంలో పంచనామా నిర్వహించగా 187 కేజీల గంజాయి ఉనట్లు గుర్తించారు. దీని విలువ సుమారు తొమ్మిది లక్షల 35000 ఉంటుందని అని తెలిపారు. వాహనంలో ఉన్న ముగ్గురు మహిళలు ఒక వ్యక్తిని అదుపు తీసుకోవడం జరిగిందని వీరు చిత్తూరు జిల్లా పుంగనూరు కు చెందిన పూల వెంకటమ్మ, మల్లం రాజమ్మ ,ఆవుల రవి, కస్తి నాగభూషణం తను రంపచోడవరం కోర్టులో హాజరు పరచడం జరిగిందన్నారు గంగవరం ఎస్ఐ భూషణం కేసు నమోదు చేయగా అడ్డతీగల సీఐ నరసింహా మూర్తి దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.



# సర్వేనెంబర్ 23 గల భూమి మాదంటే మాది అంటున్న ఫారెస్ట్ అండ్ రెవెన్యూ

**-సెటిల్మెంట్ పట్టాను 1977 సంవత్సరంలోనే గిరిజన రైతులకు ఇచ్చిన ప్రభుత్వం**

**-సాగు చేసుకోవద్దు అంటున్న ఫారెస్ట్**

**కూనవరం,పెన్ పవర్,సెప్టెంబర్ 28.**మండలంలోని చూచిరేవుల గూడెం గ్రామస్తులు పైడిగూడెం గ్రామంలో సర్వేనెంబర్ 23 గల భూములలో గిరిజన రైతులు వ్యవసాయం చేసుకుంటున్నారు. పైడిగూడెం గ్రామంలో సర్వేనెంబర్ 23 కు చెందిన భూమికి 1977 సంవత్సరంలోనే గిరిజన రైతులకు వ్యవసాయం సాగు చేసుకొనుటకు ప్రభుత్వం ఆనాడు సెటిల్మెంట్ పట్టాను ఇచ్చారని మాజీ ఎంపీపీ పొడియం అప్పారావు అన్నారు.ఆనాటి నుండి సాగు చేసుకుంటున్నారని అన్నారు.సర్వేనెంబర్ 23 కు సంబంధించి 554.7 సెంట్లు భూమి సాగులో ఉంది.రెవెన్యూ రికార్డు ప్రకారం 23 సర్వేనెంబర్ సంబంధించిన భూమి మాదని రెవెన్యూ అధికారులు,ఫారెస్ట్ రికార్డు ప్రకారం 23 సర్వేనెంబర్ మాదని ఫారెస్ట్ అధికారులు అంటున్నారని రైతులు తెలిపారు.ఫారెస్ట్ అధికారులు మాత్రం ఆ భూమి మాదని సాగు చేసుకోవడానికి వీలు లేదని గిరిజన రైతులను సాగు చేసుకోకుండా అడ్డుపడుతున్నారని తెలిపారు.ఆనాటి నుండి సాగు చేసుకుంటున్నా మమ్ములను ఎవరు వ్యవసాయం చేసుకోవద్దని ఫారెస్ట్ అధికారులు ఎవరు అడ్డు పడలేదని ఇప్పుడున్న అధికారి మాత్రం వ్యవసాయం చేసుకోనివ్వటానికి వీలులేదని ఆ భూమి ఫారెస్ట్ భూమని,ఫారెస్ట్ కు సంబంధించిన భూమిలో ఎలా వ్యవసాయం చేస్తారని అంటున్నారని గిరిజన రైతులు ఆవేదన చెందుతున్నారు.1977 సంవత్సరంలోనే సర్వేనెంబర్ 23 కు సంబంధించిన భూమికి ప్రభుత్వం సెటిల్మెంట్ పట్టాలు ఇచ్చిందని,ఆనాటి నుండి సాగు చేసుకుంటున్నాం అన్న గిరిజన రైతులు తెలిపారు.






# లింగంపర్తి హై స్కూల్ ఆకస్మిక తనిఖీ చేసిన డిఈఓ.







**ఏలేశ్వరం, పెన్ పవర్, సెప్టెంబర్ 28:** మండల పరిధిలోని లింగంపర్తి హై స్కూల్ ను కాకినాడ జిల్లా విద్యాశాఖ అధికారి పిల్లి రమేష్ శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. లింగంపర్తి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను సందర్శించిన డీఈవో 3 నుండి 10వ తరగతి వరకు తరగతులు పరిశిలించి పిల్లల పఠనా సామర్థ్యాలను,వర్క్ బుక్స్ , నోట్ బుక్స్ పరిశీలించారు. వెనుకబడిన విద్యార్థులకు రెమిడియల్ తరగతులు నిర్వహించాలని టీచర్స్ ను ఆదేశించారు. అనంతరం మధ్యాన్న భోజనం పరిశీలించి రుచి చూడడం జరిగింది.విద్యార్థులు అందరు మధ్యాహ్నం భోజనం చూడాలని టీచర్స్ నీ ఆదేశించారు. ఉపాధ్యాయులకు స్టాఫ్ మీటింగ్ నిర్వహించి 10వ తరగతి లో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణతకు కృషి చేయాలి అన్నారు. ప్రతి విద్యార్థి వారి తరగతి సామర్థ్యాలు సాధించే లా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఇ ఓ-1 బి. అబ్బాయి , ఎం ఇఓ 2 కె. వరలక్ష్మి ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. సునీత , స్కూల్ ఉపాధ్యాయులు, సి ఆర్ పి టి. రామకృష్ణ పాల్గొన్నారు.

# తిరుపతి లడ్డు ప్రసాదాన్ని అపవిత్రం చేసిన కూటమి ప్రభుత్వం

## -వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు ప్రదర్శన చేసి పూజలు నిర్వహించిన వైసిపి నాయకులు

**కూనవరం,పెన్ పవర్, సెప్టెంబర్ 28.** తిరుపతి లడ్డు ప్రసాదాన్ని అపవిత్రం చేసిన కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని కూనవరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కూనవరం సెంటర్ నుండి వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు ప్రదర్శన చేసి పూజలు నిర్వహించారు.అనంతరం జరిగిన సమావేశంలో ఎంపీపీ పాయం రంగమ్మ,జడ్పిటిసి గుజ్జ విజయ,వైసిపి రాష్ట్ర నాయకులు ఆవుల మరియ దాసు,వైసీపీ మండల కన్వీనర్ ఆలూరి కోటయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలను పక్కదారి పట్టించడానికే పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం పై తప్పుడు ఆరోపణలు చేస్తుందని విమర్శించారు. తిరుమల తిరుపతి దేవస్థానం పుట్టిన దగ్గర నుండి నెయ్యి క్వాలిటీ టెస్ట్ నిర్వహించేది మైసూర్ లినే ఇప్పుడు కొత్తగా గుజరాత్ కు నెయ్యి టెస్ట్ కు పంపటంలో ఆంతర్యం ఏమిటో ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.టీటీడీ ఈవో కొండలరావు తిరుమల తిరుపతి దేవస్థానానికి పంపిణీ చేసే నెయ్యిలో ఎటువంటి కల్తీ లేదని సర్టిఫై చేశామని, ఇప్పుడు ప్రభుత్వం మాటలకు తలొగ్గి తప్పుడు నివేదికలు ఇవ్వటం సరికాదన్నారు. ప్రభుత్వం ఇటువంటి తప్పుడు ప్రచారాలను మానుకుని సూపర్ సిక్స్ పథకాలుపై దృష్టి సారించాలని హితువు పలికారు. ప్రజలను సూపర్ సిక్స్ నుండి దారి మళ్లించడానికి పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం పై తప్పుడు ప్రచారాలు చేసి ప్రజలను దారి మళ్లించే పనిలో పడ్డారని అన్నారు. ప్రజలు ప్రభుత్వం చేసే ప్రతి పనిని ప్రజలు గమనిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో దీకొండ గంగాధర్,ఆరవ వెంకట రామారావు,ఇంటి పూర్ణయ్య,గుజ్జ బాబు, కొండలరావు,భర్త మూర్తి, సర్పంచులు కారం పార్వతి, సున్నం అభిరాం,తెల్లం నిరోష, కట్టం లక్ష్మి,కొమ్మని సునీత కొమ్మని మోహన్ రావు, మేడిది నాగేంద్ర,మంద వెంకన్న,బొడ్డు శ్రీను,బత్తుల వెంకటేష్,నోము సత్యనారాయణ,నందికొండ సత్యనారాయణ,మునాఫ్ పాల్గొన్నారు.



# పల్లపు వీధి రామాలయం వద్ద మహా అన్నదాన కార్యక్రమం.





**ఏలేశ్వరం, పెన్ పవర్, సెప్టెంబర్ 28:** వల్లపు వీధి రామాలయం వద్ద శ్రీ వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శనివారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గణపతి నవరాత్రి ఉత్సవాల లో భాగంగా అంగరంగ వైభవంగా ఉత్సవాలు నిర్వహించిన శ్రీ వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించి, ఉత్సవాల్లో ప్రతిరోజు పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ వరసిద్ధి వినాయకుని శోభాయాత్ర ఘనంగా నిర్వహించి, నిమజ్జన కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. బిజెపి నాయకుడు పైల సుభాష్ చంద్రబోస్, శిడగం కన్నారావు నాయకుల ప్రోత్సాహంతో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వల్లపు వీధి రామాలయం శ్రీ వర సిద్ధి వినాయక ఉత్సవ మండపం వద్ద సుమారు 5000 మంది కి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# అమ్మవారి ఆలయం వద్ద ముహూర్తం రాట



**కాకినాడ. పెన్ పవర్ సెప్టెంబర్ 28 :**స్థానిక గాంధీనగర్ రైతు బజారు వద్ద వేంచెసి ఉన్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో దసరా ఉత్సవాలను పురస్కరించుకుని శనివారం ఏకాదశి సందర్భంగా ముహూర్తం రాటను వేశారు ఈ ఆలయ పుజారి శేషు మాట్లాడుతూ ఈ ఏడాది దసరా ఉత్సవాలు 3 తేదీన ప్రారంభం కానున్న నేపథ్యంలో ముందుగా ఆలయం అలంకరణ చేయాలని ఈరోజు ముహూర్తం రాట వేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దండు మహంతి లక్ష్మణరావు, నాగేశ్వరరావు,శంకర,కవికొండల భీమశంకర్,నారాయణ,కుమార్, వాసిరెడ్డి కుమార్,గుండు శ్రీనివాసరావు,కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

# మెప్మా ఆధ్వర్యంలో పౌష్టికాహార మాసోత్సవాలు



**కాకినాడ.పెన్ పవర్ సెప్టెంబర్ 28 :**కాకినాడ నగరపాలక సంస్థ మెప్మా ఆధ్వర్యంలో పౌష్టికాహార మాసోత్సవాల కార్యక్రమం శనివారం స్థానిక భానుగుడి సెంటర్లోని పాత మీ సేవలో మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.ప్రియంవద ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్వయం సహాయక సంఘ సభ్యులు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉండే ఆహార పదార్థాలు తయారు చేసి,సుమారు 50 రకాల వంటకాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో టీపీఆర్వో కె. శైలజ, సిటీ మిషన్ మేనేజర్ డి.వెంకట్రాజు,కమ్యూనిటీ ఆర్గనైజర్లు,ఆర్పీలు,స్వయం సహాయక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# వరద బాధితుల సహాయార్థం 1.5 లక్షల వితరణ



**కాకినాడ. పెన్ పవర్ సెప్టెంబర్ 28 :**వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయనిధికి పైడా వెంకటనారాయణ ట్రస్ట్, పైడా చౌల్ట్రీ నుండి 1.5 లక్షల రూపాయల చెక్ ను కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబుకి అందజేసిన పైడా వెంకటనారాయణ 1 లక్షల చెక్ ను శాసనసభ్యులు వనమాడి కొండబాబుకి అందచేసిన శ్రియ జ్యువెలర్స్ అధినేత విశ్వేశ్వరరావు ఈ కార్యక్రమంలో పైడా శ్రీనివాస్, పైడా రామకృష్ణ, పైడా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# చరిత్రకారులను నేటి యువతకు తెలియ పరచడం మనందరి బాధ్యత.





**ఏలేశ్వరం, పెన్ పవర్, సెప్టెంబర్ 28:** సూజాన్ని చైతన్య పరిచే చరిత్ర కారుల గూర్చి నేటి యువతకు తెలియ పరచడం మనందరి బాధ్యతని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి సునీత అన్నారు. స్వతంత్ర సమరయోధు భగత్ సింగ్, గుర్రం జాషువా ల జయంతిని డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ మాట్లాడుతూ స్వతంత్ర పోరాటంలో దేశం కోసం ప్రాణ త్యాగ చేసిన భగత్ సింగ్ జీవితం ఆదర్శమైందన్నారు. అలాగే ఆధునిక తెలుగు కవుల్లో గుర్రం జాషువా తెలుగు భాషకు వన్నెతెచ్చిన మహనీయుడు అన్నారు. సమాజంలో ఉన్న చెడును తన రచనల ద్వారా చేసిన విమర్శలు సామాన్య ప్రజానీకన్ని సైతం ఆలోచింపచేసేవిగా ఉండేవన్నారు. విప్లవ కవుల్లో గుర్రం జాషువా తొలి తరానికి చెందినవాడు అన్నారు. తొలుత భగత్ సింగ్, గుర్రం జాషువా చిత్రపటాలకు పూలమాలలు వేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ డి చెన్నారావు, ఎన్ ఎస్ ఎస్ పి ఓ డాక్టర్ ప్రయాగమూర్తి, అధ్యాపకులు కె వెంకటేశ్వరరావు, వి.రామారావు, కె. సురేష్, డాక్టర్ ఎస్ కె మదీనా, శ్రీలక్ష్మి, వి. వి.ఎస్ ప్రసాదు కుమార్, రొజులీనా, పుష్ప , విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా శనేశ్వర స్వామి కి తైలాభిషేకములు





**కొత్తపేట, పెన్ పవర్ సెప్టెంబరు28**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట మండలం, మందపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మందేశ్వర స్వామి వారి దేవస్థానం నందుశనివారం ఘనంగా తైలాభిషేకములునిర్వహించారు. ఈనేపథ్యంలో తైలాభిషేకములు ద్వారా రూ.1,23,895రూపాయలు,అన్న ప్రసాదం విరాళాలుగా రూ.37,208రూపాయలు మొత్తం వెరసి రూ.1,61,103 రూపాయలు ఆదాయం వచ్చిందని సహాయ కమిషనర్ ,కార్యనిర్వహణాధికారి కె. విజయ లక్ష్మితెలిపారు.

## అంగన్వాడి ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

**పెనుమంట్ర, పెన్ పవర్, సెప్టెంబర్ 28:**పెనుమంట్ర ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో పలు అంగన్వాడీ ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐసిడిఎస్ సిడిపివో కృష్ణకుమారి తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం మల్లిపూడి-ఎస్సి, పెనుగొండ మండలం జిలం చెరువు-ఒపెన్, కట్టవారిపాలెం మినీ అంగన్వాడి కేంద్రం నడిపూడి-బిసి బి, ఆలమూరు-03-ఎస్సి, ములపర్రు-03 ఓపెన్, ఆచంట చిన్న పేట- ఎస్సీ , కొనబోతుల గుంట (ఆచంట)-ఎస్ సి ఖాళీగా ఉన్నవి. ఈ పోస్టులకు వచ్చేనెల 5వ తారీఖు సాయంత్రం ఐదు గంటల లోపు దరఖాస్తు చేసుకోవాలి. పోస్టులకు అర్హతలు, ఇతర సమాచారానికి అర్హులైన అభ్యర్థులు ఐసిడిఎస్ కార్యాలయాన్ని సంప్రదించగలరు.

## ఘనంగా గుర్రం జాషువా భగత్ సింగ్ జన్మదిన వేడుకలు




**పెనుమంట్ర, పెన్ పవర్, సెప్టెంబర్ 28:**ఆచంట మండలం ఆచంట వేమవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు గుర్రం జాషువ 130వ జయంతి మహోత్సవము, దేశ స్వాతంత్ర సమరయోధుడు, దేశభక్తుడు భగత్ సింగ్ జయంతిని ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు కట్టా మల్లికార్జున శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరిగింది.ముఖ్య అతిథిగా పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ గుత్తుల చిరంజీవి చిత్రపటాలకు పుష్పమాల అలంకరించిన అనంతరం మాట్లాడుతూ సమాజంలోని అసమానతులను తొలగించడానికి అక్షరాలను ఆయుధాలుగా చేసుకుని ఆనాటి కుల వ్యవస్థను గూర్చి జాషువా రాసిన గబ్బిలం ఖండకావ్యం చారిత్రాత్మకమైనదని కొనియాడారు. విద్యార్థులు కులమతాలు లేని భావి భారత సమాజాన్ని నిర్మించడానికి ఇప్పటి నుంచే కృషి చేయాలని అన్నారు.పీడిత భారతదేశాన్ని ఆంగ్లేయుల చేత నుండి విడిపించాలని ప్రాణత్యాగం చేసిన భగత్ సింగ్ స్ఫూర్తి విద్యార్థులు అలవర్చుకుని జాతీయ సమైక్యతకు కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సెక్రటరీ ఈడీవి ప్రసాద్, చల్ల సుజాత, మాతా మహాలక్ష్మి, ఎం సూర్యనారాయణ మూర్తి, నాగభూషణం పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన బండి ప్రసాద్ మాస్టర్ పలువురు కుఅభినందనలు తెలియజేశారు.

## పంట పొలాలను సందర్శించిన జేసి చిన్న రాముడు



**కొవ్వూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 28:**తూర్పుగోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ చిన్న రాముడు కొవ్వూరు మండలంలోని నందమూరు, వాడపల్లి గ్రామాల్లోని పంట పొలాలను శనివారం సందర్శించడం జరిగింది. సందర్శనలో భాగంగా ఈ పంట నమోదును పరిశీలించారు. వ్యవసాయ శాఖ అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జేఎన్టీయూలో ముగిసిన వర్క్ షాప్





**కాకినాడ.పెన్ పవర్ సెప్టెంబర్ 28 :**జెఎన్టియుకె యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కాకినాడ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం సెమినార్ హాలు నందు ఏఐసిటిఈ ప్రాయోజితంతో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ' అడ్వాన్సెస్ ఇన్ మెటీరియల్స్, మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెసస్ " అనే అంశంపై మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న వర్క్ షాప్ శనివారం సాయంత్రంతో ముగిసింది . వర్క్ షాప్ ముగింపు కార్యక్రమానికి హైదరాబాద్ లోని మాజీ డైరెక్టర్ ఎన్టి వరంగల్ ప్రొఫెసర్ డా.జి.మధుసూదనరెడ్డి ముఖ్యఅతిధిగా విచ్చేయగా గౌరవ అతిథులుగా యుస్ వైస్ ప్రిన్సిపాల్ ( అడ్మినిస్ట్రేషన్ ) ప్రొ . ఎం.స్వరూపారాణి , వైస్ ప్రిన్సిపాల్ ( అకడమిక్స్ ) ప్రొ.జివిఎస్ఆర్ , దీక్షితులు విచ్చేశారు . మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డా.డి. లింగరాజు కార్యక్రమానికి అధ్యక్షత వహించగా డా.వి.జయప్రసాద్ సమన్వయకర్తగాను , డా.వి. కళ్యాణ మనోహర్ సహ - సమన్వయకర్తగా వ్యవహరించారు .ఈ సందర్భంగా ముఖ్యఅతిథి డా.జి.మధుసూదనరెడ్డి క్షిపణులు,రక్షణ విభాగం,నానో టెక్నాలజీ ,ఏరోస్పేస్ తదితర రంగాలలో మెటీరియల్స్ ను ఏవిధంగా వినియోగించడం జరుగుతుందో వివరించారు . మెటీరియల్స్, మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కు సంబంధించి అనేక అంశాల పట్ల మూడు రోజుల పాటు పర్సన్లు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో ఇటువంటి వర్క్ షాప్ లను మరిన్ని చేపట్టాలని నిర్వాహకులకు సూచించారు . ప్రస్తుత సాంకేతిక యుగంలో విద్యార్థులు మెరుగైన ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలంటే అధ్యాపకులు శోధనలో వినూత్న పద్ధతులను అవలంభించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఇటువంటి వర్క్ ష్ల ద్వారా అధ్యాపకులలో పోటీతత్వం పెంపొందుతుందన్నారు.వైస్ ప్రిన్సిపాల్ ( అడ్మినిస్ట్రేషన్ )ప్రొ. ఎం.స్వరూపారాణి మాట్లాడుతూ స్థానిక భాషలలో ఇటువంటి నిర్వహించడం వలన విద్యార్థుల నుండి అధ్యాపకుల వరకు అందరికీ సులభరీతిలో అర్థమవుతుందన్నారు . మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడంతో ఎల్లప్పుడు ముందుంటుందన్నారు .వైస్ ప్రిన్సిపాల్ ( అకడమిక్స్ ) ప్రొ.జివిఎస్ఆర్ . దీక్షితులు మాట్లాడుతూ యుసిషన్ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం పరిశోధనాభివృద్ధిలో ముందుందన్నారు . మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ అనేది ఇంజనీరింగ్ లో కీలకపాత్ర పోషిస్తుందన్నారు.ఈ వర్క్ షాప్ ను సద్వినియోగపర్చుకున్న అందరికీ ఆయన అభినందనలు తెలియజేశారు .అనంతరం వర్క్ షాప్ , నకు హాజరైన అధ్యాపకులకు , రీసెర్చ్ స్కాలర్లకు , ఎంటెక్ విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎటి వరంగల్ నుండి ప్రొ.ఎన్.కిషోర్ బాబు , ప్రొ.టి. మహేష్ కుమార్ , జెఎన్ యుకె డైరెక్టర్లు , విభాగాధిపతులు , కీసోర్స్పర్సన్ ,జెఎన్ టియుడె మరియు అనుబంధ కళాశాలల అధ్యాపకులు ,రీసెర్చ్ స్కాలర్లు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చెంజెస్ సంస్థ సేవలు అభినందనీయం

## సర్పంచ్ చోడిశెట్టి వెంకటరమణ




**కాకినాడ.పెన్ పవర్ సెప్టెంబర్ 28 :**హెచ్ ఐ వి, ఎయిడ్స్ రహిత సమాజానికి మేలైన సేవలు అందజే స్తూ ప్రజలలో చైతన్యం నింపుతున్న చెంజెస్ సంస్థ సేవలు అభినందనీయమని సామర్లకోట మండలం గొంచాల గ్రామ సర్పంచ్ చోడిశెట్టి వెంకటరమణ ప్రశంసించారు.సమాజాన్ని పట్టిపీడిస్తున్న హెచ్.ఐ.వి, ఎయిడ్స్ మహమ్మారిని అంతమొందించే కార్యక్రమం లో భాగంగా మెరుగైన సమాజం కోసం మెలైన సేవలు అందిస్తూ ప్రజలను చైతన్య స్ఫూర్తితో మేల్కొలుపుతున్న చెంజెస్ సంస్థ సేవలు అభినందనీయమని సర్పంచ్ వెంకట రమణ పేర్కొన్నారు.శనివారం గొంచాల గ్రామ సచివాలయం లో చేంజెస్ కమ్యూనిటీ హెల్త్ అవేర్నెస్ అండ్ నేచరల్ గ్రీన్ ఎన్విరానల్మెంట్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ పుష్ప కుమారి పర్యవేక్షణ లో చేంజ్ స్ ప్రాజెక్టు మేనేజర్ డి.దుర్గ భవాని ఆధ్వర్యంలో హెచ్.ఐ.వి, ఎయిడ్స్ పై అవగాహనా కార్యక్రమం నిర్వహించ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ వెంకట రమణ మాట్లాడుతూ ఎయిడ్స్ భయంకరమైన రుగ్మత అని భయపడే రోజులు పోయాయని చెంజెస్ సంస్థ ఈ వ్యాధి భారిన పడిన అనేక మందికి ఇటువంటి అవగాహనా కార్యక్రమాలు ద్వారా ఆత్మ స్థైర్యం నింపి సమాజాన్ని కాపాడుతున్నారని తెలిపారు.ఇందుకు గాను చెంజెస్ ప్రాజెక్టు మేనేజర్ దుర్గాభవాణి సేవలు అభినందించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందాన్నారు. ఈ సందర్భంగా చెంజెస్ ప్రాజెక్టు మేనేజర్ దుర్గా భవాని మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ పర్యవేక్షణలో హైరిస్క్ ఏరియాలో లైంగిక ఆరోగ్యం పట్ల అవగాహన నిగ్రహ శక్తి ఏ విధంగా పెంపొందించుకోవాలోఅనే అంశాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు.ఏయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మించడంలో ప్రతి ఒక్క మహిళ పాత్ర ఎంతైనా ఉందని ప్రాజెక్ట్ మేనేజర్ దుర్గ భవానితెలిపారు. కమ్యూనిటీ సభ్యులకు హెచ్ఐవి ఎయిడ్స్ ఏ విధంగా వ్యాపిస్తుంది నివారణ మార్గాలు,హెచ్ఐవి ఎయిడ్స్ పట్ల ఉన్న అపోహలు, హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధికి ఉన్న చికిత్స విధానాలు, హెచ్ఐవి ఎయిడ్స్ విషయంలో తెలుసుకోవడానికి ఉన్న నేషనల్ టోల్ ఫ్రీ నెంబర్1097 గురించి వివరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేంజెస్ కమ్యూనిటీ సభ్యులు,ముమ్మిడి సూరిబాబు, సచివాలయం సిబ్బంది, ఆశవర్కర్స్,చేంజెస్ సిబ్బంది సరోజ,సుశీల తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడపడమే కూటమి ప్రభుత్వం ధ్యేయం





## సిటీ శాసన సభ్యులు వనమాడి కొండబాబు

**కాకినాడ.పెన్ పవర్ సెప్టెంబర్ 28 :**ఆంధ్ర రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడపడమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శనివారం రేచర్ల పేట నందు 4, 5, 6, 7, 8, 33 డివిజన్ల సంబంధించి ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ మెగా డిఎస్సీ నియామకం, అన్నా క్యాంటీన్లు ప్రారంభం, పింఛను పెంపు, ల్యాండ్ టైటిలింగ్ రద్దు, వరద బాధిత కుటుంబాలను ఆదుకోవడం లాంటివి ప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లోనే ముఖ్యమంత్రి చంద్రబాబు దిగ్విజయంగా పరిపాలనకు నిదర్శనమని, ప్రజల భవిష్యత్తుకు భరోసా కల్పించి ఆర్థికంగా అభివృద్ధి చేసే జీవన ప్రమాణాలు పెంచేందుకు కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని, రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలు కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని, గత వైసిపి పాలనలో జగన్మోహన్ రెడ్డికి ఒక్క ఛాన్స్ ఇవ్వడంతో రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను సర్వనాశనం చేశారని మండిపడ్డారు. వైసిపి ప్రభుత్వం అస్తవ్యస్త పాలనతో గాడి తప్పిన రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడపడమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని, రాష్ట్ర సర్వతోముఖాభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ఇది మంచి ప్రభుత్వంగా ప్రజల మనసులు చూరగొంటుందని, వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వం సాధించిన ప్రగతిని ప్రజలకు కొండబాబు వివరించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ అధికారులు కూటమి నాయకులు మల్లిపూడి వీరు, రహీమ్,పోలిపల్లి జగన్, అంబటి చిన్న, గుజ్జు సూర్యావతి లక్ష్మణరావు, మమతా శ్రీనివాస్, సీకోటి అప్పలకొండ, సంగిశెట్టి అశోక్, బంగా నాగరాజు, వానపల్లి పోలీసు, ఏడిద కృష్ణ, కొల్లు కుమారి, వడిసెల దానమ్మ, వీరంరెడ్డి వెంకటలక్ష్మి, ఓం నమశ్శివాయ, బొచ్చా దాసు, చిట్నీడి ధారా ప్రసాద్, వీరంరెడ్డి శ్రీనివాస్, పి.దయామణి,వానపల్లి జ్యోతి, బొడ్డిపల్లి నాని, బత్తుల భవాని,బత్తిన ఉమాదేవి, లక్ష్మణరావు, బొంతు సత్యనారాయణ ప్రసాద్, ఏడిద శ్రీను,నాగేంద్ర కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లు డ్రైనేజీలు నిర్మించాలి కమిషనర్ రామచంద్రా రెడ్డి



**పెనుమంట్ర, పెన్ పవర్, సెప్టెంబర్ 28:**భీమవరం పట్టణం ఏడవ వార్డును మున్సిపల్ కమిషనర్ కె. రామచంద్ర రెడ్డి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వార్డు పరిధిలోగల లోతట్టు ప్రాంతాలను తక్షణమే రైజ్ చేసి డ్రైనేజీలు, రోడ్లు నిర్మించాలని ఆదేశించారు. అదేవిధంగా ఎప్పటికప్పుడు సిల్ట్ తొలగించేందుకు గ్యాంగ్ వర్క్ పెట్టి చేయాలని అన్నారు. వార్డు ప్రజలకు నెలాఖరకు పెన్షన్ సకాలంలో అందే విధముగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ రవితేజ, వార్డు సచివాల సిబ్బంది వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

## వెంకన్న సన్నిధిలో ప్రత్యేక పూజలు



**గోపాలపురం,పెన్ పవర్,సెప్టెంబర్ 28.** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు ఆ పార్టీ నాయకులు శనివారం దేవరపల్లిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తమ ప్రభుత్వ హయాంలో ఆలయాల పవిత్రతను ఎంతో కాపాడమన్నారు.తామంతా భగవంతునిపై భయభక్తులు కలిగి ఉన్నామన్నారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కెవికె దుర్గారావు,జి.జనార్దన్ రావు,వెలగా శ్రీరామమూర్తి,కడిమి రాజు తదితరులు పాల్గొన్నారు.

# గుంతులు,గుంతలుగా మారిన రహదారులు




**వి.ఆర్.పురం పెన్.పవర్.సెప్టెంబర్.28** పెద్దమట్టపల్లి,నుండి తెల్లవారిగూడెం,నర్సింగపేట,వరకు రహదారి వేయాలని, తెల్లవారిగూడెం గ్రామానికి త్రీఫేస్, విద్యుత్తు,లైను ఇవ్వాలని, తునికాకు సేకరించిన,కార్మికులకు, పెండింగ్,లో ఉన్న తునికాకు, బోనస్,ఇవ్వాలని,ఉపాధి హామీ పని దినాలు రెండువందల రోజులు పెంచి,ఆరువందల రూపాయలు రోజువారి కూలి ఇవ్వాలని, శనివారం సి.పి.ఎం.పార్టీ మండల కార్యదర్శి సోయం చిన్నబాబు ,శ్రీరామగిరి సర్పంచ్,పులి సంతోష్,కుమార్,గ్రామశాఖ కార్యదర్శి, తెల్లం కన్నారావు, ప్రభుత్వాన్ని డిమాండ్,చేశారు. గుంతలు, గుంతలుగా మారిన రహదారులు,నానా ఇబ్బందులు పడుతున్న ప్రజలు వాహనదారులు,రహదారులు ఏర్పాటు చేయండి.

సిపిఎం పార్టీ గ్రామ శాఖ మహాసభ నిర్వహించారు.మహాసభ సమావేశంలో సి.పి.ఎం.నాయకులు మాట్లాడుతూ పెద్దమట్టపెల్లి నుండి తెల్లవారిగూడెం వరకు రహదారి తవ్వించి వదిలేశారని, ఆరుసంవత్సరాలు అయినది.ఇంత వరకు ఏ ప్రభుత్వం రహదారి విషయం పట్టించుకోవడం లేదని,తెల్లవారిగూడెం,మీడియం వారి గుంపు నుండి మట్టి రహదారి మంజూరు చేయాలని,తెల్లం నాగేశ్వరరావు, గృహము నుండి చెరువు వరకు సి.సి.రహదారి సోంది వారి గుంపు నుండి సి.సి.రహదారి మంజూరు చేయాలని, రహదారులు పనులు వెంటనే ప్రారంభించాలని,రహదారులు గుంతలు,గుంతలుగా ఏర్పాడి,ప్రమాదాలు జరుగు తున్నాయని,మండలానికి వాహనదారులు,గ్రామాల ప్రజలు రావాలంటే నానా ఇబ్బందులు,పడుతున్నారని,ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలలో గిరిజనులు సాగు చేసుకున్న అసైన్మెంట్ భూములకు నేటికీ పట్టాలు కూడా ఇవ్వలేదని,తక్షణమే పట్టాలు మంజూరు చేయాలని,ఇవ్వని,యెడల సి.పి.ఎం. ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని, హెచ్చరించారు.ఈ మహాసభలో నూతన శాఖ కార్యదర్శిగా తెల్లం కన్నారావు,ఎన్నుకోవడం జరిగిందని,ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మహాసభలో సిపిఎం మండల నాయకులు మండల నాయకులు,సర్పంచ్ సవలం మారయ్య,కమ్మ చిచ్చు సత్యనారాయణ,సభ్యులు మాజీ సర్పంచ్ తెల్లం కన్నమ్మ, సోడి రాజయ్య,వేటి చందర్రావు,సోడి బుల్లెమ్మ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తాళ్లూరు మఠంలో మోకాళ్లపై దీక్ష చేపట్టిన తుమ్మలపల్లి రమేష్





## దీక్ష విరమింపజేసిన కాకినాడ ఎంపీ

**జగ్గంపేట, పెన్ పవర్, సెప్టెంబర్ 28 :** తిరుపతి లడ్డూ అపవిత్రతకు కారణమైన జగన్మోహన్ రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ డిమాండ్ చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుగా గండేపల్లి మండలం తాళ్లూరు మఠంలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద శనివారం జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ దీక్షలో కూర్చున్నారు. ముందుగా ఆలయ మెట్లను శుభ్రపరిచి ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం వరకు చేపట్టిన దీక్షకు కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ సంఘీభావం తెలిపి రమేష్ కు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింప చేశారు. అనంతరం తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కల్తీ నెయ్యితో దేశంలోనే కాదు ప్రపంచ దేశాలతో సైతం పేరు ప్రఖ్యాతలుగాంచిన తిరుపతి వెంకన్న ప్రసాదమైన లడ్డులో కలిపి భ్రష్టు పట్టించారన్నారు. హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా చేసిన ఈ పనిపై జగన్మోహన్ రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో ఏ మతాన్ని అయినా ఏ భగవంతుడు నైనా ఆరాధించే హక్కు ప్రతి ఒక్కరికి ఉందని ఎవరి మతాన్ని వాళ్ళు కాపాడుకుంటారన్నారు.

పవన్ కళ్యాణ్ ఒక మతానికి చెందిన వ్యక్తి కాదని మానవతా వాదన్నారు. ఆయన క్రిస్టియన్, ముస్లిం, హిందూ మతాలను సమానంగా చూసే వ్యక్తి అన్నారు. కొంతమంది వ్యక్తులు పవన్ కళ్యాణ్ హిందూ మతానికి మాత్రమే అన్నట్టుగా మాట్లాడుతున్నారని అది పొరపాటు అన్నారు.

ఇప్పుడు హిందూ మతం పై జరిగిన సమస్యపై వెలిగిత్తిని ఆయన ఏ మతానికైనా సమస్య వచ్చినప్పుడు నిలబడగల సత్తా ఉన్న వ్యక్తి పవన్ కళ్యాణ్ అన్నారు. హిందువులకు జరుగుతున్న అన్యాయంపై ప్రభుత్వాలు వెంటనే కారకులైన వారిపై చర్యలు తీసుకుని అరెస్టులు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల దేవాలయాల్లో పూజలు తో సరిపెట్టుకునే హిందువులు ఏం చేస్తారు అనుకోవడం పొరపాటు అన్నారు. పూజలు మాని రోడ్లపై బైఠాయించే పని తెచ్చుకోవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి దాట్ల కృష్ణ వర్మ, సూరంపాలెం బాలు, మేడిబోయిన శ్రీను, తోరాటి వెంకన్న, ఇల్లపు రామ్ ప్రసాద్, ఉలిసి ఐరాజు, ఎల్లపు దొరబాబు, నల్లల శివ, సింగులూరి రామ్ దీప్, పితాని వీరబాబు, సత్తి సోమరాజు, అంకం ఓం కృష్ణ, దొడ్డ శ్రీను, మేడిబోయిన బ్రదర్స్, ఆరుగోళ్ళు రామిరెడ్డి, దూది శ్రీను, మరిసే రామకృష్ణ, గంధం ప్రభాకర్, ఆరినే రాజేష్, మాదారపు వీరబాబు, మేక వీరబాబు, మొగిలి గంగాధర్, కాకిలేటి బాబ్జి, గోకేడ ప్రసాద్, డాక్టర్ నాని, గంటా నాని, ఎంపీటీసీ చక్ర రావు, ఎంపీటీసీ గోకేడ రాజా , కాయల మణికంఠ, పాలెం బాబి, గంధం శ్రీనివాస్, సింహాద్రిపురం నాని, సుంకర శ్రీనివాస్, దినేష్ నార్ల, బోండానంది బాబు, నాగు రేవూరి శ్రీనివాస్, బచ్చల రాజు, కోలమూరు బుజ్జి, ఆది జనసేన బిజెపి తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

# సరైన రోడ్లు లేక ఆదివాసీ గిరిజనులు అవస్థలు..







**దేవీపట్నం,పెన్ పవర్,సెప్టెంబర్28:**మండలంలో పాముగండి గ్రామంలో సర్పంచ్ కోట్ల శివరెడ్డి,ఆధ్వర్యంలో పాముగండి పంచాయతి వి.రామన్న పాలెం పంచాయతి డి.ఎన్ పాలెం,చోప్పకొండ పంచాయతి సర్పంచ్ లు ముఖ్య నాయకులు సమావేశం అయ్యి 4పంచాయితీలు సమస్యలు గురించి చర్చించడం జరిగింది.మాజి సర్పంచ్ కోసు లచ్చన్న దొర(అచ్చిబాబు),దొనాలంక రోడ్డు కోసం మాట్లాడుతూ..గర్భిణీ స్త్రీలుకు,ఏదైనా హెల్త్ భాగోలేని పరిస్థితుల్లో ఆసుపత్రికి వెళ్లాలంటే రోడ్డు సౌకర్యం లేక నానా తిప్పలు పడుతున్నారు.వర్షాలు పడినప్పుడు రోడ్డు పాడైపోయి రాళ్లు పైకి లేచిపోయి అదే దారి మీదుగా గ్రామస్తులు రంపచోడవరం వెళ్లాలంటే కాలువ అడ్డుండటం వల్ల దాటి వెళ్లలేని పరిస్థితుల్లో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు.అదేవిధంగా వెలగపల్లి నుండి దొనాలంక,సి.హెచ్ గంగవరం వరకు ఆగిపోయి ఉన్న రోడ్డును వెంటనే ప్రారంభించాలని దీనిపై నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి,దృష్టి సారించి రోడ్డు సమస్యను తీర్చాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజి సర్పంచ్ లచ్చన్న దొర,(అచ్చిబాబు) మాజీ సర్పంచ్ మాలుగులా శ్రీను వాసురెడ్డి,టిడిపి,జనసేన, బిజెపి,కూటమి నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు ఒక అవకాశవాది

## - వైసిపి నేత ఒమ్మి రఘురామ్



**జగ్గంపేట, పెన్ పవర్, సెప్టెంబర్ 28:** తన స్వార్ధ రాజకీయాలకు శ్రీవారిని వాడుకున్న అవకాశవాది చంద్రబాబు అని వై యస్ ఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పార్టీ సీనియర్ నాయకులు ఒమ్మి రఘురామ్ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు చంద్రబాబు ఆధ్వర్యంలో కూటమి పాపపు పాలన ప్రక్షాళనకు జగ్గంపేట శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో జగ్గంపేట జడ్పీటీసీ ఒమ్మి బిందుమాధవి తో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిరుమల లడ్డు అపవిత్రం అయ్యిందనే ఉద్దేశ్యపూర్వకంగా జరుగుతున్న దుష్ప్రచారం నుండి తిరుమల దేవస్థానం ప్రతిష్టతను లడ్డు పవిత్రతను ఆ కలియుగదైవమే కాపాడాలని, కూటమి పాపపు పాలనకు ప్రక్షాళన జరగాలని శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. దోషులను శిక్షించాలని భగవంతుడిని కోరారు. ఈ సందర్భంగా రఘురామ్ మాట్లాడుతూ చంద్రబాబు 100 రోజుల పాలనలో జరిగిన లోపాలను కప్పి పుచ్చుకోవడానికి, సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయలేక విఫలం అవ్వడం, విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమం బయటకు రాకుండా చూసేందుకు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో చెరుకూరి జయరాజు, ఆకుల శ్రీధర్, గొల్లపల్లి శ్రీను, పార్టీ నాయకులు ఒమ్మి లక్ష్మీ తేజస్వీ, కొట్టు శివరామకృష్ణ, కీలపర్తి వీరబాబు, రెడ్డి భానుప్రతాప్, నీలపల్లి అప్పారావు, పైలా చైతన్య, దత్తి శ్రీనివాసు, మొగ్గా నాని, మల్లువలస శ్రీహరి, కొల్లు యేసు, నిమ్మకపూడి శ్రీహరి, చెరుకూరి రాజ్ కుమార్, పచ్చిపులుసు వీరబాబు, పైలా నానాజీ, వైభోగల వీరబాబు, కొల్లు రాంబాబు, పక్కుర్తి శివ, కంచుబోయిన హరీష్, నక్కా వీరబ్రహ్మం, తాడి రాంబాబు, సానబోయిన సత్తిబాబు, పడాల అచ్చారావు పాల్గొన్నారు.

## మన ఇల్లు మన గౌరవం



**కూనవరం,పెన్ పవర్, సెప్టెంబర్ 28.**మండలంలో మన ఇల్లు - మన గౌరవం హౌసింగ్ ప్రోగ్రామ్ కార్యక్రమం పెద్దార్కూర్,రేకులపాడు, కూటూరు,కరకాగూడెం పంచాయతీలలో నిర్వహించారు.ఇంజనీరింగ్ అసిస్టెంట్ ద్వారా ప్రధాన మంత్రి అవస యోజన గ్రామీన్ 2021-22 స్కీమ్ మరియు మంజురు అయినా ఇళ్లను 2025 మార్చ్ 31వ తేదీ లోపు పూర్తి చేయాలని అవగాహనా సభలో తెలిపారు.కార్యక్రమం ద్వారా పంచాయితీ పరిధిలో ఉన్న హౌసింగ్ లబ్ధిదారకు ఈ అవగాహనా కల్పించడం జరిగిందని అన్నారు.ఈ స్కీం నందు మంజూరైన ఇల్లులకు 2025 మార్చి 31 వ తేదీ వరకు మాత్రమే గవర్నమెంట్ నుంచి బిల్లులు వస్తాయని తెలిపారు.హౌసింగ్ లబ్ధిదారులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ సర్పంచులు, హౌసింగ్ %రాజు%,మండల పంచాయతీ సెక్రెటరీలు మరియు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## తాత్కాలికంగా నిలిపివేసిన గండి పోశమ్మ అమ్మవారి దర్శనాలు..



**దేవీపట్నం,పెన్ పవర్,సెప్టెంబర్28:**మండలంలో గొందూరు గ్రామంలో గల మాతృశ్రీ గండి పోశమ్మ అమ్మవారి దేవాలయం వద్ద గోదావరి నీరు తగ్గినప్పటికీ దేవాలయంలో శుభ్రపరచు పనులు జరుగుతున్న కారణంగా అమ్మవారి దర్శనాలు తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి లక్ష్మీ కుమార్ ఓ ప్రకటనలో తెలియజేశారు.కార్యనిర్వహణ అధికారి మాట్లాడుతూ భక్తులు ఎవరు కూడా ఆలయముకు రావద్దని,గోదావరి ఉధృతి ఇంకా కొనసాగుతుందని అన్నారు.త్వరలోనే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆలయం పున:ప్రారంభిస్తామని ఆ విషయాన్ని భక్తులకు తెలియపరుస్తామని అప్పటివరకు ఆలయానికి రావడం గానీ,గోదావరి వరదలోకి దిగడం గాని,సెల్ఫీలకు గాని రావద్దని,భక్తులు సహకరించాలని కోరారు.

## గొల్లపాలెం వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రాయశ్చిత్త ప్రదక్షిణలు



**కాజులూరు ,పెన్ పవర్, సెప్టెంబర్ 28:** తిరుమల లడ్డూలో జరిగిన అపచార నివారణ కోసం జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రయాచిత్త దీక్ష కు మద్దతుగా శనివారం గొల్లపాలెం గ్రామంలోని వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో సలాది పుష్పావతి ఆధ్వర్యంలో 108 ప్రదక్షిణలు నిర్వహించారు. లడ్డూప్రసాదం అపవిత్రం తొలగిపోవాలంటూ జనసేన నాయకులు, రామచంద్రపురం నియోజకవర్గం ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ ప్రత్యేక పూజలు,అభిషేకాలు చేయించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## హాస్టళ్లను పరిశీలించిన న్యాయమూర్తి





**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, సెప్టెంబర్ 28:**బాలుర వసతి గృహాలను తాడేపల్లిగూడెం న్యాయమూర్తి సూర్య కిరణ్ శ్రీ శనివారం తనిఖీ చేశారు. రాష్ట్ర జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు తాడేపల్లిగూడెం మండలం లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ రెండవ అదనపు జిల్లా జడ్జి షేక్ సికిందర్ భాషా ఆధ్వర్యంలో ఈ తనిఖీ నిర్వహించారు. తాడేపల్లిగూడెం ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి సూర్య కిరణ్ శ్రీ పెంటపాడు ఎస్సీ బాలుర బాలికల హాస్టల్ తనిఖీ చేశారు. అదేవిధంగా పరిమళలోని బాలుర వసతి గృహాలను కూడా న్యాయమూర్తి తనిఖీ చేశారు. నా హాస్టల్లో వసతులు ఆహారం వంట గదులను పరిశీలించారు. ఆయా వసతి గృహాల వార్డెన్లకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు.

## మసీదు నిర్మాణానికి 50 వేలు ఆర్థిక సాయం ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్.



**చింతూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 28:**చట్టి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న మసీదు నిర్మాణానికి గాను తన వంతు సాయంగా వైద్యులు జెకె సిటీ ట్రస్ట్ చైర్మన్ మహమ్మద్ జమాల్ ఖాన్ గురువారం చట్టి ముస్లిం సహోదరులకు 50 వేల రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణ, ఉత్తమ అలవాట్లు, దయాగుణం, దానగుణం, సహనం వంటి మంచి గుణాలను మనుషులకు అందించే ఒక మంచి గ్రంథాలయం నడవడికను మార్చి దైవం వైపు మనిషిని నడిపించే ఒక దేవాలయం మసీదు అని ఆయన తెలిపారు. మసీదు నిర్మించి అందులో ప్రతిరోజు 5 పూటల నమాజు చదివినప్పుడే మనం నిర్మించుకున్న మసీదుకు విలువ విశిష్టతలు ఉంటాయన్నారు. ప్రతి ఒక్కరు ముస్లిం సహోదరుడు నమాజ్ ప్రార్ధనలకు హాజరై తన వంతు కర్తవ్యం గా మసీదు అభివృద్ధి తోడ్పడాలని సూచించారు.

మహమ్మద్ ఇక్బాల్ జిలాని మాట్లాడుతూ మసీద్ డెవలప్మెంట్ కొరకు చందా అడిగిన వెంటనే స్పందించి 50 వేల రూపాయలు చట్టి మసీదు కొరకు ఇచ్చిన జమాల్ ఖాన్, చారిటబుల్ ట్రస్ట్ కి మా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జెకె సిట్టి ట్రస్ట్ కార్యదర్శి మహమ్మద్ ఇమ్రాన్ ఖాన్, చట్టి గ్రామస్తులు, చాంద్ పాషా, అజ్గర్, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రుల ముద్దుబిడ్డ అన్న ఎన్టీఆర్-ఎమ్మెల్యే వెంకట్రాజు



**గోపాలపురం,పెన్ పవర్,సెప్టెంబర్ 28**ఆంధ్రుల కీర్తి ప్రతిష్టలను దేశ నలుమూలల సాటిన మహోన్నతమైన వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు కొనియాడారు.దేవరపల్లి మండలం దుద్దుకూరు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన అన్న ఎన్టీఆర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ రాష్ట్రంలోని ప్రజల పరిస్థితి గమనించి పార్టీని ఏర్పాటు చేసి తెలుగు వారికి బాసటగా నిలిచారని అన్నారు.ఆయన హయాంలో మారుమూల గ్రామాల సైతం ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ దొడ్డిగర్లకు సువర్ణరాజ,టిడిపి నాయకులు ఉన్నారు.

## ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటా-ఎమ్మెల్యే మద్దిపాటి





**గోపాలపురం,పెన్ పవర్,సెప్టెంబర్ 29**నియోజకవర్గంలోని ప్రజానీకానికి అన్ని వేళల్లో అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు అన్నారు.ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నియోజకవర్గంలోని దేవరపల్లి మండలంలో శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా దేవరపల్లి,యర్నగూడెం గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు.యర్నగూడెం గ్రామంలో సిమెంట్ రహదారి నిర్మాణానికి 10 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేశారు.అక్కడ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.అనంతరం స్థానిక వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు.దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానన్నారు.ప్రభుత్వం ఇచ్చిన హామీలను తప్పనిసరిగా నెరవేరుస్తామన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ దొడ్డి గర్ల సువర్ణరాజు,టిడిపి నాయకులు పి.సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

# యువత ఉన్నత విద్యతోనే దేశ ప్రగతి: రాష్ట్ర మంత్రి నిమ్మల

### ఏ ఎస్ ఎన్ ఎం కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలకు మంత్రి నిమ్మల హాజరు




**పోడూరు, పెన్ పవర్, సెప్టెంబర్ -28:** యువత ఉన్నతి విద్యతోనే దేశ కామ రాష్ట్ర ప్రగతి సాధ్యమవుతుందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు విద్యార్థులకు సూచించారు.పాలకొల్లులో ఏ ఎస్ ఎం ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అట్టహాసంగా నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకలకు, మంత్రి రామానాయుడు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విద్యార్థిని, విద్యార్థులకు ఫ్రెషర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా సరస్వతీ దేవి, కళాశాల దాత అద్దేపల్లి సత్యనారాయణమూర్తి విగ్రహాలకు పూలమాల వేసి మంత్రి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పుణ్యమా ఉచిత విద్య అందుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తూ కార్పొరేటు కళాశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను తీర్చిదిద్దుతుందన్నారు.దేశ భవిష్యత్తు, దేశ నిర్మాణంలో యువత బాధ్యత ఎంతో ఉందని, ఆ దిశగా యువత ఆలోచన చేయాలన్నారు. కళాశాలలో చదువుకునే భాగ్యం అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ముందు చూపుతో తన ఆస్తిని అమ్మి కళాశాలలు స్థాపించి వేలాది మందికి యువతకు విద్యను అందించారన్నారు. ఏపీజే అబ్దుల్ కలామ్, డాక్టరు బి.ఆర్. అంబేద్కర్, అమెరికా మాజీ అధ్యక్షుడు అబ్రహం లింకన్ కడు పేదరికంలో చదివి దేశానికే ఆదర్శనీయులు అయ్యారన్నారు. అటువంటి మహనీయులను ఆదర్శంగా తీసుకుని ఉన్నత చదువులు చదివి దేశానికి,రాష్ట్రానికి పుట్టిన గ్రామానికి మంచి సేవలు అందించాలన్నారు.గత వైసిపి ప్రభుత్వంలో గంజాయి, మత్తు పదార్ధాలను ప్రోత్సహించి యువత భవిష్యత్తును నిర్వీర్యం చేశారన్నారు.గత ప్రభుత్వం జాబు క్యాలెండరు అన్నారు కాని ఒక సంవత్సరం కూడా విడుదల చేయలేదని,ఒక డిఎస్సి గాని ఒక ఉపాధ్యాయ పోస్టు కూడా వెయ్యలేక పోయారన్నారు.గంజాయి, మత్తు పదార్ధాలుపై ఎన్డీఏ ప్రభుత్వం ఉక్కుపాదం మోపిందన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం తొలి సంతకం 16,500 మంది ఉపాధ్యాయులు భర్తీకి శ్రీకారం చుట్టామన్నారు.రానున్న అయిదు ఏళ్లలో యువతీ, యువకులకు 20 లక్షలు ఉద్యోగాలు కల్పించడం ఎన్డీఏ ప్రభుత్వం బాధ్యత తీసుకుటుందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ఏ ప్రాంతానికి వెళ్ళినా మిమ్మల్ని ఎన్నుకున్న పాలకొల్లు నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు చెప్పండి అని అంటున్నారని, ఈ ఘనత మీదేనని మంత్రి అన్నారు.గత ప్రభుత్వం రాష్ట్రంలో 14 లక్షల కోట్లు అప్పులు పెట్టి వెళ్ళినా, యువతకు విద్యా, స్కిల్ డెవలప్మెంటు,ఉపాధి, ఉద్యోగ అవకాశాలకు ఏటువంటి లోటు లేకుండా చూస్తామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, నాయకులు జీవి, పేచ్చెట్టి బాబు, మామిడిశెట్టి పెద్దిరాజు, విద్యార్థిని,విద్యార్ధులు, తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీ పాఠశాలలో తెలుగు భాషా వారోత్సవాలు



**కాజులూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 28:** మండల పరిధిలోని కాజులూరు జడ్పీ పాఠశాలలో గురజాడ అప్పారావు జయంతిని పురస్కరించుకుని,గుర్రం జాషువా జయంతి వరకు వారం రోజులుగా తెలుగు భాష వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ప్రతిరోజు వివిధ కోకరిక్యులర్ యాక్టివిటీలను విద్యార్థులలో తెలుగు భాష పట్ల మక్కువ పెరిగేలా విద్యార్థులను తీర్చిదిద్దడం జరిగిందని హెచ్ఎం పంపన కృష్ణమూర్తి మీడియాకు తెలిపారు.వివిధ కవుల యొక్క రూపాలను విద్యార్థులతో వేషధారణ చేయించారుకవుల యొక్క చిత్రపటాలతో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసి వారి యొక్క జీవిత చరిత్రలను విద్యార్థులకు అవగాహన కల్పించారు. హెచ్ఎం మాట్లాడుతూ విద్యార్థులు మాతృభాషలో ప్రావీణ్యం సాధించాలని, తెలుగు భాషలో నైపుణ్యత పెంపొందించుకుంటే భవిష్యత్తులో ఉన్నత స్థాయిని అధిరోహించవచ్చన్నారు. పాఠశాలలోని తెలుగు భాషా పండితులు వీరభద్ర రావు, రామకృష్ణ, సత్యనారాయణ, సుభాలక్ష్మి, అమ్మాజీలు కలిసి వారం రోజులుగా తెలుగు భాషలో నైపుణ్యాలు పెంపొందేలా అనేక కార్యక్రమాలు నిర్వహించినందుకు వారిని ఆయన అభినందించారు.

వీరభద్ర రావు మాస్టారు మాట్లాడుతూ గుర్రం జాషువా సమసమాజ స్థాపనకు ఎంతో పాటు పడ్డారని గుర్తు చేశారు. ఆయనకు అనేక బిరుదులు కూడా లభించాయని వివరించారు. జె శామ్యూల్ బెన్హర్, స్టాఫ్ సెక్రటరీ హరినాథ్, తెలుగు భాషా పండితులు తెలుగు భాష యొక్క గొప్పదనాన్ని వివరించారు. అనంతరం వివిధ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చింతా నారాయణమూర్తి, సునీలాదేవి, సత్య ప్రసాద్, వలి భాష, రాజరాజేశ్వరి, శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ లక్ష్మీ మంగను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

### విలేఖర్ల సమావేశంలో పాల్గొన్న కార్మికసంఘాల సమాఖ్య నాయకులు.



**టీ నర్సాపురం, పెన్ పవర్, సెప్టెంబరు 28:**మండలంలో ఉద్యోగం నుండి తొలగించిన ఆశ వర్కర్ లక్ష్మి మంగ ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షుడు కెవి రమణ డిమాండ్ చేశారు.శనివారం జంగారెడ్డిగూడెంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యు ఆధ్వర్యంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఇఫ్టూ జిల్లా అధ్యక్షులు కెవి రమణ పి వో డబ్ల్యూ జిల్లా సహాయ కార్యదర్శి ఈమని మల్లిక పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం మహర్షి లు మాట్లాడుతూ టీ నర్సాపురం మండలం గండిగూడెం గ్రామంలో పనిచేస్తున్న ఆశ వర్కర్ లక్ష్మి మంగ ను సరైన విచారణ లేకుండా ఉద్యోగం నుండి తొలగించడం దుర్మార్గమైన చర్యని విమర్శించారు .ఆమె గ్రామాలలో విధులు సక్రమంగా నిర్వహిస్తున్నారని అక్కడ ఒక వ్యక్తి మానసికంగా శారీరకంగా వేధిస్తున్నారని ఆ వేధింపుని తట్టుకోలేక ఆమె పై అధికారులకు ఫిర్యాదు చేసిందని ఆ విషయంపై కక్ష పెంచుకున్న వ్యక్తి రాజకీయ ఒత్తిళ్ళు తీసుకువచ్చి అధికారుల మీద ఒత్తిడి చేశారని, ఆ అధికారులు సరైన విచారణ జరపకుండా అక్కడ గ్రామస్తులను కూడా విచారించకుండా ఆశా వర్కర్ లక్ష్మి మంగపైనే క్రమశిక్షణ చర్యలు తీసుకుని విధులు నుండి తోలగిస్తున్నట్లు ప్రకటించారని విమర్శించారు. ఆశ, అంగన్వాడీ వర్కర్లపై రాజకీయ పెత్తనాలను ఖండించాలని డిమాండ్ చేశారు. విధుల నుండి తొలగించిన లక్ష్మీ మంగను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు పి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఏడువారాల వెంకన్న దర్శనానికి పోటెత్తిన భక్తులు



### తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి భక్తులు తరలి వస్తున్నారు.





**ఆత్రేయపురం పెన్ పవర్ సెప్టెంబర్ 28** కోనసీమ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన శ్రీ కలియుగ వెంకటేశ్వర స్వామి అలివేలు మంగ పద్మావతి సమేతంగా కొలువై ఉన్న వాడపల్లి క్షేత్రానికి తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి భక్తులు తరలివస్తున్నారు. ఏడువారాల వెంకన్న దర్శనం ఏడేడు జన్మల పుణ్యఫలం అనే నానుడి తో రాష్ట్ర చుట్టుపక్కల నుండి కాలనడకన వచ్చి స్వామివారి ఏడువారాల నోము నోచుకుని స్వామివారి మొక్కలను చెల్లించుకుంటున్నారు. శనివారం తెల్లవారుజామున స్వామివారి మేలుకొలుపు సేవ ఐశ్వర్య లక్ష్మి హోమం అలంకరణోత్సవం సుప్రభాత సేవ ఆలయ అర్చకులు ఎంతో ఘనంగా నిర్వహించారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు ఏర్పాటు చేసినట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రధర్ రావు తెలిపారు. స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులకు ఆలయ సన్నిధిలోని నిత్యాన దానాన్ని ఏర్పాటు చేశారు. ఆలయం పరిసర ప్రాంతాలలో అసాంఘిక కార్యక్రమాలకు తావులేకుండా ఆత్రేయపురం ఎస్సై ఎస్.రాముతన సిబ్బందితోరక్షణ వలయాన్ని ఏర్పరిచారు.

# సినిమా థియేటర్లు తనిఖీ



**పెద్దాపురం, పెన్ పవర్, సెప్టెంబర్ 28 :** యంగ్ టైగర్ ఎన్టీఆర్ జూనియర్ ప్రధాన పాత్రలో నటించిన దేవర చిత్రం పాన్ ఇండియా రేంజ్‌లో విడుదల అయింది. ఈ నేపథ్యంలో ఆ చిత్రం ప్రదర్శితమవుతున్న థియేటర్లను తహసీల్దార్ సిహెచ్ వెంకటలక్ష్మి, శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. టిక్కెట్ ఎంత ధరకు కొనుగోలు చేశారు? ఆన్‌లైన్‌లో టిక్కెట్లు లభిస్తున్నాయా? అదనంగా డబ్బులు వసూలు చేశారా? అని ఆమె ప్రేక్షకులను ఆరా తీశారు. అనంతరం టిక్కెట్ కౌంటర్‌ను పరిశీలించారు. కంప్యూటర్లలో నమోదు చేసిన సీట్ల కేటాయింపు, టిక్కెట్ల విక్రయాలు, ధరలను పరిశీలించారు. యాజమాన్యంతో మాట్లాడుతూ టిక్కెట్లను ఆన్‌లైన్‌లో పారదర్శకంగా విక్రయించాలని, థియేటర్‌ను శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ప్రేక్షకులకు ఇబ్బందులు కలుగజేసినా, టిక్కెట్ల ధరల విషయంలో నిబంధనలు ఉల్లంఘించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో తహసీల్దార్ వెంట ఆర్ఐ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలు స్ఫూర్తిదాయకం

## - కమిషనర్ కేతన్ గార్గ్





**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 28:** భారత రత్న డా.బాబా సాహెబ్ అంబేద్కర్ గారి ఆశయాలను కొనసాగించడానికి అందరూ కృషి చేయాలని కమిషనరు కేతన్ గార్గ్ పిలుపునిచ్చారు. భారతరత్న డా.బాబా సాహెబ్ అంబేద్కర్ బ్రిటిష్ కౌన్సిల్ మెంబరు (కార్మికశాఖ) గా నియమించిన తరువాత ఆంధ్రప్రదేశ్ పర్యటనలో భాగంగా ది.28-09-1944 రాజమండ్రి సందర్శించిన సమయంలో నాటి మున్సిపల్ కౌన్సిల్ అంబేద్కర్ కి పౌర సన్మానం చేయుట జరిగింది. అంబేద్కర్ వారికి పౌర సన్మానం జరిగి నేటికి 80 సంవత్సరములు పూర్తి అయిన సందర్భముగా రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కార్యాలయంలో గల అంబేద్కర్ వారి విగ్రహం వద్ద మున్సిపల్ కమిషనరు కేతన్ గార్గ్ ఆఫీసు సిబ్బందితో కలిసి ఘనంగా వేడుకలు నిర్వహించినారు.

ఈ సందర్భముగా కమిషనరు మాట్లాడుతూ మహామేధావి, దార్శనికుడు, రాజ్యాంగ నిర్మాత అయినటువంటి అంబేద్కర్ వంటి గొప్పవారు నడయాడిన నేలపై ఆయన సన్మానం పొందిన ఆఫీసులో కమిషనరుగా సేవలు అందించడం నిజంగా అదృష్టమని, అంబేద్కర్ గారు చేసిన సేవలను, ఆయన త్యాగాలను కొనియాడారు. మరియు గుర్రం జాషువా వారి 129వ జయంతి సందర్భముగా (గుర్రం జాషువా కోటిలింగాల పేటలో 5 సంవత్సరములు నివశించారు) గుర్రం జాషువా గారి రచనలలో ఉన్నటువంటి సామాజిక దృక్పథము, శాత్వికత, వైరాగ్యం, రచనా శైలి వివరించి ఆయన సాహిత్య సేవలు కొనియాడి వారిని యువ రచయితలు స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. ఈ సందర్భముగా సుబ్బారావు పేటలో గల "ఆనందనిలయం" అనాథ బాలల హస్టలుకు నగరపాలక సంస్థ ఉద్యోగులు కమిషనరు చేతులు మీదగా 10 సీలింగు ఫ్యానులు, 10 ట్యూబులైట్లు అందచేసారు. అంబేద్కర్ గారు 1944 సంవత్సరములో రాజమండ్రి సందర్శన సమయంలో ఆయనను కలిసిన వ్యక్తి అయిన శ్రీ తాడేపల్లి గణేశ్వరరావు (90) ను ఈ సందర్భంగా కమిషనరు వారు శాలువాతో సత్కరించినారు. అటులనే వెయిట్ లిఫ్టింగ్ లో ప్రతిభ చూపుతున్న చిన్నారులు కారంగి హేమశ్రీ మరియు కారంగి తరంగిణిలను కార్పొరేషన్ ఉద్యోగులు ఘనంగా సత్కరించి వారి ప్రతిభను మెచ్చి రూ.5000/-లు నగదు పురస్కారం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటి డైరెక్టర్ రామారావు గారు అంబేద్కర్ వారి సందేశాలు గల పాట మరియు గుర్రం జాషువా వారి పద్యాలు పాడి వినిపించారు. ఈ కార్యక్రమానికి స్వాగతం మరియు వందన సమర్పణ ఉద్యోగ సంఘ నాయకుడు కోరుకొండ మురళీ కృష్ణ చేసారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనరు పి.ఎం.సత్యవేణి, డిప్యూటి కమిషనరు ఎస్.వి.రమణ, ఆరోగ్య శాఖాధికారి, డా.ఎ.వినూత్న, డిప్యూటి డైరెక్టర్ పి.రామారావు, మేనేజరు ఎం.డి.మాలిక్, రెవెన్యూ అధికారులు సిహెచ్.శ్రీనివాసరావు, కె.బి.ఆర్.రవికుమార్, మినిస్టీరియల్ ఎంప్లాయిస్ సెక్రటరీ గండి ప్రదీప్ కుమార్ మరియు కార్పొరేషన్ ఉద్యోగులు పాల్గొనినారు.

# అత్యవసర శాశ్వత పనుల పురోగతిపై సమీక్షించిన కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్





**అమలాపురం పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 28:** జల వనరులు, డ్రైనేజీ విభాగాలకు సంబంధించి ఆపరేషన్ నిర్వహణ టిఆర్ 27 వివిధ గ్రాండ్ల ద్వారా మంజూరైన పనులు త్వరితగతిన పూర్తి చేసి ఆయా వసతులను అందుబాటులోకి తేవా లని ఆయా శాఖల ఇంజ నీర్లను జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ వారి ఛాంబర్ నందు డ్రైనేజీ జల వనరుల శాఖ గోదావరి హెడ్ వర్క్స్ ఇంజనీర్లతో సమావేశం నిర్వహించి ఇటీవల మంజూరైన ఆపరేషన్ నిర్వహణ సంబంధించి అత్యవసర శాశ్వత పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ అత్యవసర పనులను మరింత వేగవంతం చేస్తూ పూర్తి చేయాలని ఆదేశించారు. టి ఆర్ 27 ఆపరేషన్ నిర్వహణ నది ఏటిగట్టు పటిష్టీకరణ, నదీ పరివాహక ప్రాంత అభివృద్ధి నిధులను సక్రమంగా విని యోగిస్తూ ఆయా వసతులను శాశ్వత ప్రాతిపదికన కల్పిం చాలని ఆదేశించా రు. వీటిలో షట్టర్ రిపేర్లు మరింత వేగవంతం చేసి నీటి వృధాను పూర్తిగా అరికట్టాలన్నారు. ప %శీ%ట కాలువలలో పూడిక తీత గుర్రపుడెక్క తొలగించే పనులను వేగవంతం చేస్తూ కాలువ చిట్ట చివరి సాగు భూములకు సాగు నీరు సులభతరంగా చేరేలా చర్య లు ముమ్మరం చేయాలన్నారు జిల్లా రైతాంగ ప్రాధాన్యతలకు అనుగుణంగా ప్రతి మరమ్మ త్తు పని చేపట్టి పూర్తి చేయా లని ఆదేశించారు. ఐదు కేటగిరిలలో పనుల పురోగ తిపై క్షుణ్ణంగా సమీక్షించి ఇంజనీర్లకు దిశా నిర్దేశం చేస్తూ పలు ఆదేశాలు సూచనలు జారీ చేశారు. డ్రైనేజీలలో రసాయనాల పిచికారి ద్వారా తూడును గుర్రపు డెక్కను తొలగించా లన్నారు పంట కాలువలలో మాన్యువల్ గా అవసరమైన చోట్ల జెసిబి ద్వారా వ్యర్థా లను తొలగించాలని సూచించారు జిల్లా మినరల్ ఫండ్ నిధులతో చేపట్టిన రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు ఈ కార్యక్ర మంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం వెంకటేశ్వర్లు, జల వనరుల శాఖ కాలువల నిర్వహణ ఈఈ బి శ్రీనివా సరావు, రాజోలు గోదావరి హెడ్ వర్క్స్ డి ఇ. జి శ్రీనివాసరావు, డ్రైనేజీ విభాగం డి ఈ నాగేంద్ర , ఏ ఈలు ఆనంద్ కుమార్, నాగేంద్ర ,రెహమాన్ తదితరులు పాల్గొన్నారు

# శృంగార వల్లభ స్వామి ఆలయంలో భక్తుల రద్దీ





**పెద్దాపురం, పెన్ పవర్, సెప్టెంబర్ 28 :** పెద్దాపురం మండలం తిరుపతి గ్రామంలో కొలువై తొలి తిరుపతిగా ప్రసిద్ధి గాంచిన శ్రీదేవీ, భూదేవీ సమేత శృంగార వల్లభ స్వామి దివ్యక్షేత్రం శనివారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో రద్దీగా మారింది. స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకొనేందుకు వేకువజాము నుంచి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఆలయ సాంప్రదాయాల ప్రకారం స్వామి వారికి నిత్య కైంకర్యాలను అర్చక స్వాములు శాస్త్రోక్తంగా నిర్వహించిన అనంతరం స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులను అనుమతించారు. స్వామి వారిని ఈరోజు సుమారు తొమ్మిది వేల మంది భక్తులు దర్శించుకున్నారు. ప్రత్యేక దర్శనం టిక్కెట్ల ద్వారా రూ. 1,32,730, అన్నదాన విరాళాల ద్వారా రూ. 62,915, కేశ ఖండన ద్వారా రూ. 7,880 తులాభారం ద్వారా రూ. 600, లడ్డు ప్రసాదం ద్వారా రూ. 25,035, మొత్తం రూ. 2,29,160 ఆదాయం సమకూరినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం పులిహోర ప్రసాదం పంపిణీ చేశామని, సుమారు నాలుగు వేల ఐదు వందల భక్తులు అన్నప్రసాదం స్వీకరించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణచార్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# భువనేశ్వరీపీఠంలో శరన్నవరాత్రి ఉత్సవాలకు శ్రీకారం



**పెద్దాపురం, పెన్ పవర్, సెప్టెంబర్ 28 :** పెద్దాపురం పట్టణంలో స్థానిక వర్జులవారి వీధిలో కొలువైఉన్న భువనేశ్వరీ పీఠంలో శనివారం ఉదయం 9:23 నిమిషాలకు రాట ముహూర్త కార్యక్రమం నిర్వహించి శరన్నవరాత్రి ఉత్సవాలకు శ్రీకారం చుట్టినట్లు పీఠం ప్రతినిధులు తెలిపారు. భువనేశ్వరీ పీఠాధిపతి చింతా గోపిశర్మ ఆధ్వర్యంలో వేద పండితుల పవిత్ర మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ పట్టణానికి చెందిన వ్యాపారవేత్త వేముల సత్య సాయి ప్రసాద్, అరుణ దంపతులు రాట ముహూర్తం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి గోపిశర్మ మాట్లాడుతూ వచ్చేనెల 3 నుంచి 12 వ తేదీ వరకు భువనేశ్వరి పీఠంలో శరన్నవరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. గత 25 సంవత్సరాల నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నామని, ఈ నవరాత్రులలో భాగంగా ప్రతీ రోజూ అమ్మవారికి అభిషేకం, సహస్రనామ కుంకుమ పూజాధికాలు, చండీ పారాయణ హోమాధికాలు జరుగుతాయని అన్నారు. ఈ పూజా కార్యక్రమాల్లో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొనే భక్తులు 9866193557, 8897554557 నెంబర్లను సంప్రదించాలని ఆయన తెలిపారు.

## కూటమి నేతల పాపాల ప్రక్షాళనకే పూజలు



**పెద్దాపురం, పెన్ పవర్, సెప్టెంబర్ 28 :** తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి కలిసిందని తప్పుడు ప్రచారం చేస్తున్న కూటమి నేతలు రాజకీయ లబ్ధి కోసం దేవుణ్ని సైతం దుర్మార్గంగా వాడుకుంటున్నారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పెద్దాపురం నియోజకవర్గ కోఆర్డినేటర్ దవులూరి దొరబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి నేతలు స్వామివారి పట్ల చేసిన పాపాల ప్రక్షాళన కోసమే పార్టీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు పట్టణ పరిధిలోని స్థానిక మెయిన్ రోడ్ లో గల వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైయస్సార్సీపీ శ్రేణులు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దొరబాబు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయలేక ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది భక్తుల మనోభావాలతో ముడిపడి ఉన్న శ్రీవెంకటేశ్వరస్వామి ప్రసాదంపై తప్పుడు ప్రచారం చేశామన్న వేదన వారి అంతరాత్మను దహించి వేస్తోందని, అందుకే ఈ ప్రాయశ్చిత్త దీక్షలు చేస్తున్నారని తెలిపారు. తమ రాజకీయ లబ్ధి కోసం తిరుమల పవిత్రతను మంటగలిపిన వారిని ఆ దేవదేవుడు ఎప్పటికీ క్షమించడని స్పష్టం చేశారు. నెయ్యి నాణ్యతపై కూటమి నేతలు చేసిన ఆరోపణలు చూస్తే అవన్నీ చంద్రబాబు పదవిలోకి వచ్చిన తర్వాతే సరఫరా అయ్యాయని గుర్తు చేశారు. అయితే అది తమ ప్రభుత్వ హయాంలో జరిగిందంటూ నిందించారని, రాజకీయం చేసి శ్రీవారి ఆలయంతో పాటు, రాష్ట్ర ప్రతిష్టను కూడా దిగజార్చారని ఆక్షేపించారు. తమ పార్టీ అధ్యక్షుడైన వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిని రాజకీయంగా ఇబ్బంది పెట్టాలన్న దుర్బుద్ధితో చివరకు శ్రీవారి ప్రసాదాన్ని కూడా రాజకీయల్లోకి లాగారని మండిపడ్డారు. మతాల మధ్య చిచ్చుపెట్టే విధంగా కూటమి నేతలు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారన్నారు. తిరుపతి లడ్డూ వ్యవహారంపై కావాలనే వైయస్సార్సీపీ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మతాల పేరుతో రాజకీయం చేయడం సరికాదని, కూటమి నేతల ప్రవర్తన, ఆరాచకాలను ప్రజలు గమనిస్తూనే ఉన్నారని అన్నారు. రాష్ట్రంలో మత స్వేచ్ఛతో కూడిన ప్రశాంత వాతావరణంలో ప్రజలు జీవించాలని ఆ భగవంతుని కోరుతున్నామని దొరబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆవాల లక్ష్మీ నారాయణ, పెద్దాపురం మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డు తులసీ మంగతాయారు, వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్, సామర్లకోట మున్సిపల్ వైస్ చైర్మన్ ఊబా జాన్ మోజస్, పెద్దాపురం ఎంపీపీ పెంకే సత్యవతి, వైస్ ఎంపీపీ మిరియాల రాజా, సామర్లకోట ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు, పార్టీ మండల యూత్ నాయకుడు గోపు మురళి. ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ బండారు వీరబాబు, పార్టీ పెద్దాపురం పట్టణ అధ్యక్షుడు కాపగంటి కామేశ్వరరావు, కౌన్సిలర్లు విజ్ఞపు రాజశేఖర్, విడదాసరి రాజా, తదితరులు పాల్గొన్నారు.

## బంగారు భవితకు బాటలు వేసుకోండి - చింతలపూడి జడ్జి మధుబాబు



**టీ నర్సాపురం,కామవరపుకోట,పెన్ పవర్, సెప్టెంబర్ 28 :** విద్యార్థులు తమ బంగారు భవితకు బాటలు వేసుకోవాలని చింతలపూడి జడ్జి మధుబాబు సూచించారు. శనివారం మండలంలోని బాలుర మరియు బాలికల వసతి గృహాలను ఆయన సందర్శించారు. వంట గదులను, తరగతి గదులను, వసతి గృహాల పరిసరాలను పరిశీలించారు. వసతి సౌకర్యాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల మరియు సిబ్బంది హాజరు పట్టిలను, మెనూ పుస్తకాలను క్షుణ్ణంగా పరిశీలన చేశారు. ఈ సందర్భంగా జడ్జి మధుబాబు మాట్లాడుతూ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు హైస్కూల్ విద్య పునాది వంటిదని ప్రతి ఒక్కరు భవిష్యత్తులో సాధించాలనుకునే లక్ష్యాలపై ఇప్పటి నుంచే గురి పెడితే విజయం తథ్యమన్నారు. ఈ సందర్భంగా సహాయ ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ వీరమల్ల మధు పూర్తిగా శిథిలావస్థకు చేరిన బాలుర వసతి గృహ స్థానంలో పక్కాగా నూతన భవనాన్ని , ఎక్కువ మరుగుదొడ్లు నిర్మించాలని జడ్జి మధుబాబుకు విన్నవించారు. విద్యార్థుల నుంచి సమస్యలను, మెనూ పాటించే విధానాన్ని, విద్యా బోధన గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ స్వామి, కానిస్టేబుల్స్ నాగార్జున, అనిల్, అడ్వకేట్స్ తమ్మిశెట్టి ఫణి దీప్, మేడంకి సర్వేశ్వరరావు లీగల్ సెల్ నెంబర్ తమ్మిశెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బసవా చినబాబు ను పరామర్శించిన పలువురు కాపు నేతలు



**అమలాపురం రూరల్ పెన్ పవర్, సెప్టెంబర్,28**కాపు బలిజ సంక్షేమ సేన రాష్ట్ర రైతు విభాగం అధ్యక్షులు బసవా చినబాబు ప్రమాదాశావత్తూ పడిపోవడం వలన కుడికాలు విరగడం జరిగింది. ఆయన విశాఖపట్నం లో ఆపరేషన్ చేయించుకుని కోలుకుని ,కూనవరంలోని తన స్వగృహంకి రావడం జరిగింది. ఆయనను ఇంటి వద్ద శనివారం జనసేన మండల యూత్ ప్రధాన కార్యదర్శి తోట బాబీ ,కాపు సంక్షేమ నాయకులు కనకాల దొరబాబు కలిసి యోగక్షేమాలు తెలుసుకున్నారు.

## రాజుపోతేపల్లిలో 2.20లక్షల వ్యయంలో ధ్వజస్థంభం .

ధ్వజ స్తంభానికి పూజలు చేస్తున్న మహిళలు



**టి నరసాపురం, పెన్ పవర్, సెప్టెంబర్ 28:**రాజుపోతేపల్లి గ్రామంలో సుమారు 50లక్షల వ్యయంతో నిర్మించనున్న రామాలయానికి ధ్వజస్థంభాన్ని వరంగల్లు నుండి 70టన్నుల బరువు, దాదాపు 2.20లక్షల వ్యయంతో గ్రామానికి తీసుకువచ్చిన ఏకశిలా ధ్వజస్థంభాన్ని శనివారం గ్రామంలో ఊరేగింపు నిర్వహించి ప్రత్యేకపూజలు జరిపారు.అనంతరం దానిని రామాలయం వద్దకు చేర్చారు.డిసెంబర్ నాటికి ఆలయ ప్రతిష్టతో పాటు ధ్వజస్థంభం ప్రతిష్ట నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

## నిర్మాణంలో ఉన్న గృహాలు త్వరగా పూర్తి చేసుకోవాలి



**జగ్గంపేట, పెన్ పవర్, సెప్టెంబరు 28:** నిర్మాణంలో గృహాలన్నీ కూడా త్వరగా పూర్తి చేసుకోవాలని బిల్లులు కూడా సకాలంలో ఇవ్వడం జరుగుతుందని మండల స్పెషల్ అధికారి కరుణాకరావు అన్నారు. గండేపల్లి మండలంలో మురారి గ్రామంలో హౌసింగ్ ఏఈ బొల్లి రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన మన ఇల్లు మన గౌరవం కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా స్పెషల్అధికారి కరుణకరరావు, టీడీపీ మండల యువ నాయకులు జాస్తి వసంత్, హౌసింగ్ ఈఈ గుప్తా హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటి వరకు పెండింగ్లో ఉన్న గృహాలన్నీ తొందరగా మార్చిలోపు పూర్తి చేసుకోకపోతే బిల్లులు రావన్నారు. ప్రభుత్వం ప్రతీ ఒక్కరికీ సొంతిల్లు ఉండాలనే ఉద్దేశ్యంతో గృహాలు నిర్మించుకునేందుకు అవకాశం కల్పిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని అందరూ ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కుక్కల ఆనందబాబు సిబ్బంది పాల్గొన్నారు.

## మన ఇల్లు - మన గౌరవం అనే కార్యమం విజయవంతం



**వి.ఆర్.పురం పెన్.పవర్.సెప్టెంబర్.28**మండలంలోని కుందులూరు,ములకనపల్లి ,దారపల్లి, చిన్నమట్టపల్లి,తదితర గ్రామాలో శనివారం ప్రభుత్వ అధికారులు ఇల్లు - మన గౌరవం అనే హౌసింగ్, ప్రోగ్రామ్, కార్యక్రమం పంచాయతీలలో విజయవంతంగా నిర్వహించడం జరిగింది.ఇంజనీరింగ్ అసిస్టెంట్ ద్వారా ప్రధాన మంత్రి అవస యోజన గ్రామీన్ 2021-22 స్కీమ్, ద్వారా మంజురు అయిన గృహాలను 2025 మార్చి 31వ. తేదీ లోపు పూర్తి చేయాలని,అవగాహన సభలో తెలిపారు.పంచాయితీ పరిధిలో ఉన్న హౌసింగ్ లబ్ధిదారులకు కార్యమం ద్వారా అవగాహన కల్పించడం జరిగింది.ఈ స్కీమ్,ద్వారా మంజూరైన- గృహాలకు 2025 మార్చి 31 వ తేదీ వరకు మాత్రమే గవర్నమెంట్ నుంచి బిల్లులు వస్తాయని తెలిపారు.హౌసింగ్ లబ్ధిదారులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని,కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ సర్పంచులు,పంచాయతీ సెక్రెటరీలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు,తదితరులు పాల్గొన్నారు.

## సర్వేంద్రియానాం నయనం ప్రధానం



**పెద్దాపురం / సామర్లకోట, పెన్ పవర్, సెప్టెంబర్ 28 :** కంటి సంరక్షణలో నిర్లక్ష్యం చేయకుండా ప్రతీ ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని ప్రముఖ నేత్ర వైద్యురాలు డాక్టర్ ఎన్. మాధురి పేర్కొన్నారు. దృష్టి హాస్పిటల్ ఆధ్వర్యంలో సామర్లకోట పట్టణంలోని స్థానిక అయోధ్యరామపురంలో గల మున్సిపల్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శనివారం ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యురాలు డాక్టర్ మాధురి మాట్లాడుతూ అన్ని అవ యవాల కంటే కన్ను ప్రధానమైందని, కంటి సంరక్షణలో సరైన జాగ్రత్తలు పాటించకపోతే దీర్ఘకాలిక ప్రభావాలకు గురికావాల్సి వస్తుందన్నారు. అనంతరం పాఠశాల హెచ్ఎం తోటకూర సాయి రామకృష్ణ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు.

## అక్టోబర్ 1న కలెక్టరేట్లో జాబ్ మేళా.

## కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్.

## వికాస వారి ఆధ్వర్యంలో జాబ్ మేళా.



**అమలాపురం పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 28** అక్టోబర్ ఒకటవ తేది మంగళవారం వికాస వారి ఆద్వర్యంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రావిలాల మహేష్ కుమార్ శని వారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అక్టోబర్ నెల ఒకటవ తేది మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు వికాస సంస్థ జిల్లా కార్యాలయము నందు జాబ్ మేళా నిర్వహిం చను న్నట్లు ఆయన తెలిపారు. జిల్లా లోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వికాస జిల్లా మేనేజర్ గోళ్ళ రమేష్ కంపెనీల వివరాలను వెల్లడించారు ఇండో ఏమ్ ఐ ఎం రేణిగుంట తిరుపతి యందు టెక్నీషియన్ గా ఎస్ ఎస్ సి, ఇంటర్, ఐటిఐ పాసైన 18 నుండి 30 సంవత్సరముల వయస్సు మరియు గూగుల్ పే నందు ఫీల్స్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ గా 22 నుండి 45 సంవత్సరముల , ఎస్ ఎస్ సి నుండి ఏదైనా డిగ్రీ వారికి డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పనిచేయటకు వికాస జిల్లా సంస్థ జిల్లా కార్యాలయం నందు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.

### వ్యాసరచన పోటీల్లో భవ్యశ్రీ ప్రతిభ



**పెద్దాపురం / సామర్లకోట, పెన్ పవర్, సెప్టెంబర్ 28 :** జిల్లా విద్య, వైద్య శాఖల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో తమ పాఠశాల విద్యార్థిని జిల్లా స్థాయిలో ప్రథమస్థానం సాధించినట్లు సామర్లకోట పట్టణంలోని బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ ఉన్నత పాఠశాల హెచ్ఎం తోటకూర సాయి రామకృష్ణ పేర్కొన్నారు. సేవ్ గర్ల్ చైల్డ్ అంశంపై శుక్రవారం కాకినాడలో నిర్వహించిన ఈ పోటీల్లో తమ పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థిని కె. భవ్యశ్రీ ప్రథమ స్థానంలో నిలిచి రూ. ఐదు వేలు నగదు ప్రోత్సాహానికి ఎంపికైందన్నారు. తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సృజనాత్మకత వంటి అంశాల్లో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని భవ్యశ్రీని ఎస్ఎంసీ చైర్మన్ అక్కిన చక్రధర్, వైస్ చైర్ పర్సన్ ఇంజరపు సునీత, ఎంఇఓలు వై.వి. శివరామకృష్ణయ్య, పి. పుల్లయ్య, ఉపాధ్యాయులు, తదితరులు అభినందించారు.

## టీ నర్సాపురంలో గ్రామసభ



**టీ నర్సాపురం, పెన్ పవర్, సెప్టెంబర్ 28:**మన ఇల్లు మన గౌరవంలో భాగంగా శనివారం టీ నర్సాపురంలో గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా బిజెపి జిల్లా నాయకులు యుగంధర్ మాట్లాడుతూ గ్రామాల్లో పెండింగ్లో ఉన్న కాలనీ ఇళ్లు తక్షణమే పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం పట్ల అధికారులు తక్షణమే స్పందించాలన్నారు .ప్రజలు కూటమికి అధికారం ఇచ్చారని వారి న్యాయం చేసేందుకు నిరంతరం శ్రమిస్తామన్నారు. ఇళ్లు పూర్తి చేసిన వారికి బిల్లులు కూడా సకాలంలో ఇస్తామని అధికారులు తెలిపారు. ఈ గ్రామ సభలో టీ.నరసాపురంలోని హిందూ స్మశాన వాటికను అభివృద్ధి పరచాలని అక్కడ షెడ్డు మంచినీటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు వినతిపత్రం ఇచ్చారు. సరైన కారణం లేకుండా విధులను తొలగించిన ఆశ వర్కర్ లక్ష్మి మంగను తిరిగి తీసుకోవాలని గండిగూడెం గ్రామ ప్రజలు మరియు ఆశ వర్కర్ల యూనియన్ వేరువేరుగా వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పాలేటీ సత్యనారాయణ సిహెచ్ నవీన్ సర్పంచ్ సునంద ఎండిఓ మంగ కుమారి సెక్రెటరీ లక్ష్మీనారాయణ హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు

### ప్రతి పేదవాడి సొంతింటికలే ప్రభుత్వ లక్ష్యం: తహసిల్దార్ సయ్యద్

### కవిటంలో మన ఇల్లు మన గౌరవం కార్యక్రమం



**పోడూరు, పెన్ పవర్, సెప్టెంబర్ –28:** ప్రతి పేదవాడి సొంత ఇంటికాడే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పోడూరు తహసిల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్ అన్నారు. కవిటంలో శనివారం మన ఇల్లు మన గౌరవం కార్యక్రమం సర్పంచి సిహెచ్ పూర్ణిమ అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సొంత ఇల్లు కలిగి ఉండాలని ప్రభుత్వం తాజాగా ఇంటి నిర్మాణానికి నిధులు పెంచిందన్నారు. అసంపూర్తిగా నిలిచిపోయిన ఇంటి నిర్మాణం పనులను త్వరితగతిన పూర్తి చేయాలని లబ్ధిదారులకు కోరారు. టిడిపి జిల్లా లీగల్ సెల్ నాయకులు, మాజీ సర్పంచి మేడపాటి గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ టిడిపి, జనసేన, బిజెపి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రస్తుతం ఖర్చులకు అనుగుణంగా ఇంటి రుణం సొమ్మును పెంచడం శుభపరిణామం అన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రెవెన్యూ హౌసింగ్ అధికారులు సిబ్బంది ఏపీఎం అవధాని పంచాయతీ వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వివేకానంద ఆరోగ్య కేంద్రానికి డిజిటల్ మోనిటరింగ్ మిషన్ బహుకరణ

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 28:**జెసిఐ రాజమహేంద్రవరం పెరల్స్ ఆధ్వర్యంలో శనివారం బొమ్మూరులో ఉన్న వివేకనంద ఆరోగ్య కేంద్రానికి డిజిటల్ మోనిటరింగ్ మిషన్ అందజేయటం జరిగింది. వైద్యం అత్యంత ఖరీదైన ఈ రోజుల్లో పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందజేస్తున్న వివేకానంద ఆరోగ్య కేంద్రానికి మరింత మెరుగైన వైద్య సేవలు అందించడానికి తమ వంతు సహకారంగా జెసిఐ రాజమహేంద్రవరం పెరల్స్ విలువైన డిజిటల్ మోనిటరింగ్ మిషన్ అందజేసారు. వివేకానంద ఆరోగ్య కేంద్రం డాక్టర్ పుల్లారావు మాట్లాడుతూ రోగులకు మరింత ఖచ్చితమైన వైద్య పరీక్షలు చేయడానికి ఈ డిజిటల్ మోనిటరింగ్ మిషన్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. సమాజానికి తమ వంతు సహాయం చేసే స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, సేవకులు ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందిస్తే మరింత విస్తృతంగా వైద్య సేవలు అందించడానికి ఉపకరిస్తుందని అన్నారు, ఈ వైద్య పరికరం అందించిన జేసిఐ రాజమహేంద్రవరం పెరల్స్ అధ్యక్షురాలు రామదేవు గీత గారికి, మిగిలిన సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.
ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ (జెసిఐ) జోన్ ప్రెసిడెంట్ జెసి కృష్ణ భాస్కర్




మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తన చుట్టూ ఉన్న సమాజంలో అవసరాలను గుర్తించి తమ వంతు సహకారం అందిస్తూ ఉన్నతమైన, ఆదర్శవంతమైన వ్యక్తిగా జీవిస్తూ మెరుగైన సమాజంలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. మంచి సామాజిక కార్యక్రమాలను నిర్వర్తిస్తూ మిగిలిన జెసిఐ గ్రూపులకు ఆదర్శవంతంగా నిలుస్తున్న జెసిఐ రాజమహేంద్రవరం పెరల్స్ సభ్యులను అభినందించారు.



అధ్యక్షురాలు జెసి రామదేవు గీత మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం తమకు ఎంతో సంతోషాన్నిస్తుందని అన్నారు. సమాజ సేవకు మేము సైతం అంటూ ముందుకు వచ్చి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ జెసి లావణ్య, కోశాధికారి ఐశ్వర్య, ఐపిపి జెసి వాసవి, జెసి శ్రీకన్య, జెసి వాసవి చైతన్య, రోగులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్షకుసంఘీభావంగా బత్తులదంపతులు మహా యాగహోమాలు

**కోరుకొండ, పెన్ పవర్, సెప్టెంబర్ 28 :** ఆంధ్రరాష్ట్రఉపముఖ్యమంత్రి కొణిదలపవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావంగా రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తులబలరామకృష్ణ, ఆయన సతీమణి వెంకటలక్ష్మిల ఆధ్వర్యంలోమహాయాగాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు స్థానిక విలేకరులతోమాట్లాడుతూ తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిపవిత్ర ప్రసాదం లడ్డు తయారీలో కల్తీచేసిన నెయ్యి వినియోగం భక్తజనకోటి మనోభావాలను దెబ్బ తీసిందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటైన పాలక మండలి వ్యవహార శైలి, లడ్డూ కల్తీ ద్వారా చేసిన అపచారానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిపవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్షకు శ్రీకారం చుట్టారని, పవన్ కళ్యాణ్, చేస్తున్న ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావంగా రాజానగరం నియోజకవర్గంలో ఈమహాయాగాన్ని నిర్వహిస్తున్నామన్నారు.కోరుకొండ మండలం గాదరాడ గ్రామంలో తన స్వగృహం లోను, ఓం శివశక్తి పీఠం లోను గత మూడు రోజులుగా ఉదయం 11 గంటలనుండి మహా యాగం చేస్తున్నామన్నారు. అలాగే తిరుమల ప్రసాదాన్ని భక్తులు పరమ పవిత్రంగా భావిస్తారని, లడ్డూతయారీలో కల్తీని కలలో కూడా ఊహించలేమని, దైవానికి ఎవరి వల్ల అపచారం జరిగినా అపచారం చేసినవారికి ఆపశ్చాత్తాప భావన లేకపోయినా లోక క్షేమం కోసం ప్రాయశ్చిత్త దీక్ష చేయాలని పవన్ కళ్యాణ్ సంకల్పించారన్నారు. అలాగే ఈ నెల 30వ తేదీ సోమవారం కోరిన కోర్కెలు



తీర్చే కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి 660 మెట్లను కడిగి వాటికి పసుపు కుంకాలతో వేద మంత్రోచ్ఛరణలతో ప్రాయశ్చిత్త కార్యక్రమం నిర్వహించనున్నామని ఈ కార్యక్రమానికి కూటమి ప్రభుత్వం తెలుగుదేశం బిజెపి జనసేన కార్యకర్తలు నాయకులు వీర మహిళలు భక్తులు పాల్గొని ఈకార్యక్రమాన్నివిజయవంతం చేయాలని బత్తుల బలరామకృష్ణ కోరారు. రాష్ట్రవ్యాప్తంగాజనసేన ఎమ్మెల్యేలు, నాయకులు, పార్టీ శ్రేణులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు, హోమాలు, ధార్మిక కార్యక్రమాలు చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### పవన్ కళ్యాణ్ దీక్షకు మద్దతు గా ౦ అమలాపురంలో ర్యాలీ...



**అమలాపురం పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 28:**శ్రీవారి లడ్డు అపవిత్రం చేయిం చిన వారినిశిక్షించాలనికోరుతూ జనసేనపార్టీఆధ్వర్యంలోశనివారం ఉదయం వేంటేశ్వరస్వామి వారి ఆలయం నుండి అప్పన పల్లి శ్రీవారి ఆలయం వరకు జరిగిన పాదయాత్రలో పాల్గొని నిరసన తెలిపిన అమలాపురం పార్లమెంటు సభ్యులు గంటి హరీష్ మాధుర్,రాష్ట్ర తెలుగు దేశం పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి మెట్ల రమణబాబు, మున్సిపల్ కౌన్సిలర్ ఏడిద శ్రీను,లింగోలు పండు,కల్వకొల ను తాతాజీ,తిక్కరెడ్డి శ్రీనివాస్, ఇసుకపట్ల రఘుబాబు,మోకా వెంకట సుబ్బారావు,డా.మాన స,తదితర నాయకులు పాల్గొన్నారు

## తిరుమల లడ్డూ వ్యవహారంపై సుప్రీం కోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపించండి





### ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు

**మండపేట. పెన్ పవర్. సెప్టెంబర్ 28:**ప్రపంచ వ్యాప్తంగా చర్చకు దారి తీసిన తిరుమల లడ్డూ వ్యవహారంపై భారత అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీం కోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపిస్తే అసలు విషయాలు బహిర్గతమవుతాయని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ ఇచ్చిన పిలుపు మేరకు శనివాంర ఉదయం కలువపువ్వు సెంటర్లో గల వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో ప్రక్షాళన కార్యక్రమాన్ని చేశారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ నలుమూలల వందలాది మంది కార్యకర్తలు హాజరయ్యారు. తొలుత విజయలక్ష్మి నగర్లో వున్న వైఎస్సార్ సీపీ కార్యాలయం నుంచి తోట త్రిమూర్తులు ఆధ్వర్యంలో మోటారు సైకిళ్ల ర్యాలీ నిర్వహించారు. రాజరత్న సెంటర్, బస్ స్టాండ్, వాణీమహల్ జంక్షన్ మీదుగా కలువపువ్వు సెంటరుకు చేరుకున్నారు. ఈ ర్యాలీలో మున్సిపల్ చైర్పర్సన్ పతివాడ దుర్గారాణి మూడు మండలా జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్ లు పాల్గొన్నారు.ఎమ్మెల్సీ తోట మాట్లాడుతూ భగవంతుడు అందరికి ఆరాధ్యుడేనని అటువంటి భగవంతునికి మతాలు అంటగట్టడం మహాపాపం అన్నారు. ఎన్నో జన్మల పుణ్యఫలితంగా అన్ని రకాల జన్మలు ఎత్తిన తర్వాత మానవ జన్మను మనకు భగవంతుడు ప్రసాదించాడని ఈ జన్మను పవిత్రంగా చరితార్థం చేసుకోవాలే తప్ప మత ద్వేషాలకు పోకూడదన్నారు. అయితే కొందరు దుర్మార్గులు రాజకీయాల్లో మతాలను చొప్పిస్తున్నారని తన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అనేక సార్లు గత పదమూడు సంవత్సరాలుగా తిరమలను దర్శించుకున్నారని వందలాది పర్యటనలు చేశారని అప్పుడు లేని నిబంధనలు నేడు తాజాగా ఆయనకు ఆపాదించడం రాజకీయం కాదా అని ఆయన ప్రశ్నించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర నేతలు రెడ్డి రాధాకృష్ణ, కర్రి పాపారాయుడు, పుట్టపూడి అబ్బు, కురుపూడి రాంబాబు, మేడిశెట్టి సత్యవేణి దుర్గారావు, వుండమట్ల శ్రీనివాస్, నవుడు వెంకటరమణ, పిల్లా వీరబాబు, ముమ్మిడి వరపు బాపిరాజు, వైఎస్సార్ సీపీ మున్సిపల్ కౌన్సిలర్లు, శెట్టి నాగేశ్వరరావు, అలీఖాన్ బాబా, కార్యకర్తలు, నాయకులు, అభిమానులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## కనువిందు చేసిన ఇంద్రధనస్సు



**కడియం, పెన్ పవర్, సెప్టెంబర్ 28:**వినీల ఆకాశంలో ఎన్నో వింతలు చోటుచేసుకుంటున్నాయి. వర్షాకాలం వచ్చిందంటే చిరుజల్లులకు సూర్యకిరణాలు తోడైతే సప్తవర్ణ మిళితమైన ఇంద్రధనస్సు ఆకాశంలో ఆవిర్భవిస్తుంది. ఆకాశంలో అరుదుగా కనిపించే ఈ అద్భుత దృశ్యం శనివారం సాయంత్రం కడియం మండలం వేమగిరి కడియపులంక మధ్యలో దర్శనమిచ్చింది. సాయంసంధ్య వేళ ఏర్పడిన ఈ రంగుల హరివిల్లు ఇంద్రధనస్సు నగరవాసులకు కనువిందు చేసింది. పలువురు చిన్నారులతోపాటు పెద్దలు కూడా ఈ దృశ్యాన్ని చూసి ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేసారు. జాతీయ రహదారిపై ప్రయాణికులు ఆగి మరీ ఇంద్రధనస్సు ఫొటోలు, వీడియోలు తీసుకొని సామాజిక మాధ్యమాల్లో పంచుకొన్నారు.

## క్రీడలు ఆరోగ్యనిస్తాయి

## ఎస్సై సతీష్



**గోపాలపురం, పెన్ పవర్, సెప్టెంబర్ 28.** క్రీడలు శారీరక మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని గోపాలపురం ఎస్సై కే సతీష్ కుమార్ అన్నారు. గోపాలపురం పెద్ద గూడెం లో అంబేద్కర్ మెమోరియల్ జిల్లాస్థాయి జూనియర్ వాలీబాల్ పోటీలను ఎస్సై సతీష్ కుమార్ శనివారం రాత్రి ప్రారంభించారు. మూడు రోజులపాటు జరిగే ఈ పోటీల్లో 30 జట్లు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ యువత విద్యతోపాటు క్రీడలపై ఆసక్తి చూపించాలి అన్నారు. క్రీడాకారులు శారీరకంగా మానసికంగా దృఢంగా, ఆరోగ్యంగా ఉంటారు అన్నారు. యువత విరామ సమయాల్లో ఆటలు ఆడడం ద్వారా ఎంతో ఉల్లాసంగా ఉంటారు. క్రీడల్లో రాణించిన ఎందరో యువకులు నేడు ఎంతో ఉన్నతమైన స్థితిలో ఉన్నారన్నారు. యువత సమాజానికి వెన్నుముక లాంటి వారు కాబట్టి వ్యసనాలకు గురికాకుండా సత్ పౌరులుగా జీవించాలన్నారు. నిర్వాహకులు మాట్లాడుతూ పోటీలలో విజేతలగా నిలిచిన వారికిప్రథమ బహుమతి 15000, ద్వితీయ బహుమతి 12000, తృతీయ బహుమతి 8000 రూపాయలు తోపాటు జ్ఞాపికలను అందించనున్నామన్నారు. బేతాళ శ్రీనివాసరావు, చింతలపూడి శ్రీనివాసరావు, బొంత సూరిబాబు, కోనాల కిరణ్ కుమార్, చోళ్ల నాని, తప్పెట్ల కిషోర్, బి రామకుమార్, బత్తిన ప్రవీణ్ కుమార్, కోనాల సుధాకర్,

## నవరత్న ఖచిత స్వర్ణకిరీటం గ్రామోత్సవానికి బ్రహ్మరథం

### విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు

**కోరుకొండ, పెన్ పవర్, సెప్టెంబర్ 28:** కోరుకొండమండలగ్రామాలలో శనివారం నిర్వహించిన గోకవరం దేవిచౌక్ శ్రీ కనకదుర్గ అమ్మవారి నవరత్న ఖచిత స్వర్ణ కిరీటం గ్రామోత్సవాలకు ప్రతి చోట నుండి భక్తులు, మహిళలు బ్రహ్మరథం పట్టారని, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గోకవరం కనకదుర్గమ్మ వారికి గత ఏడాది స్వర్ణకిరీటం చేయించాలని సంకల్పించమన్నారు. భక్తులు 7 లక్షలు రూపాయలు విరాళాలు ఇవ్వగా,తాను 14 లక్షలు రూపాయలు విరాళంగా ఇచ్చి, స్వర్ణ కిరీటం తయారు చేయించడం జరిగిందని తెలిపారు. ఈ ఏడాది దసరా ఉత్సవలలో భాగంగా వచ్చే నెల 4 తేదీన అమ్మవారికి స్వర్ణ కిరీటంఅలంకరిస్తామన్నారు. భక్తులకు దర్శనార్థం స్వర్ణకిరీటంగ్రామోత్సవాలు నిర్వహిస్తున్నామని, దీనిలో భాగంగా కోరుకొండ మండలంలో కనుపూరు, గాదరాడ, కోరుకొండ, కాపవరం,పశ్చిమగానుగూడెం, శ్రీరంగపట్నం, కోటి, రాఘవాపురం, కేశవరం, బొల్లెద్దుపాలెం, గరగలంపాలెం గ్రామాలలో రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు స్వర్ణ కిరీటాన్ని శిరస్సు పై పెట్టుకొని ఊరేగింపుగా గ్రామోత్సవం నిర్వహించారు. ఆయా గ్రామాలలో భక్తులు మహిళలు



అడుగడుగునా నీరాజనాలు, హారతులు పట్టి అమ్మవారి స్వర్ణ కిరీటాన్ని కనులారాదర్శించుకున్నారు. ఈకార్యక్రమంలోగోకవరం గ్రామ పెద్ద దాసరి తమ్మన్న దొర,రామసేన సభ్యులుమామిడి అయ్యప్ప,ఇనకోటి బాపన్నదొర,తామర్ల రాంబాబు, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాధ రావు శర్మ, కట్టా నూకేశ్వర విజయ్ కళ్యాణ్, సుబ్రహ్మణ్యం, దాసరి ధర్మరాజు, గంగ్రెడ్డి సన్యాసి రావు, బొమ్మిరెడ్డి శ్రీనివాస రావు, మహిపాల దుర్గా రావు, మంగరౌతు పద్దరాజు, మందపాటి సతీష్, పలు దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సుందర సీతారామస్వామి వారికి ప్రత్యేక పూజలు

### - మండల వై.సి.పి.నాయకులు కార్యకర్తలు





**వి.ఆర్.పురం పెన్.పవర్.సెపెంబర్.28**వై.యస్.ఆర్.సి.పి రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి,ఆదేశానుసారం మండల కేంద్రం లోని రెండవ భద్రాద్రిగా పేరు గాంచిన,శ్రీ సుందర సీతారామస్వామి వారి దేవస్థానం శ్రీరామగిరి లో వై.సి.పి నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు,ఈ సందర్భంగా మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు,యస్.సిసెల్ రాష్ట్ర కార్యదర్శి మాచర్ల గంగయ్య మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,కూటమి ప్రభుత్వం ఈ వంద రోజులలో ప్రజలకు చేసింది.ఏమి లేదని,అంత చేసాం ఇంత చేసాం అని వారి డబ్బా వారు కొట్టుకోవటం తప్పా ప్రజలకు చేసింది.ఏమి లేదని కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను గాలికి వదిలేసి,ప్రజల చూపును మళ్లించటం కోసం వైసీపీ ప్రభుత్వం హయాంలో లో ప్రముఖ పుణ్యక్షేత్రం అయినా తిరుమల తిరుపతి లడ్డు ప్రసాదం లో కల్తీ నెయ్యి వాడరని,అసత్య ఆరోపణలు కూటమి ప్రభుత్వం చేసిందని, అన్నారు.

నిజంగా మా ప్రభుత్వం హయాంలో లో ప్రసాదం లో కల్తీ జరిగి ఉంటే ఇప్పుడు అధికారంలో ఉన్నది.మీ కూటమి ప్రభుత్వం మే కాబట్టి సిబిఐ తో విచారణ జరిపి దోసులను గుర్తించవచ్చు కదా అది మాని ఆరోపణలు చేసి గుళ్ల మెట్లు కడగటం ఏమిటని,అన్నారు.అధికారం లోకి రాకముందు నేను చేగువేరా సిద్ధాంతలని,కమ్యూనిస్ట్ ల సిద్ధాంతలని,ఫాలో అవుతానని, ప్రగాల్బాలు పలిన పవన్ కళ్యాణ్,ఇప్పుడు మోదీ భక్తుడు అయ్యాడని,వారున్నారు. దేవదేవుడిని అడ్డుపెట్టుకొని రాజకీయ్యం చేస్తున్న మీకు ఆ దేవదేవుడే తగిన బుద్ధి చెప్పాలని,ఈ రోజున శ్రీరామగిరి పుణ్యక్షేత్రం లో ఆ శ్రీరామునికి పూజలు చేస్తున్నామని, వరన్నారు.మత పరమైన అల్లర్లు సృష్టించటానికే చంద్రబాబు కూటమి నాయకులు ఇటువంటి వ్యాఖ్యలు చేస్తున్నారని, ఇకనైనా నీచ రాజకీయ్యాలు మాని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరాలని,వరన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు జేసీస్ మండల కన్వీనర్ బొడ్డు సత్యనారాయణ,వైస్ మండల కన్వీనర్, యువజన విభాగం మండల అధ్యక్షులు చిక్కాల బాలు,వైస్ ఎంపీపీ ముత్యాల భవాని,చిన్నమట్టపల్లి,పిట్టా రామారావు, రేఖపల్లి ఎంపీటీసీ బంధం విజయలక్ష్మి,వడ్డీగూడెం సర్పంచ్ సోడి నరసమ్మ, రాజుపేట వడ్డాణపు శారదా,ఉప సర్పంచ్ ముంజుపు రాము,రాజుపేట మాజీ ఎంపీటీసీ పెట్ట బద్ధతైవు శ్రీరామగిరి దేవస్థానం మాజీ చైర్మన్ రేవు బాలరాజు,శ్రీరామగిరి, చింరేవుపల్లి రాజుపేట, రేఖపల్లి, వడ్డీగూడెం సీతంపేట కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ తోటను మర్యాద

## పూర్వకంగా కలిసిన కమిషనర్



**మండపేట.పెన్ పవర్ సెప్టెంబర్ 28 :**మండపేట మున్సిపల్ కమిషనర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన టీవీ రంగారావు శనివారం ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులును మర్యాద పూర్వకంగా కలిశారు. విజయ లక్ష్మీ నగర్లోని వైసీపీ కార్యాలయంలో తోటను కలిసి ఆక్సిజన్ మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా తోట మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. కార్యాలయానికి వచ్చిన ప్రజల వినతులపై సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కరించాలన్నారు. శానిటరీ ఇన్ స్పెక్టర్ ముత్యాల సత్తిరాజు కూడా మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాన్ని అందించారు. ఎమ్మెల్సీ వెంట మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ దుర్గారాణి, వైసీపీ రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి రెడ్డి రాధాకృష్ణ, కౌన్సిల్ విప్ పోతంశెట్టి వరప్రసాద్, పార్టీ నాయకులు శెట్టి నాగేశ్వరరావు, సాధనాల శివ భగవాన్ వున్నారు.

# కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా మేం ముందుంటాం

### -ఘనంగా వైయస్సార్సీపి నూతన జిల్లా అధ్యక్షుడిగా మాజీ మంత్రి వేణు బాధ్యతలు స్వీకరణ మహోత్సవం



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 28** కార్యకర్తలకు ఏ కష్టమొచ్చినా ఎల్లవేళలా అందుబాటులో తాను, జక్కంపూడి రాజా, పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ మంత్రి వేణు, మాజీ శాసనసభ్యులు అంతా అండగా ఉంటామని, ఆరోగ్యపరంగా తాను అండగా ఉంటానని, సామాజికపరంగా వీరంతా అన్ని వేళాయెలలా అండగా ఉంటారని, ఎన్నికల్లో కార్యకర్తలు ఎంతో కష్టపడ్డారని వైయస్సార్సీపి రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ అన్నారు. శనివారం రాజమండ్రి ఆనంద్ రీజెన్సీ పందిరి ఫంక్షన్ హాల్ లో జరిగిన చెల్లు

బోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ పదవీ బాధ్యతల స్వీకరణ మహోత్సవంలో డాక్టర్ గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ ముందుగా వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులుగా నియమితులైన జక్కంపూడి రాజా, తూర్పుగోదావరి జిల్లా పార్టీ అధ్యక్షులుగా నియమితులైన మాజీమంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ కు పదవీ బాధ్యతల నేపథ్యంలో వారికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని, ఈ పదవులు ఇచ్చిన పార్టీ అధినేత జగనన్నకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఎన్నికల్లో కార్యకర్తలు ఎంతో కష్టపడి పని చేశారని అభినందించారు. ఎన్నికలు ముందే రావచ్చు అని, జక్కంపూడి రాజా వేణు నాయకత్వంలో కార్యకర్తలంతా పార్టీ పూర్వ వైభవానికి కృషి చేయాలన్నారు. రానున్న ఎన్నికల్లో తూర్పుగోదావరి జిల్లాలోని ఏడు అసెంబ్లీ స్థానాలను వైఎస్ఆర్సిపి కైవసం చేసుకోవాలన్నారు. నిత్యం పేషంట్లతో ఎంతో బిజీగా ఉండే డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ఎటువంటి నిరుత్సాహానికి తావు లేకుండా అందరికంటే ముందుగా పార్టీ కార్యక్రమంలో సురుగ్గా పాల్గొనడం వైఎస్ఆర్సిపి రాష్ట్ర విభాగం అధ్యక్షులు జక్కంపూడి రాజా అభినందించారు.

# తిరుమల పవిత్రతను కాపాడాలి

**రాజమహేంద్రవరం, పెన్ పవర్,సెప్టెంబర్ 28** తిరుమల పవిత్రతను, ప్రతిష్టను కాపాడాలని రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ పేర్కొన్నారు. రాజానగరం నియోజకవర్గం దివాన్ చెరువు గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం పార్టీ శ్రేణులతో కలిసి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ప్రత్యేక పూజలు చేసి స్వామి వారిని ప్రార్థించారు. పూజల అనంతరం ఆలయం బయట పార్టీ శ్రేణులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ కూటమి ప్రభుత్వ విధానాలను నిరసించారు. వెంకటేశ్వర స్వామి వారిని రాజకీయాల్లోకి లాగుతూ కూటమి ప్రభుత్వం పాపానికి వడిగడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.



రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ జగనన్న పిలుపు మేరకు దివాన్ చెరువు గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పార్టీ శ్రేణులు అంతా ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో మంచి అధికారం పొందినప్పటికీ కూటమి ప్రభుత్వం ప్రతీకారాలు, కక్ష సాధింపు దోరణితో మంచి ప్రభుత్వ మని తమకు తాముగా చెప్పుకుంటూ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తున్నారని విమర్శించారు. అవినీతి అక్రమాలు దౌర్జన్యాలతో రాష్ట్రాన్ని ముంచేస్తున్నారని, ఇది ఎంత మాత్రం మంచి ప్రభుత్వం కాదన్నారు. వెంకటేశ్వర స్వామిని రాజకీయాల్లోకి లాగి ఏదో అపచారం జరిగిందని, వెంకటేశ్వర స్వామిని కూడా రాజకీయాల్లోకి వాడుతున్నారని, ఇటువంటి కూటమి ప్రభుత్వానికి మంచి బుద్ధి ప్రసాదించాలన్నారు. తిరుమల పవిత్ర తాను కాపాడాలని, వెంకటేశ్వర స్వామి వారి ఆగ్రహానికి గురి కావద్దని ప్రభుత్వానికి చెప్తున్నామని డాక్టర్ గూడూరి శ్రీనివాస్ అన్నారు.

ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి గూడూరి రాధిక, నాయకులు

రాజానగరం జడ్పిటిసి వాసంశెట్టి పెద్ద, దుళ్ల ఉపసర్పంచ్ తోకల శ్రీను, ఈలి గోపాలం, గంగిశెట్టి సోమేశ్వరరావు, పలివెల స్వామి, ఎస్ వి ఎల్, తరుణ్, దుర్గారావు, వంకాయల సత్తిబాబు, సుంకర అంజిబాబు, భవాని శంకర్, మార్గాని బుజ్జిబాబు, సాంబశివరావు, దాసరి శ్రీనివాసరావు రెడ్డి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నవరత్న ఖచిత స్వర్ణకిరీటం గ్రామోత్సవానికి బ్రహ్మరథం

### విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన

### అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు




**కోరుకొండ, పెన్ పవర్, సెప్టెంబర్ 28:** కోరుకొండమండలగ్రామాలలో శనివారం నిర్వహించిన గోకవరం దేవిచౌక్ శ్రీ కనకదుర్గ అమ్మవారి నవరత్న ఖచిత స్వర్ణ కిరీటం గ్రామోత్సవాలకు ప్రతి చోట నుండి భక్తులు, మహిళలు బ్రహ్మరథం పట్టారని, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గోకవరం కనకదుర్గమ్మ వారికి గత ఏడాది స్వర్ణకిరీటం చేయించాలని సంకల్పించమన్నారు. భక్తులు 7 లక్షలు రూపాయలు విరాళాలు ఇవ్వగా,తాను 14 లక్షలు రూపాయలు విరాళంగా ఇచ్చి, స్వర్ణ కిరీటం తయారు చేయించడం జరిగిందని తెలిపారు. ఈ ఏడాది దసరా ఉత్సవలలో భాగంగా వచ్చే నెల 4 తేదీన అమ్మవారికి స్వర్ణ కిరీటంఅలంకరిస్తామన్నారు. భక్తులకు దర్శనార్థం స్వర్ణకిరీటంగ్రామోత్సవాలు నిర్వహిస్తున్నామని, దీనిలో భాగంగా కోరుకొండ మండలంలో కనుపూరు, గాదరాడ, కోరుకొండ, కాపవరం,పశ్చిమగానుగూడెం, శ్రీరంగపట్నం, కోటి, రాఘవాపురం, కేశవరం, బొల్లెద్దుపాలెం, గరగలంపాలెం గ్రామాలలో రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు స్వర్ణ కిరీటాన్ని శిరస్సు పై పెట్టుకొని ఊరేగింపుగా గ్రామోత్సవం నిర్వహించారు. ఆయా గ్రామాలలో భక్తులు మహిళలు అడుగడుగునా నీరాజనాలు, హారతులు పట్టి అమ్మవారి స్వర్ణ కిరీటాన్ని కనులారాదర్శించుకున్నారు.ఈకార్యక్రమంలోగోకవరం గ్రామ పెద్ద దాసరి తమ్మన్న దొర,రామసేన సభ్యులుమామిడి అయ్యప్ప,ఇనకోటి బాపన్నదొర,తామర్ల రాంబాబు, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాధ రావు శర్మ, కట్టా నూకేశ్వర విజయ్ కళ్యాణ్, సుబ్రహ్మణ్యం, దాసరి ధర్మరాజు, గంద్రేడ్డి సన్యాసి రావు, బొమ్మిరెడ్డి శ్రీనివాస రావు, మహిపాల దుర్గా రావు, మంగరౌతు పద్దరాజు, మందపాటి సతీష్, పలు దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు చిన్నతనం నుంచే ఈ మూడు విషయాలు నేర్పించమంటున్న చాణక్య.. ఎందుకంటే

తల్లిదండ్రులు తమ పిల్లలకు చిన్నతనం నుంచే కొన్ని విషయాలు నేర్పిస్తారు. పిల్లల పెంపకంపై శ్రద్ధ చూపలేక లేదా కొన్ని ముఖ్యమైన విషయాలను అర్థం చేసుకోవడంలో విఫలమైన తల్లిదండ్రులు కొందరు ఉన్నారు. అటువంటి పరిస్థితిలో ఆచార్య చాణక్యుడు ప్రకారం తల్లిదండ్రులు తమ పిల్లలకు చిన్నప్పటి నుంచి నేర్పవలసిన 3 విషయాలు ఉన్నాయి. వీటితో పిల్లల జీవితంలో విజయం సాధించడమే కాదు.. దేశ ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేస్తుందని చెప్పారు చాణక్య.

తల్లిదండ్రులు తమ పిల్లల గురించి ఎప్పుడూ ఆందోళన చెందుతారు. తమ బిడ్డ ఎలా పెరిగి పెద్దవుతాడు? వారి భవిష్యత్తు ఎలా ఉంటుంది? పెద్దయ్యాక ఏమవుతాడు? అంటూ చిన్నప్పటి నుంచి తల్లిదండ్రులు తమ పిల్లల విషయంలో ఆందోళన చెందుతూ.. భవిష్యత్ కోసం తగిన జాగ్రత్తలు తీసుకుంటారు. పిల్లలకు చిన్ననాటి అలవాట్లు మంచివైనా, చెడ్డవైనా శాశ్వతంగా మారుతాయని.. అటువంటి అలవాట్లు వారిని త్వరగా వీడిపోవని నమ్ముతారు. అందుకే తల్లిదండ్రులు తమ పిల్లలకు చిన్నతనం నుంచే కొన్ని విషయాలు నేర్పిస్తారు. పిల్లల పెంపకంపై శ్రద్ధ చూపలేక లేదా కొన్ని ముఖ్యమైన విషయాలను అర్థం చేసుకోవడంలో విఫలమైన తల్లిదండ్రులు కొందరు ఉన్నారు. అటువంటి పరిస్థితిలో ఆచార్య చాణక్యుడు ప్రకారం తల్లిదండ్రులు తమ పిల్లలకు చిన్నప్పటి నుంచి నేర్పవలసిన 3 విషయాలు ఉన్నాయి. వీటితో పిల్లల జీవితంలో విజయం సాధించడమే కాదు.. దేశ ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేస్తుందని చెప్పారు చాణక్య.

ఎవరైనా సరే ఎప్పుడూ దేనికోసం అబద్ధాలను ఆశ్రయించకూడదని చాణక్యుడు చెప్పాడు. సత్య మార్గాన్ని అనుసరించే వ్యక్తులకు చెడు జరగదు. అలాంటి వారి జీవితంలో తక్కువ సమస్యలు ఉంటాయి. ఒక్కసారి చెప్పిన అబద్ధాన్ని దాచాలంటే మరిన్ని అబద్ధాలు చెప్పాలి అంటారు. కనుక పిల్లలు చిన్నప్పటి నుండి సత్యమార్గాన్ని అనుసరించేలా చెయ్యాలి. ఇలాంటి పిల్లలు భవిష్యత్తులో మంచి సమర్థులు అవుతారు. అందుకే చాణక్యుడు ఎప్పుడూ పిల్లలు నిజమే మాట్లాడేలా చూడాలని సూచించాడు.



క్రమశిక్షణతో ఉండడం నేర్పండి

ఎవరి జీవితంలోనైనా క్రమశిక్షణ చాలా ముఖ్యం. ఎందుకంటే క్రమ శిక్షణ ప్రతిచోటా పాటించడం అలవాటు అవుతుంది. పాఠశాల్లో, కళాశాలల్లో, లేదా ఆఫీసులో కూడా క్రమ శిక్షణ పాటించడం అలవాటు అవుతుంది. అందుకే పిల్లలకు చిన్నతనం నుండే క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని అలవాటు చేస్తే వారికి భవిష్యత్తులో ఎంతో మేలు జరుగుతుంది. వ్యక్తికి సంబంధించిన అన్ని సమస్యలు తొలగిపోతాయి. క్రమశిక్షణ కలిగిన వ్యక్తి సమాజంలో గౌరవించబడతాడు. వారి ఆరోగ్యం కూడా ఇతరుల కంటే మెరుగ్గా ఉంటుంది. క్రమశిక్షణ అనేది వ్యక్తికి సమయం విలువను తెలియజేస్తుంది. ఆచార్య చాణక్యుడు ప్రపంచంలో సమయం కంటే శక్తివంతమైనది ఏదీ లేదని చెప్పారు. వ్యక్తి ఎలా ఉన్నాడో అని అతని రూపాన్ని బట్టి కాదు.. ఆ వ్యక్తీ ప్రవర్తనను బట్టి నిర్ణయించబడుతుంది. పిల్లలకు చిన్నతనం నుండి మంచి విలువలను అలవాటు చేస్తే తల్లిదండ్రుల పేరును ఎప్పటికీ కించపరిచేలా ప్రవర్తించరు. పైగా విలువతో ఉన్న వ్యక్తులకు సంఘంలో గౌరవం లభించడమే కాదు తమ కుటుంబానికి కీర్తి ప్రతిష్టలు చేకూరుతాయి. అందువల్ల తల్లిదండ్రులు తమ పిల్లలకు చిన్నతనం నుండే మంచి విద్యను అందించి వారి జీవితానికి సంబంధించిన నిజమైన ఆదర్శాలను పరిచయం చేయాలి. పిల్లల ప్రవర్తనలో ప్రేమ, సామరస్యం, స్వచ్ఛత, సహజత్వాన్ని పెంపొందించేలా జాగ్రత్త వహించాలని ఆచార్య చాణక్య చెప్పారు. ఇలా చేయడం వలన పిల్లల భవిష్యత్ కు మరింత సహాయం చేస్తుంది. సమాజంలో అభివృద్ధి చెందుతాడు.

# వర్మకు ఫస్ట్ లిస్ట్ లో ప్లేస్ ఎక్కడ

**కాకినాడ, సెప్టెంబర్ 28, పెన్ పవర్:** రాష్ట్రంలో టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి.. నామినేటెడ్ పదవుల కోసం ఆశావహులు ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో రెండు రోజుల క్రితం ప్రభుత్వం పలు నామినేటెడ్ పోస్టులను భర్తీ చేసింది. రాష్ట్రంలో మొత్తం 99 మందితో తొలి నామినేటెడ్ పదవుల జాబితాను కూటమి ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో బీసీ, ఎస్సీ, మైనార్టీ ఎస్టీలకు పెద్దపీట వేసినట్లుగా ప్రకటించారు. ఉమ్మడి జిల్లా నుంచి ఏడు కార్పొరేషన్లల్లో 14 మందికి తొలి జాబితాలో అవకాశం కల్పించారు. అందులో జనసేనకు ఒక కార్పొరేషన్ చైర్మన్, నాలుగు కార్పొరేషన్లకు డైరెక్టర్లు పదవులు దక్కాయి. టీడీపీకి ఎనిమిది డైరెక్టర్ పదవులు దక్కాయి. బీజేపీ ఒక డైరెక్టర్ పదవి దక్కింది. అందులో భాగంగా రాష్ట్ర పౌరసరఫరాల కార్పొరేషన్ చైర్మన్‌గా.. కాకినాడ సిటీ నియోజకవర్గానికి చెందిన జనసేన నేత తోట మెహర్ సీతారామ సుధీర్‌కు కేటాయించారు. పౌరసరఫరాల సంస్థలో డైరెక్టర్లుగా పెద్దాపురానికి చెందిన బీజేపీ నాయకురాలు తుమ్మల పద్మజ, ముమ్మిడివరానికి చెందిన టీడీపీ నాయకులు మోకా ఆనందసాగర్, కాకినాడ సిటీకి చెందిన జనసేన నాయకురాలు కడలి ఈశ్వరికి నియమించారు. పద్మశాలి వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్లుగా రాజమండ్రి సిటీకి చెందిన టీడీపీ నేత హరి కిషోర్, రాజమండ్రి రూరల్‌కి చెందిన టీడీపీ నేత ఎం. శివ సత్య ప్రసాద్, పిఠాపురానికి చెందిన టీడీపీ నేత తాడే సత్యనారాయణ, పిఠాపురానికి చెందిన జనసేన నేత సూరిశెట్టి నాగకృష్ణను నియమించారు. ఏపీ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో రాజమండ్రి సిటీకి చెందిన టీడీపీ నేత ఎర్రా వేణుగోపాల్ రెడ్డికి పదవి దక్కింది. టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో రాజమండ్రి సిటీకి చెందిన టీడీపీ నాయకుడు వాసిరెడ్డి రాంబాబు, జనసేనకు చెందిన గంటా స్వరూప దేవికి, ఏపీ మార్క్ ఫెడ్‌లో డైరెక్టర్‌గా రాజోలుకు చెందిన జనసేన నేత గుండుబోగుల నరసింహారావుకు, స్టేట్ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా అమలాపురం టీడీపీ నాయకురాలు, మాజీ ఎమ్మెల్యే చిల్లా జగదీశ్వరికి, రాష్ట్ర వినియోగదారుల పరిరక్షణ కౌన్సిల్ సభ్యులుగా ముమ్మిడివరానికి చెందిన టీడీపీ నాయకుడు నాగిడి నాగేశ్వరరావులకు అవకాశం దక్కింది. ఎప్పటి నుంచో పదవులను ఆశిస్తున్న ఆశావహులకు మొదటి జాబితాలో అవకాశం దక్కకపోవడంతో నిరాశ చెందారు. ప్రధానంగా గడచిన ఎన్నికల్లో టికెట్ ఆశించి, పొత్తుల వల్ల త్యాగం చేసిన వారికి భంగపాటు తప్పలేదు. వాస్తవానికి కూటమి సర్కారు అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ కొందరు మంతనాలు ప్రారంభించారు. జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, మంత్రులు చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ తమ ప్రతిపాదనలను వారి ముందు ఉంచారు. మాజీ ఎమ్మెల్యేలు, మంత్రులు, సీనియర్ నాయకులు నామినేటెడ్ పోస్టులను దక్కించుకునేందుకు ప్రయత్నించారు. మొదటి విడతలో కీలక కార్పొరేషన్ల పదవులను ప్రకటించినా పలువురికి అవకాశం రాలేదు. ఇందులో టీడీపీ జిల్లా అధ్యక్షుడుగా ఉన్న మెట్ట ప్రాంతానికి చెందిన జ్యోతుల నవీన్ కాకినాడ ఎంపీ సీటుని ఆశించారు. కానీ పొత్తులో భాగంగా జనసేనకు కేటాయించారు. ఇప్పుడు ఏదొక కార్పొరేషన్ పదవి దక్కుతుందని ఎదురు చూసినా నిరాశ ఎదురైంది. అయితే ఆయనకు డీసీసీబీ చైర్మన్ పదవి ఇస్తారనే ప్రచారం జరుగుతోంది. అలాగే పిఠాపురం నియోజకవర్గంలో పవన్ కళ్యాణ్ విజయం కోసం శ్రమించిన మాజీ ఎమ్మెల్యే ఎస్‌వీఎస్‌ఎన్ వర్మ.. మొదటి నుంచీ కీలక పదవి ఆశిస్తున్నారు. ఎమ్మెల్సీ పదవి ఇస్తామని గతంలో చంద్రబాబు హామీ ఇచ్చినా నేటికీ అమలు చేయలేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత రెండు ఎమ్మెల్సీ పదవులకు ఎన్నిక జరిగింది. అందులో ఒకటి టీడీపీ, మరొకటి జనసేనకు వెళ్లాయి. అయితే చంద్రబాబు హామీ ఇచ్చిన నేపథ్యంలో అప్పుడే అందరూ పిఠాపురం వర్మకు టీడీపీ తరపున ఎమ్మెల్సీ టిక్కెట్టు ఇస్తారని అనుకున్నారు. కానీ.. టీడీపీ తరపున సీ.రామచంద్రయ్యకు ఇచ్చి, వర్మకు మొండి చెయ్యి చూపించారు. ఇప్పుడు ఏదొక కార్పొరేషన్ చైర్మన్ పదవి అయినా దక్కుతుందని ఎదురు చూసినా ఈసారీ కూడా నిరాశ తప్పలేదు. అలాగే ఇదే నియోజకవర్గం నుంచి టీడీపీ సీనియర్ నేత అల్లుమల్లు విజయకుమార్, జనసేన సీనియర్ నాయకుడు తెలగంశెట్టి వెంకటేశ్వరరావు తదితరులు నామినేటెడ్ పదవులను ఆశించారు. కానీ దక్కలేదు. కాకినాడ రూరల్ నియోజకవర్గం నుంచి టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే పిల్లి సత్యనారాయణ, పిల్లి అనంతలక్ష్మి దంపతులు, టీడీపీ సీనియర్ నాయకుడు వాసిరెడ్డి ఏసుదాసు కూడా కార్పొరేషన్ పదవిని ఆశించి నిరాశ చెందారు. కాకినాడ సిటీ నియోజకవర్గం నుంచి ముత్తా గోపాలకృష్ణ మాజీ మంత్రిగా పని చేశారు. ఆ ఆయన కుమారుడు ముత్తా నవీన్ జనసేన సీనియర్ నాయకునిగా పని చేస్తున్నారు. ఆయన కూడా నామినేటెడ్ పోస్ట్ కోసం ఎదురు చూశారు. ప్రముఖ కాంట్రాక్టర్ జి.చంద్రమౌళి, మాజీ టీడీపీ కార్పొరేటర్లు తుమ్మల రమేష్, బాలాజీ, ప్రత్తిపాడు నియోజకవర్గానికి చెందిన జనసేన సీనియర్ నాయకుడు కత్తిపూడి బాబీలు పదవులు ఆశిస్తున్న వారిలో ఉన్నారు. పెద్దాపురం జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ తుమ్మల బాబు (రామస్వామి) కూడా ఎమ్మెల్సీ వస్తుందనే ఆశతో తొలుత ఉన్నారు. కానీ టీడీపీ, జనసేన కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత జరిగిన మొదటి ఎమ్మెల్సీ ఎన్నికల్లో జనసేన తరపున హరి ప్రసాద్‌ను ఆ పార్టీ రంగంలో దింపింది. దీంతో ఎమ్మెల్సీ పదవి ఆశించిన తుమ్మల బాబు భంగపాటు పడ్డారు. ఆ తరువాత కనీసం కార్పొరేషన్ పదవి అయిన వస్తుందని ఆశించారు. కానీ ఆ పదవి దక్కకపోవడంతో ఆయన కార్యకర్తలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పెద్దాపురంలో అసలు బలమే లేని బీజేపీకి కార్పొరేషన్‌లో స్థానం కల్పించారు. ఈ నియోజకవర్గంలో టీడీపీకి పదవులు ఉన్నాయి. ఏమీ లేని బీజేపీకి పదవులు ఉన్నాయి. కానీ బలమైన జనసేనకు మాత్రం ఒక్క పదవి కూడా లేదు. దీంతో జనసేన శ్రేణులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎందుకంటే పొత్తులో భాగంగా ఎమ్మెల్యే టిక్కెట్టు రాకపోయినప్పటీ, పార్టీని అంటిపెట్టుకుని ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ, ఏ కార్యక్రమం జరిగినా అక్కడికి పెద్దాపురం నుంచి బస్సులు పెట్టి జానాన్ని తీసుకెళ్లేవారు. అలాంటి తుమ్మల బాబుకు కార్పొరేషన్‌లో కూడా స్థానం దక్కకపోవడంతో జనసైనికులు ఆగ్రహంగా ఉన్నారు. తూర్పుగోదావరి జిల్లాలో రాజమండ్రి సిటీ నియోజకవర్గ టీడీపీ సీనియర్ నేత గన్ని కృష్ణ, జనసేన నాయకుడు అనుశ్రీ సత్యనారాయణ, నిడదవోలు నియోజకవర్గం నుంచి మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శ్రీనివాస నాయుడు, కొవ్వూరు నియోజకవర్గానికి చెందిన మాజీ మంత్రి జవహర్, రాజానగరం నియోజకవర్గం నుంచి సీనియర్ టీడీపీ నేత ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బొడ్డు వెంకటరమణ చౌదరి, గోపాలపురం నియోజకవర్గం నుంచి మాజీ జిల్లా పరిషత్తు చైర్మన్ టీడీపీ నేత నామినేటెడ్ పదవులను ఆశించి భంగపడ్డారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం నియోజకవర్గం జనసేన సీనియర్ నాయకులు లింగోలు పండు, పి.గన్నవరం నియోజవర్గం నుంచి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన ఉపాధ్యక్షుడు సిరిగినీడి వెంకటేశ్వరరావు, రాజోలు నియోజకవర్గానికి చెందిన జనసేన సీనియర్ నాయకులు గెడ్డం మహాలక్ష్మి ప్రసాద్, రాపాక రమేష్, రామచంద్రాపురం నుంచి మాజీ ఆర్టీసీ జిల్లా రీజినల్ చైర్మన్ గా పనిచేసిన టీడీపీ నేత పితాని బాలకృష్ణ, జనసేన నుంచి కె.చంద్రశేఖర్, కొత్తపేట నియోజకవర్గంలో జనసేన ఇంఛార్జ్ బండారు శ్రీనివాసరావు, మండపేట జనసేన నియోజకవర్గం ఇంఛార్జ్ లీలా కృష్ణ తదితరులు పోస్టులను ఆశించినా ఈ సారి నిరాశ తప్పలేదు. ప్రస్తుతం వివిధ కార్పొరేషన్ల పదవులను మాత్రమే ప్రకటించిన నేపథ్యంలో ఇంకా వ్యవసాయ మార్కెట్ కమిటీలు, ఆలయ కమిటీలు, కౌడా చైర్మన్, డైరెక్టర్లు, టీటీడీ ట్రస్టు బోర్డు సభ్యులు, జిల్లా గ్రంథాలయాల సంస్థల చైర్మన్లు, డీసీసీబి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, పిఠాపురంలో కుక్కుటేశ్వర స్వామి దేవస్థానం, శ్రీపాద శ్రీవల్లభ గుడి, శ్రీ సంస్థాన సత్రం.. ఇలా పలు పదవులు భర్తీ చేయాల్సి ఉంది. ఈ సారైనా అవకాశం దక్కించుకునేందుకు మంతనాలు జరుపుతున్నారు.

# ప్రభుత్వ పరిహారం.. బ్యాంకుల పాలు

**విజయవాడ, సెప్టెంబర్ 28, పెన్ పవర్:** బుడమేరు వరదల్లో సర్వం కోల్పోయిన బాధితుల్ని ఆదుకోడానికి రాష్ట్ర ప్రభుత్వం పరిహారాన్ని ప్రకటిస్తే అది కాస్త బ్యాంకుల పాలవుతోంది. గత రెండ్రోజులుగా ఏపీ ప్రభుత్వం ఆధార్ కార్డుతో లింకైన బ్యాంకు ఖాతాలకు పరిహారాన్ని చెల్లిస్తోంది. ఈ క్రమంలో కొందరు వరద బాధితుల పరిహారాన్ని బ్యాంకులు తమ పాత బాకీల్లో జమ చేసుకుంటున్నాయి. మైనస్ అకౌంట్లలోఉన్న నగదును బ్యాంకులు మళ్లించుకుంటుండంతో బాధితులు కన్నీటి పర్యంతం అవుతున్నారు. వరద బాధితుల నష్టం గణించినపుడు ఇచ్చిన బ్యాంకు అకౌంట్ ఒకటైతే ఆ ఇంట్లో ఎవరి అకౌంట్లో మైనస్ ఖాతా ఉంటే ఆ ఖాతాలకు నగదు బదిలీ చేశారనే ఆరోపణలు ఉన్నాయి. దీంట్లో బాధితులు లబోదిబోమంటున్నారు. కుటుంబంలో డిబిటి మ్యాపింగ్ ఉన్న ఖాతాలకు పరిహారం జమ చేస్తున్నట్టు బ్యాంకులు చెబుతున్నాయి. కొందరికి ఇనాక్టివ్ ఖాతాలు, ఆధార్ కేవైసీ కానీ ఖాతాలకు కూడా పరిహారం జమైన ఉదంతాలు వెలుగు చూశాయి. బుడమేరు వరదల్లో ముంపుకు గురైన బాధితులకు పరిహారాన్ని ఏపీ ప్రభుత్వం చెల్లించింది. ఈ క్రమంలో పలు జాతీయ బ్యాంకులు, ప్రైవేట్ బ్యాంకులు ఈ మొత్తాన్ని పాతబకాయిలు, మైనస్ అకౌంట్లలో జమ చేసుకుంటున్నాయి. బుధవారం నుంచి నగదు చెల్లింపులు మొదలు కావడంతో లబ్దిదారులు బ్యాంకులకు క్యూ కడుతున్నారు. ఈ క్రమంలో ఆ ఖాతాల్లో నగదు పడినా వెంటనే బ్యాంకులకు ఆటోమెటిక్ డెబిట్ కావడంతో తామేమి చేయలేమని సిబ్బంది చేతులెత్తేస్తున్నారు. సర్వం కోల్పోయిన బాధితులకు పరిహారం అందకుండా బ్యాంకులు చేయడంపై బాధితులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. నగదు రాకపోవడంతో బ్యాంకుల వద్ద బాధితులు ఉసురుమంటూ వెనుదిరుగుతున్నారు. ఆధార్ బేస్డ్ పేమెంట్స్ పద్ధతిలో ప్రత్యక్ష నగదు బదిలీ పద్ధతిలో పరిహారాన్ని ఏపీ ప్రభుత్వం చెల్లించింది. పరిహారం నగదు విషయంలో బ్యాంకులకు సరైన మార్గదర్శకాలు లేకపోవడంతో ఈ సమస్యలు తలెత్తాయి. కెనరా బ్యాంకు ఖాతాదారులకు ఈ సమస్యలు ఎక్కువగా ఎదురైనట్టు బాధితులు ఆరోపిస్తున్నారు. బుడమేరు వరద బాధితులకు పరిహారం చెల్లింపు కొనసాగుతోంది. గురువారం సాయంత్రానికి దాదాపు 536.28కోట్ల రూపాయల పరిహారాన్ని ముంపు బాధితుల ఖాతాలకు ఆధార్ బేస్డ్ చెల్లింపుల ద్వారా నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సహకారంతో చేపట్టారు. గురువారం సాయంత్రానికి మొత్తం 3,71, 302మందికి పరిహారం చెల్లింపుకు ఏర్పాట్లు చేసినట్టు రెవిన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా హిందుస్తాన్ టైమ్స్‌కు తెలిపారు. మరో రూ.10.69కోట్ల రుపాయల చెల్లింపులు సాంకేతిక కారణాలతో నిలిచిపోయాయన్నారు. 16668మంది బాధితులకు టెక్నికల్ ఇష్యూస్ వల్ల పరిహారం చెల్లింపు జరక బ్యాంకు ఖాతాలకు తిరిగి వచ్చాయని వివరించారు. మొత్తం 3,54,634మంది బాధితులకు రూ. 525.59కోట్ల రుపాయల్ని వారి బ్యాంకు ఖాతాలకు జమ చేశారు. మిగిలిన వారికి కూడా చెల్లింపులు కొనసాగుతాయని వివరించారు. నగరంలోని వివిధ దశల్లో చేపట్టిన వరద నష్టం గణనలో పలు కుటుంబాలు తమకు పరిహారం అవసరం లేదని పేర్కొన్నాయి. ఇలాంటి కుటుంబాలు దాదాపు 80వేల వరకు ఉండొచ్చని సిఎంఓ కార్యాలయ వర్గాలు తెలిపాయి. వరదల్లో ప్రధానంగా ఒక అంతస్తులోపు మాత్రమే నివాసాలు ఉన్న వారికి ఎక్కువ నష్టం వాటిల్లింది. రెండో అంతస్తు ఉన్న వారికి వరద ముంపుకు గురి కాలేదు. మొదటి అంతస్తులోపు ఉన్న వారికి రూ.25వేలు, మొదటి అంతస్తు ఆపై ఉన్న వారికి రూ.10వేల పరిహారం ప్రభుత్వం ప్రకటించింది. ద్విచక్ర వాహనానికి రూ.3వేలు, ఆటోకు రూ.10వేలు చెల్లించారు. దుకాణాలు, పశువులు, కోళ్లు ఇలా అన్నింటికి లెక్క కట్టి పరిహారం చెల్లించారు. వరద నష్టం గణనలో పలు కుటుంబాలు తమకు ఎలాంటి నష్టం జరగలేదని, పరిహారం అవసరం లేదని పేర్కొనడాన్ని అధికారులు గుర్తించారు. ఇలాంటి కుటుంబాలు 80వేల వరకు ఉండొచ్చని, వరద నష్టం చెల్లింపు పూర్తైన తర్వాత పూర్తి వివరాలను వెల్లడించనున్నారు.

**రుణాలు కింద జమవద్దు= కలెక్టర్**

లబ్ధిదారులు బ్యాంకుల నుంచి ఇప్పటికే ఏవిధమైన రుణాలునైనా తీసుకొని ఉంటే జమచేసిన ఆర్థిక సహాయాన్ని రుణం కింద జమచేసుకోవద్దని సూచించారు. సర్వం కోల్పోయి ఎన్నో ఆర్థిక మానసిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులను మానవతా దృక్పథంతో ఆదుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. ఈ విషయంలో బ్యాంకుల భాగస్వామ్యం అవసరమన్నారు. జమచేసిన సొమ్ము ఆటోమేటిక్‌గా రుణ తిరిగి చెల్లింపు కింద కట్ అయినట్లు గుర్తిస్తే ఆయా బ్యాంకు అధికారులు లబ్ధిదారులకు సమాచారమందించాలన్నారు. తిరిగి వారికి నగదు రూపంలో ఆర్థిక సహకారాన్ని అందించి వారు ఇబ్బందుల నుంచి బయటపడేయడంలో సహకరించాలని కలెక్టర్ సృజన బ్యాంకు అధికారులకు సూచించారు. దీనిపై కలెక్టర్ సూచనలను పరిగణనలోకి తీసుకొని తప్పనిసరిగా ఆర్థిక సహాయం బాధితులకు అందేలా చర్యలు తీసుకుంటామని బ్యాంకర్లు చెప్పారు. లబ్ధిదారులకు సహకరించడంలో బ్యాంకర్లు ముందుంటామని తెలిపారు

# జనసేన గూటికి బొత్స లక్ష్మణరావు...?

**విజయనగరం, సెప్టెంబర్ 28, పెన్ పవర్:** )వలస రాజకీయంలో ఇదో పెద్ద ట్విస్టు.. మరీ ముఖ్యంగా ఉత్తరాంధ్ర రాజకీయాల్లో ఊహించని మార్పు. రాష్ట్ర రాజకీయాలను శాసించిన ఉత్తరాంధ్ర నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ కుటుంబం నుంచి ఓ కీలక నేత జనసేనలో చేరనున్నాడనే సమాచారం ఆసక్తికరంగా మారింది. ఇన్నాళ్లు కుటుంబమే బొత్సకు బలం అనుకుంటుండగా, ఆ కుటుంబం నుంచి ఒకరు బొత్సను ధిక్కరించి రాజకీయంగా విభేదించి జనసేనలో చేరతానని ప్రకటించడం పొలిటికల్‌గా హీట్ పుట్టిస్తోంది. అంతేకాదు అసెంబ్లీ ఎన్నికల్లో బొత్స కుటుంబ సభ్యుల్లో ఒకరిని ఓడించేలా ఆయన సొంత సోదరుడే పావులు కదిపాడనే ప్రచారం కూడా కాక రేపుతోంది. ఈ పరిస్థితుల్లో ఇన్నాళ్లు ఊహాగానమే అనుకున్నా.. బొత్స ఫ్యామిలీ వార్ నిజమని తేలిపోయిందని అంటున్నారు. ఉత్తరాంధ్ర లీడర్లలో బొత్సకు ఎదురులేదని చెబుతుంటారు. గత ఎన్నికల్లో ఓడినా అధిష్టానం వద్ద పరపతితో గత నెలలో జరిగిన విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో ఎమ్మెల్సీగా పోటీ చేసి ఏకగ్రీవంగా గెలుపొందారు. ఇక అదనపు బోనాంజాగా మండలిలో ప్రతిపక్ష నేత పోస్టును కొట్టేశారు. ఉమ్మడి రాష్ట్రంలో పీసీసీ చీఫ్‌గా పనిచేసిన బొత్స?. ఒకానొక సమయంలో ముఖ్యమంత్రి రేసులో ఉన్నాననే సంకేతాలిచ్చారు. ఇలా సాధారణ కార్యకర్త నుంచి కీలక నేతగా ఎదిగిన బొత్సకు కుటుంబమే పెద్ద బలం. దాదాపు మూడు దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉన్న బొత్సకు ఆయన కుటుంబ సభ్యుల అండదండలు పుష్కలంగా ఉండేవి. దాదాపు పది మంది వరకు బొత్స సోదరులు, సోదరీమణులు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఉమ్మడి విజయనగరం జిల్లా వ్యాప్తంగా ప్రభావం చూపుతుంటారు. చుట్టాలు, బంధువులుతో జిల్లా వ్యాప్తంగా బొత్సకు బంధుగణం ఉంటుంది. అందుకే ఆయన స్ట్రాంగ్ లీడర్‌గా ఎదిగారు. సొంత సోదరులు, సోదరీమణులతోపాటు దూరపు బంధువులు కూడా బొత్సకు వ్యతిరేకంగా నడిచే పరిస్థితి ఇంతవరకు ఎదురుకాలేదు. కానీ, తొలిసారిగా ఆయన సొంత సోదరుడే ధిక్కార స్వరం వినిపించడం చర్చనీయాంశంగా మారిందంటున్నారు. సీనియర్ నేత బొత్సకు మూడో సోదరుడైన లక్ష్మణరావు చాలా కాలంగా రాజకీయాల్లోకి ప్రవేశించాలని ఉబలాట పడేవారని చెబుతారు. అయితే బొత్స, ఆయన భార్య ఝాన్సీలక్ష్మి, బొత్స సోదరుడు అప్పలనరసయ్య, వరసకు సోదరుడైన నెల్లిమర్ల మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, మేనల్లుడు మజ్జి శ్రీనివాసరావు ప్రత్యక్ష రాజకీయాల్లో ప్రవేశించి లక్ష్మణరావుకు అవకాశం లేకుండా చేశారంటారు. కానీ, ఆయన ఎప్పుడూ అలాంటి అసంతృప్తికి లోనుకాకుండా అన్న చెప్పిన విధంగా నడుచుకునే వారంటారు. కానీ, రాజకీయంగా ఎదగాలనే ఆశ మాత్రం తీరని కోరికగా మిగిలిపోవడంతో గత ప్రభుత్వంలో తెర వెనుక నుంచి తెరపైకి రావాలని ప్రయత్నించారని అంటారు. ఈ క్రమంలోనే నెల్లిమర్ల నియోజకవర్గంపై ఫోకస్ చేసిన లక్ష్మణరావు? తన కంటూ ప్రత్యేక వర్గాన్ని తయారు చేసుకున్నట్లు చెబుతున్నారు. ఐతే ఇప్పటికే బొత్స కుటుంబంలో నలుగురైదుగురు ఎమ్మెల్యే, ఎంపీలుగా పనిచేయడంతో లక్ష్మణరావుకి వైసీపీలో చాన్స్ ఇచ్చే పరిస్థితి కనిపించడం లేదనే టాక్ ఉంది. ఇక నెల్లిమర్ల మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడితోనూ బొత్స లక్ష్మణరావుకి గ్యాప్ ఉందంటున్నారు. ఈ ఇద్దరి పంచాయితీని బొత్స కూడా పరిష్కరించకపోవడంతో గత ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి అయిన కుటుంబ సభ్యుడు అప్పలనాయుడిని ఓడించేలా బొత్స లక్ష్మణరావు పనిచేశారని చెప్పుకొంటున్నారు. ఎన్నికల్లో వైసీపీకి పనిచేయలేదనే ప్రచారం జరుగుతున్న సమయంలోనే లక్ష్మణరావు జనసేనలో చేరనున్నట్లు ప్రకటన చేయడంతో ఇన్నాళ్లు జరిగిన ప్రచారం నిజమని తేలిపోయిందని అంటున్నారు. తనకు అవకాశం ఇచ్చే విషయంలో అన్న నుంచి స్పష్టమైన హామీ లభించకపోవడంతో ఇన్నాళ్లు తెరచాటుగా జనసేనతో కలిసి పనిచేసిన లక్ష్మణరావు.. అధికారికంగా జనసేన కండువా కప్పుకోవాలని డిసైడ్ అయ్యారంటున్నారు.

## నేడు ప్రపంచ హృదయ దినోత్సవం




ప్రపంచ హృదయ దినోత్సవం ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబరు 29 న జరుపుకుంటారు. ఈ దినోత్సవమును ప్రపంచ ఆరోగ్య సంస్థ, వరల్డ్ హార్ట్ ఫెడరేషన్ లు సంయుక్తంగా నిర్వహిస్తాయి. ఈ రోజున ప్రతి ఒక్కరు గుండె జబ్బులపై అవగాహన పెంచుకొని గుండె జబ్బులు రాకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలుసుకొంటారు. గుండెపోటు, గుండె జబ్బులను నివారించడంకోసం 1946లో జెనీవా దేశంలో వరల్డ్ హార్ట్ ఫెడరేషన్ సంస్థ ఏర్పాటయింది. 1999లో అప్పటి వరల్డ్ హార్ట్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ తొలిసారిగా ఈ దినోత్సవాన్ని జరిపాడు. అలా 2000 నుండి ప్రపంచవ్యాప్తంగా ప్రారంభించబడింది. 2010 వరకు సెప్టెంబరు నెలలోని ఆఖరి ఆదివారం నిర్వహించబడిన ఈ దినోత్సవం, 2011వ సంవత్సరం నుంచి సెప్టెంబరు 29వ తేదీన నిర్వహించబడుతోంది. గుండెను ఆరోగ్యంగా చూసుకోవడం, వ్యాధి రాకుండా అవగాహన కలిగించడం మొదలైన అంశాలపై ప్రపంచవ్యాప్తంగా ఈ రోజున ప్రచారం చేస్తారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ,వరల్డ్ హార్ట్ ఫెడరేషన్ సంయుక్తంగా దాదాపు 100 దేశాలలో 196 కార్డియాలజీ సొసైటీలను ఏర్పాటుచేసి వాటిద్వారా ఆరోగ్య తనిఖీలు నిర్వహించడం, నడక పరుగులకు సందబంధించిన ఆటలు ఆడించడం, బహిరంగ చర్చలు సైన్స్ ఫోరాలు నిర్వహించడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న వ్యక్తులు, కుటుంబాలు, సంఘాలు, ప్రభుత్వాలు మొదలైనవి గుండె ఆరోగ్యం, ఇతరుల బాధ్యతలను స్వీకరించే కార్యకలాపాల్లో పాల్గొంటాయి. ఈ ప్రచారం ద్వారా అన్ని దేశాల ప్రజలను ఏకంచేసి, ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యకరమైన జీవితాన్ని ప్రోత్సహించడానికి అంతర్జాతీయ కార్యక్రమాలను నడిపిస్తుంది. హృదయం ఆరోగ్యంగా వుండాలంటే ఎప్పుడూ నవ్వుతూ వుండాలి. మీ హృదయాన్ని ఆరోగ్యకరమైన స్థితిలో ఉంచడానికి ఉత్తమ మార్గం సరైన ఆహారం, సరైన నిద్ర, ఒత్తిడికి దూరంగా వుండటం.

## టీటీడీకి పలాస జీడిపప్పు...

**శ్రీకాకుళం, సెప్టెంబర్ 28, పెన్ పవర్:** రాష్ట్రంలో ఒకపక్క శ్రీవారి మహా ప్రసాదం తిరుపతి లడ్డూపై వివాదం జరుగుతోంది. మరోవైపు తిరుపతి లడ్డూ తయారీ నిర్విరామంగా జరుగుతోంది. ఈ క్రమంలో లడ్డూ తయారీలో వినియోగించే జీడిపప్పును పలాస నుంచి తరలిస్తున్నారు. తిరుమలలో స్వామి వారిని దర్శించుకునే భక్తులు శ్రీవారి లడ్డూ మహా ప్రసాదంగా భావిస్తారు. తిరుమల వచ్చిన శ్రీవారి దర్శనం చేసుకున్న భక్తులు లడ్డూ ప్రసాదాన్ని తీసుకుంటారు. తమ వారి కోసం దానిని తీసుకెళుతుంటారు. టీటీడీ వేసిన బిడ్ శ్రీకాకుళం జిల్లాలోని పలాసకు చెందిన ఎస్ఎస్ఎస్ ఆగ్రో ప్రోడక్ట్స్ దక్కించుకుంది. స్వామి వారి దయ వల్లే ఈ బిడ్ తమకు దక్కిందని ఎస్ఎస్ఎస్ ఆగ్రో ప్రోడక్ట్స్ అధినేత సంతోష్‌కుమార్ తెలిపారు. శ్రీవారి లడ్డూ తయారీకి 30 టన్నుల జీడిపప్పును ఎస్ఎస్ఎస్ ఆగ్రో ప్రోడక్ట్స్ బుధవారం పంపింది. దీంతో 50 ఏళ్ల తరువాత మళ్లీ తొలిసారి పలాస నుంచి శ్రీవారి లడ్డుకి జీడిపప్పు పంపుతున్నారు. పలాస నుంచి తిరుమల వెళ్లే 30 టన్నుల జీడిపప్పు వాహనానికి మంత్రులు అచ్చెన్నాయుడు, రామ్మోహన్ నాయుడు, పలాస శాసనసభ్యులు గౌతు శిరీష ప్రత్యేక పూజలు చేసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ పవిత్ర తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డూ ప్రసాదం తయారీ కోసం ఇక నుంచి నాణ్యమైన జీడిపప్పు పలాస నుంచి వెళ్తుందని రాష్ట్ర పశువర్ధక శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు అన్నారు. వైసీపీ ఐదేళ్ల అక్రమ పాలనలో నాణ్యత లేని జీడిపప్పు వినియోగించారని పేర్కొన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో నాణ్యమైన, రుచికరమైన లడ్డూ తయారీకి అనుగుణంగా పలాస ప్రాంతం నుంచి సరఫరా చేయనున్న జీడిపప్పు వాహనాలను జెండా ఊపి ప్రారంభించడం జరిగిందని, మా ప్రాంతం జీడిపప్పు తిరుమల ప్రసాదంలో వాడడంపై ఆ ప్రాంత వాసిగా ఎంతో గర్వపడుతున్నానని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు అన్నారు.

## ఏనుగుల సమస్యకు ఫుల్ స్టాప్...

**తిరుపతి, సెప్టెంబర్ 28, పెన్ పవర్:** ఏపీ – కర్ణాటక రాష్ట్రాల మధ్య కుంకీ ఏనుగుల అంశంపై శుక్రవారం కీలక ఒప్పందం జరిగింది. కర్ణాటక నుంచి 8 ఏనుగులను ఏపీకి పంపేలా ఇరు రాష్ట్రాల అటవీ అధికారులు ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కర్ణాటక మంత్రి ఈశ్వర్ ఖండ్రే సమక్షంలో ఈ కీలక ఒప్పందం జరిగింది. కాగా, చిత్తూరు, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం జిల్లాల్లోని జనావాసాల్లోకి ఏనుగుల సంచారంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్న దృష్ట్యా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఇటీవల బెంగుళూరు వెళ్లిన పవన్.. కర్ణాటక మంత్రి, అక్కడి అటవీ అధికారులతో మాట్లాడి కుంకీ ఏనుగులను పంపాలని ప్రతిపాదించగా అందుకు వారు సానుకూలంగా స్పందించారు. 'ఏనుగులు పంట పొలాలు ధ్వంసం చెయ్యడం నా దృష్టికి వచ్చింది. డిప్యూటీ సీఎం గా బాధ్యతలు తీసుకోగానే ఈ సమస్యను ఏ విధంగా పరిష్కరించాలని అధికారులతో సమీక్షించా. ఈ క్రమంలోనే కుంకీ ఏనుగులు తేవాలని నిర్ణయించాం. కర్ణాటక సీఎం, అటవీ శాఖ మంత్రిని కలిసి సమస్యను చెప్పిన వెంటనే వారు సానుకూలంగా స్పందించారు. ఇరు ప్రభుత్వాలు 6 అంశాలు మీద నిర్ణయం తీసుకున్నాం. దసరా తరువాత కుంకి ఏనుగులను ఇక్కడికు తరలిస్తారు.' అని పవన్ తెలిపారు. ఏపీలో ప్రస్తుతం 23 శాతం అటవీ ప్రాంతం ఉందని.. ఇది 50 శాతానికి పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని పవన్ కల్యాణ్ తెలిపారు. ప్రస్తుతం అటవీ శాఖ క్యాంపులో ఉన్న ఏనుగులు వయసు మీరిన కారణంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు. అందుకే కుంకీ ఏనుగులు పంపాలని కర్ణాటకను కోరామన్నారు. వీటి ద్వారా చిత్తూరు, శ్రీకాకుళం, విజయనగరం, మన్యం జిల్లాల్లో ఏనుగుల దాడుల సమస్యను అరికట్టే అవకాశం ఉందని పేర్కొన్నారు. 'ఇరురాష్ట్రాలు ఒప్పందం చేసుకుని ఒక టీంగా ఏర్పడి ఎర్రచందనం స్మగ్లింగ్ అరికట్టాలని నిర్ణయించుకున్నాం. కర్ణాటకలో ఎకో టూరిజం మాదిరిగా ఏపీలోనూ ఎకో టూరిజం అభివృద్ధి చేస్తాం. అటవీ అంశాలతో పాటు రాష్ట్రాల మధ్య సరిహద్దు సవాళ్లు చాలా ఉన్నాయి. వాటిని పరిష్కరించుకోవాలి. అటవీ సంరక్షణలో కర్ణాటక ఐటీని కూడా విస్తృతంగా వినియోగిస్తోంది. సహజ వనరులను భవిష్యత్ తరాలకు అందించేలా ఇరు రాష్ట్రాలు పని చేయాల్సి ఉంటుంది.' అని పవన్ పేర్కొన్నారు.

## లడ్డూ స్కాం,... అరెస్ట్ లు భయం

**తిరుమల, సెప్టెంబర్ 28, పెన్ పవర్:** తిరుమల లడ్డూ వివాదంపై రంగంలోకి దిగేసింది సిట్ టీమ్. సర్వ శ్రేష్ట త్రిపాఠి ఆధ్వర్యంలో 9 మంది సభ్యులు తమ పని మొదలుపెట్టేశారు. వైసీపీ ప్రభుత్వం హయాంలో తిరుమలకు నెయ్యిని ఎక్కడెక్కడ నుంచి కొనుగోలు చేశారు? టెండర్లు ఎవరెవరికి ఇచ్చారు? ఆ కంపెనీల లావాదేవీలేంటి? దీనివెనుక ఎవరు కీలకపాత్ర పోషించారు ఇలా రకరకాల విషయాలు వెలుగులోకి రానున్నాయి. తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు కలిసిందన్న రిపోర్టు దేశవ్యాప్తంగా సంచలనం రేపింది? రేగుతూనే ఉంది. వివిధ రాష్ట్రాలతోపాటు కేంద్ర ప్రభుత్వం పెద్దలు రంగంలోకి దిగేశారు. మరోవైపు హిందూ సంఘాలు మండిపడుతున్నాయి. ఈ పాపానికి కారణమైన వారికి శిక్ష పడాల్సిందేనని దుయ్యబట్టాయి. పరిస్థితి గమనించిన చంద్రబాబు సర్కార్ తొమ్మిది మంది సభ్యులతో కలిసి సిట్ ఏర్పాటు చేసింది. గుంటూరు రేంజ్ ఐజీ సర్వ శ్రేష్ఠ త్రిపాఠి సిట్ చీఫ్‌గా వ్యవహరించనున్నారు. సభ్యులుగా విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జెట్టి, కడప ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, తిరుపతి అదనపు ఎస్పీ వెంకటరావు, డీఎస్పీలు సీతారామారావు, శివనారాయణ స్వామి, అన్నమయ్య జిల్లా ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, ఎన్టీఆర్ పోలీసు కమిషనరేట్ ఇన్ స్పెక్టర్ ఉమామహేశ్వరి, చిత్తూరు జిల్లా సీఐ సూర్యనారాయణ ఇందులో సభ్యులు. డీజీపీ కార్యాలయంలో సిట్ టీమ్‌తో డీఐజీ ద్వారకా తిరుమలరావు సమావేశమయ్యారు. వారికి పలు సూచనలు చేశారు. తిరుమల లడ్డూకు ప్రపంచ వ్యాప్తంగా ప్రజల్లో ఉత్కంఠ నెలకొనడంతో దర్యాప్తు క్షుణ్ణంగా చేయాల్సిన విషయాన్ని నొక్కి వక్కానించారు. దీనికి సంబంధించి కొంత డీటేల్స్‌ను సిట్‌కు అందజేసినట్టు సమాచారం. దీంతో శుక్రవారం నుంచి సిట్ టీమ్ రంగంలోకి దిగేసింది. ఇదిలావుండగా సిట్‌కు సహకారం అందించాలని టీటీడీ ఈవోను ఆదేశిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. సిట్ టీమ్ నేరుగా తిరుమల వెళ్లి టీటీడీ ఈవోను కలిసి ఈ కేసుకు సంబంధించి డీటేల్స్ తీసుకోనుంది. టీటీడీకి ఏఏ సంస్థలు నెయ్యి సప్లై చేశాయో తెలుకోనుంది. ఆ తర్వాత నెయ్యి తయారీ కంపెనీల డేటాను సేకరించనుంది. వాటికి అర్హత ఉందో లేదో తెలుకోనుంది. అర్హత లేని కంపెనీలు ఎన్ని ఉన్నాయి అనేదానిపై కూపీ లాగనుంది. నెయ్యిపై గతంలో, రీసెంట్‌గా వచ్చిన రిపోర్టులను పరిశీలించనుంది. చివరకు టెండర్ల వ్యవహారంపై దర్యాప్తు చేయనుంది సిట్. మాజీ ఈవో, మాజీ ఛైర్మన్లను సైతం విచారించే అవకాశమున్నట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

# రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన యువ క్రికెటర్ ముషీర్ ఖాన్!

యూపీలో రోడ్డు ప్రమాదానికి గురైన యంగ్ క్రికెటర్

కాన్పూర్ నుంచి లక్నోకు వెళుతున్న సమయంలో ప్రమాదం

ఇరానీ కప్ కోసం తన తండ్రి నౌషాద్ ఖాన్‌తో కలిసి వెళుతుండగా దుర్ఘటన

ఇటీవల దులీప్ ట్రోఫీలో భారీ సెంచరీతో ఆకట్టుకున్న ముషీర్



టీమిండియా ఆటగాడు సర్ఫరాజ్ ఖాన్ సోదరుడు ముషీర్ ఖాన్ ఉత్తరప్రదేశ్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడినట్లు తెలుస్తోంది. ఇరానీ కప్ కోసం కాన్పూర్ నుంచి లక్నోకు తన తండ్రి కమ్ కోచ్ నౌషాద్ ఖాన్‌తో కలిసి ప్రయాణిస్తున్న సమయంలో ఈ రోడ్డు ప్రమాదం జరిగినట్లు టైమ్స్ ఆఫ్ ఇండియా పేర్కొంది. ఇక ఎంతో ప్రతిభావంతుడైన యంగ్ ప్లేయర్ ముషీర్ ఖాన్ ఇటీవల దులీప్ ట్రోఫీలో అద్భుతంగా రాణించిన విషయం తెలిసిందే. ఇండియా–సీ జట్టు తరపున బరిలోకి దిగిన అతడు ఇండియా–ఏపై భారీ శతకం (181 పరుగులు) బాదాడు. ఈ ప్రమాదం కారణంగా 19 ఏళ్ల ముషీర్ ఇప్పుడు అక్టోబర్ 1 నుంచి ప్రారంభమయ్యే ఇరానీ ట్రోఫీలో ఆడటం అనుమానంగా మారింది. లక్నోలోని అటల్ బిహారీ వాజ్‌పేయి ఏకనా క్రికెట్ స్టేడియంలో అక్టోబర్ 1–5 మధ్య ఇరానీ కప్ మ్యాచ్ జరగనుంది. రెస్ట్ ఆఫ్ ఇండియాతో ముంబై ఈ మ్యాచ్ ఆడనుంది. ముంబైలో జట్టులో ఉన్న ఈ యువ ఆల్‌రౌండర్ ఇప్పుడు రంజీ ప్రారంభ మ్యాచ్‌లకు దూరమయ్యాడు. ప్రమాదంలో అతని మెడపై తీవ్ర గాయమైనట్లు తెలుస్తోంది. దీంతో మూడు నెలల పాటు ముషీర్ ఇంటి నుంచి బయటికి వచ్చే అవకాశం లేదని సమాచారం. "అతను ఇరానీ కప్ కోసం ముంబై జట్టుతో కలిసి లక్నోకు వెళ్లాడు. ప్రమాదం జరిగినప్పుడు ముషీర్ వ్యక్తిగత పనుల కోసం బహుశా అజంగఢ్ నుండి తన తండ్రితో కలిసి లక్నోకు ప్రయాణిస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది" అని క్రికెట్ వర్గాలు వెల్లడించాయి. ఇక అక్టోబర్‌లో ఇండియా–ఏ జట్టు ఆస్ట్రేలియాలో పర్యటించనుంది. ఈ పర్యటనలో భారత యువ జట్టు రెండు మ్యాచులు ఆడనుంది. ఈ పర్యటనకు దులీప్ ట్రోఫీ, ఇరానీ కప్ మ్యాచ్ ఆధారంగా ఇండియా–ఏ జట్టు ఎంపిక ఉండనుంది. దీంతో దులీప్ ట్రోఫీలో అద్భుత ప్రదర్శన కనబరిచిన ముషీర్.. ఇరానీ మ్యాచ్‌లో కూడా రాణించి ఇండియా–ఏలో చోటు సంపాదించాలని చూశాడు. కానీ, ఇప్పుడు ఈ ప్రమాదం కారణంగా మొదటికే మోసం వచ్చింది. రోడ్డు ప్రమాదంలో గాయపడిన అతడు కోలుకోవడానికి సమయం పట్టే అవకాశం ఉంది. దాంతో సెలక్షన్‌పై అతడి ఆశలు ఆవిరైనట్లే.

# ఆస్ట్రేలియాతో నాలుగో వన్డే.. లార్డ్స్‌లో అత్యంత వేగంగా అర్ధ సెంచరీ బాదిన లివింగ్‌స్టోన్

లార్డ్స్ మైదానంలో ఆస్ట్రేలియాకు ఘోర పరాభవం

25 బంతుల్లోనే అర్ధ సెంచరీ చేసిన లివింగ్ స్టోన్

126 పరుగులకే ఆలౌట్ అయిన ఆస్ట్రేలియా

ఆస్ట్రేలియాతో లార్డ్స్‌లో జరిగిన నాలుగో వన్డేలో ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ లియామ్ లివింగ్ స్టోన్ చెలరేగిపోయాడు. ప్రతిష్ఠాత్మక లార్డ్స్ మైదానంలో అత్యంత వేగంగా అర్ధ సెంచరీ నమోదు చేసి రికార్డులకెక్కాడు. కేవలం 25 బంతుల్లోనే అర్ధ సెంచరీ పూర్తిచేసుకున్నాడు. మొత్తంగా 27 బంతులు ఆడి 62 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఇందులో మూడు ఫోర్లు, ఏడు సిక్సర్లు ఉన్నాయి. స్ట్రైక్ రేట్ 229.63. ఆసీస్ పేసర్ మిచెల్ స్టార్క్ చివరి ఓవర్‌లో లివింగ్‌స్టోన్ నాలుగు సిక్సర్లు, ఒక ఫోర్‌తో ఏకంగా 28 పరుగులు పిండుకున్నాడు. కాగా, వర్షం అంతరాయం కలిగించిన ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ 39 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 312 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన ఆస్ట్రేలియా 24.4 ఓవర్లలో 126 పరుగులకు ఆలౌటై ఘోర పరాభవాన్ని మూటగట్టుకుంది.

లివింగ్ స్టోన్ దెబ్బకు ఇంగ్లండ్ పలు రికార్డులు నమోదు చేసింది. 2004లో వెస్టిండీస్‌పై ఫ్లింటాఫ్ సాధించిన అత్యధిక సిక్సర్ల రికార్డును లివింగ్‌స్టోన్ సమం చేశాడు. ఆ మ్యాచ్‌లో ఫ్లింటాఫ్ 129 బంతుల్లో ఏడు సిక్సర్లు, 8 ఫోర్లతో 123 పరుగులు చేశాడు. లార్డ్స్‌లో ఒక ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ 12 సిక్సర్లు కొట్టడం ఇదే తొలిసారి. లార్డ్స్ మైదానంలో ఆస్ట్రేలియాపై



ఇంగ్లండ్‌కు ఇదే అత్యధిక (312) స్కోరు. ఒక ఓవర్‌లో అత్యధిక పరుగులు సమర్పించుకున్న చెత్త రికార్డును స్టార్క్ మూటగట్టుకున్నాడు.

# కాన్పూర్ టెస్టుకు వాన పోటు... రెండో రోజు ఆట వర్షార్పణం

టీమిండియా, బంగ్లాదేశ్ మధ్య రెండో టెస్టు

కాన్పూర్ లో ఎడతెరిపిలేని వాన

చిత్తడిగా మారిన మైదానం

టీమిండియా, బంగ్లాదేశ్ జట్ల మధ్య కాన్పూర్ లో జరుగుతున్న రెండో టెస్టుపై వరుణుడు పంజా విసిరాడు. తొలి రోజు ఆట వర్షం కారణంగా అర్ధంతరంగా నిలిచిపోగా... రెండో రోజు ఆట పూర్తిగా వర్షార్పణం అయింది. కాన్పూర్ లో ఎడతెరిపిలేని వర్షం కురుస్తుండడంతో, గ్రీన్ పార్క్ స్టేడియం చిత్తడిగా మారింది. దాంతో, ఇవాళ ఆటను పూర్తిగా రద్దు చేస్తున్నట్టు మ్యాచ్ రిఫరీ ప్రకటించాడు. కాగా, ఈ టెస్టు మ్యాచ్ లో టాస్ గెలిచిన టీమిండియా బౌలింగ్ ఎంచుకోగా... మొదట బ్యాటింగ్ కు దిగిన బంగ్లాదేశ్ వర్షంతో నిన్న మ్యాచ్ నిలిచిపోయే సమయానికి తొలి ఇన్నింగ్స్ లో 3 వికెట్లకు 107 పరుగులు చేసింది. ఇవాళ ఒక్క బంతి కూడా పడకుండానే ఆట రద్దయింది.





డిజైనర్ డ్రెస్‌లో కరిష్మా తన్నా అబ్బురపరిచే క్లిక్‌లు

# బుట్ట బొమ్మ మరీ ఇంత సైలెంట్ గానా..?

రెండేళ్ల క్రితం తెలుగులో స్టార్ సినిమా అంటే చాలు ఫస్ట్ పూజా హెగ్డే దగ్గరకు వెళ్లాకే ఆ నెక్స్ట్ వేరే హీరోయిన్ దగ్గరకు వెళ్లే పరిస్థితి కనిపించింది. ఐతే ఆ ఇయర్ చేసిన సినిమాలన్నీ నిరాశపరచడంతో పూజాని లైట్ తీసుకున్నారు మన మేకర్స్. మహేష్ గుంటూరు కారంలో కొంత పార్ట్ షూట్ లో పాల్గొన్నా కొన్ని కారణాల వల్ల ఆ సినిమా నుంచి తప్పుకుంది అమ్మడు. అప్పటి నుంచి పూజా హెగ్డే ఖాతాలో ఒక్క తెలుగు సినిమా పడలేదు. తనకు స్టార్ డం ఇచ్చిన టాలీవుడ్ మీద అమ్మడు ప్రేమ చూపిస్తున్నా ఇక్కడ మాత్రం ఆమెను అసలు ఎవరు పట్టించుకోవట్లేదు. అగ్ర హీరోలందరి ఫేవరెట్ హీరోయిన్ అందుకే తనకు అవకాశం ఇస్తున్న బాలీవుడ్, కోలీవుడ్ సినిమాలనే చేస్తూ వస్తుంది అమ్మడు.



ప్రస్తుతం తమిళ్ లో సూర్య హీరోగా చేస్తున్న సినిమాలో పూజా హెగ్డే హీరోయిన్ గా నటిస్తుంది. సూర్య 44వ సినిమాగా వస్తున్న ఈ సినిమాను కార్తీక్ సుబ్బరాజ్ డైరెక్ట్ చేస్తున్నాడు. ఈ సినిమాలో సూర్య గ్యాంగ్ స్టర్ గా కనిపించనున్నారు. కార్తీ వింటేజ్ లుక్ తో వచ్చిన ఫస్ట్ గ్లింప్స్ సినిమాపై అంచనాలు పెంచింది. ఐతే ఈమధ్యనే షూటింగ్ మొదలు పెట్టిన ఈ సినిమాలో తన పోర్షన్ కంప్లీట్ చేసిందట పూజా హెగ్డే. ఇంత సైలెంట్ గా షూటింగ్ అయిపోవడం ఏంటని ఆడియన్స్ ఆశ్చర్యపడుతున్నారు. పూజా హెగ్డే పోర్షన్ అంతా పూర్తి చేసి ఆమెకు చిత్ర యూనిట్ గుడ్ బై చెప్పేశారట.

సూర్య 44 తో పాటు హిందీలో ఒక సినిమా చేస్తున్న పూజా హెగ్డే ప్రస్తుతం ఆ సినిమా షూటింగ్ లో పాల్గొంటుంది. %సూశ్రీంశీ =ఘుం% – ఆ స్టార్ హీరో లైనప్ లో మారిన డైరెక్టర్! విజయ్ తో బీస్ట్ సినిమా చేసిన పూజా హెగ్డే ఆ తర్వాత మరో ఛాన్స్ అందుకోలేదు. మళ్లీ సూర్య 44 లో అవకాశం దక్కించుకుంది. సూర్య 44 సినిమా ఒక మంచి కమర్షియల్ ఎంటర్టైనర్ గా వస్తుందని తెలుస్తుంది. తప్పకుండా ఈ సినిమా సూర్య ఫ్యాన్స్ తో పాటు కామన్ ఆడియన్స్ కు నచ్చేస్తుందని అంటున్నారు. కోలీవుడ్ లో తీస్తున్న సరే సూర్య 44 సినిమాను తెలుగులో కూడా రిలీజ్ చేసే ప్లాన్ లో ఉన్నారు. కుదిరితే ఈ సినిమాను పాన్ ఇండియా రిలీజ్ కూడా చేయాలని మేకర్స్ ట్రై చేస్తున్నారు. సో బాలీవుడ్ లో పూజా క్రేజ్ సూర్య 44 సినిమాకు కలిసి వస్తుందని చెప్పొచ్చు.



నీలి రంగులో నికితా దత్తా యొక్క ట్రెండీ ఫోటోషూట్

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com